కారు గుర్తు కే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 26 నవంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 35
| పేజీలు 10+12 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

కారు గుర్తు కే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం





# ఘనంగా ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ 70వ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజ్యసభ మాజీ సభ్యులు, పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాల గ్రహీత, రెండు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాల గ్రహీత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ 70వ జన్మదిన వేడుకలు విశాఖలోని వాల్తేరు క్లబ్‌లో వైభవోపేతంగా నిర్వహించారు. కార్య క్రమంలో భాగంగా యార్లగడ్డతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసు కుంటూ పలువురు ప్రముఖులు అందజేసిన వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. గ్రామీణ వాతావరణం నుండి వచ్చి స్నేహానికి గౌరవం ఇచ్చే వ్యక్తిగా, తెలుగు-హిందీ భాషలను సమానంగా ప్రేమించే సాహితీవేత్తగా, రాజకీయ నాయకుడిగా లక్ష్మీప్రసాద్ జీవితం 70ఏళ్లు సంపూర్ణంగా సాగిందని, లక్ష్మీప్రసాద్-సౌజన్య దంపతులు ఆరోగ్యంగా మరింత కాలం భాషా సేవ చేయాలని ఆకాంక్షించారు. సందేశం పంపిన వారిలో జస్టిస్ జాస్తి చలమే శ్వర్, జస్టిస్ గోడ రఘురాం, మోహన్‌బాబు, బ్రహ్మానందం తదితరులు ఉన్నారు. గుమ్మడి గోపాలకృష్ణ ప్రదర్శించిన శ్రీకృష్ణ రాయబార ఘట్టం ఆకట్టుకుంది. యార్లగడ్డ కుటుంబ సభ్యులు లోకనాయక్ ఫౌండేషన్‌కు రూ.50లక్షలు అందజేశారు. మాజీ ఉప-రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు, ఎంపీలు రామ్మోహన్‌నాయుడు, విజయసాయిరెడ్డి, మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, మేరుగు నాగార్జున, విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామిజీ, పాత్రికేయులు రామచంద్రమూర్తి, దర్శకుడు రాఘవేంద్రరావు, లావు రత్తయ్య, సినీనటులు తనికెళ్ల భరణి, నాగార్జున, అఖిల్, మాజీ ఎంపీలు కేవీపీ, ఉండవల్లి, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, కె.వి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు సలహాదారులుగా పనికిరారా?

- ‘బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి’ పుస్తకాన్ని ఆవిష్కరించిన అచ్చెన్నాయుడు
- మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం
- హాజరైన అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర తదితర టీడీపీ నేతలు
- బీసీల అభివృద్ధికి టీడీపీ ఎన్నో చర్యలు తీసుకుందన్న అచ్చెన్నాయుడు
- ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారుల్లో బీసీలు ఎంత మంది ఉన్నారు ?



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ హయాంలో బీసీల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నట్టు, భవిష్యత్తులోనూ టీడీపీ బీసీలకు ప్రాధాన్యతనిస్తుందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో 'బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి' పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ పుస్తకాన్ని ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, బుద్దా వెంకన్న, ఇతర టీడీపీ నేతలు పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జిల్లాల్లో బీసీ భవన్ లు నిర్మించామని చెప్పారు. ప్రస్తుతం పదవుల్లో బీసీలు ఉన్నప్పటికీ ఒక సామాజిక వర్గానిదే అసలైన అధికారం అని అచ్చెన్నాయుడు విమర్శించారు. కోర్టు వద్దని చెప్పినా కూడా వినకుండా సలహాదారులను నియమిస్తున్నారని ఆరోపించారు. సలహాదారుల్లో బీసీలు ఎంతమంది ఉన్నారు? సలహాదారులుగా బీసీలు పనికిరారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం పట్ల బీసీలు భ్రమలు వీడాలని అచ్చెన్నాయుడు పిలువునిచ్చారు. తెదెపా కేంద్ర కార్యాలయంలో బీసీల వెన్ను విరుస్తున్న జగన్ పుస్తకాన్ని ఆవిష్కరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1982లో తెలుగుదేశం పార్టీ పెట్టిన తర్వాత ఆంధ్ర రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఒక స్వర్ణ యుగం ప్రారంభమైంది. బలహీన వర్గాల ప్రజలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అవకాశాలను తెలుగుదేశం పార్టీ కల్పించింది. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం బలహీన వర్గాల వారకి అండగా ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. తెలుగుదేశం పార్టీ బలహీన వర్గాల పార్టీ. అందుకే వారంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి నేటి జగన్ రెడ్డి వరకు కోపం. వైఎస్ కుటుంబం ఉక్కు పాదంతో బలహీన వర్గాల ప్రజలను అనిచివేస్తుంది. బలహీన వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్యను చంపి అతనికి సంబంధించిన మైన్స్‌ను స్వాధీనం చేసుకొని ఆర్థికంగా బలపడి, వారి పునాదులపైన పుట్టిన కుటుంబమే వైఎస్ కుటుంబం. భూటకపు మాటలు చెప్పి అధికరంలోకి వచ్చిన వెంటనే బలహీన వర్గాలపై ఊచకోత ప్రారంభించాడు జగన్ రెడ్డి. 74 మంది బలహీన వర్గాల వారు హత్య కావించబడ్డారు. నాతో కావించి దాదాపు 800 మందిపైగా బలహీన వర్గాల వారిపై అక్రమ కేసులు బనాయించారు. 3000 మందిపై దాడి చేసి ఇబ్బందులు పెడుతున్నాడు. జగన్ రెడ్డి అరాచకాలు, అక్రమాలు, దోపిడీలను మేము ప్రశ్నిస్తుంటే మాపై అక్రమ కేసులు పెడుతున్నారు. తెలుగుదేశం పార్టీలో బలంగా ఉన్న బలహీన వర్గాల వారిపై ఇబ్బడిముబ్బడుగా తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతన్నాడని ప్రజలు గమనించాలి. బలహీన వర్గాల వారిని ఆర్థికంగా మెరుగుపరచాలని నాడు అధునాత పనిముట్లు కొన్నాము. అందులో కొన్ని పంపిణీ చేసాము ఎన్నికల కోడ్ వల్ల కొన్ని చేయలేకపోయాము.. మిగిలిన పనిముట్లను బలహీన వర్గాలకు పంచటానికి మనసు రాని జగన్ రెడ్డి ఏం ముఖం పెట్టుకొని నా బీసీలు అంటున్నావు?. బీసీలకు రిజర్వేషన్ లేని ఆంధ్రరాష్ట్రంలో 24% రిజర్వేషన్‌ను ఎన్టీఆర్ గారు కల్పిస్తే దానికి ఇంకో 10% పెంచి 34% రిజర్వేషన్‌ను చంద్రబాబు కల్పించాడు. కాని జగన్ రెడ్డి బీసీలకు 10% రిజర్వేషన్‌ను తగ్గించటంతో 16వెల రాజకీయ పదవులను కోల్పోవలసి వచ్చింది. 36 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్న రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 175 రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ఒకే జీవోతో మంజూరు చేసింది చంద్రబాబు ప్రభుత్వం. స్టడీ సర్కిల్స్ పెట్టాం, బలహీన వర్గాల విద్యార్ధులను విదేశీ విద్యకు పంపించాం. బీసీ కార్పోరేషన్‌ను నేనే పెట్టాను అన్నట్లుగా జగన్ రెడ్డి మాట్లాడటం, జగన్ రెడ్డికి వైకాపా బీసీ నాయకులు భజనలు చేయటం చూస్తుంటే నాకు ఆవేదన కలుగుతుంది. బీసీలకు ఆర్థిక పరిపుష్టికై ఫెడరేషన్లు పెట్టి నిధులు డిపాజిట్ చేస్తే వాటిని కూడా జగన్ రెడ్డి దోపిడి చేశాడు. టోల్ ఫీలు కట్టకుండా ఉండటానికి కార్లకు పెద్ద బోర్డులు తగిలించుకొని కార్పొరేషన్ చైర్మన్‌లు తిరుగటం తప్పా ప్రజలకు న్యాయం చేసిందే లేదు. రూ.5 కోట్లు ఖర్చు పెట్టి అన్ని జిల్లాల హెడ్ క్వార్టర్ లో బీసీలకు భవనాలు మంజూరు చేసాను. వాటిలో ఒక్కటి కూడా కట్టలేదు. టీడీపీ హయాంలో టీటీడీ ఈవో కాని చైర్మన్ కానీ బలహీన వర్గానికి చెందిన వారు ఉండేవారు. ప్రతీ రంగంలో బీసీలకు చంద్రబాబు పెద్ద పీట వేశారు. కానీ అన్ని పదవులు నీ సొంత వర్గానికి చెందిన వారికి కట్టబెట్టావు. కోర్టు వద్దన్నా కూడా సలహాదారులుగా నీ సొంత వర్గాల వారినే పెట్టుకున్నావు. పేరుకే బీసీ మంత్రులు కానీ ఒక్క కానిస్టేబుల్‌ని కూడా ట్రాన్స్‌ఫర్ చెయించుకునే హక్కు లేదు. రాష్ట్రాన్ని ఐదు ముక్కలుగా చేసి నీ ఇంట్లో వారికి పంచావు. బలహీన వర్గాలకు రక్షణగా ఉండాలని తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్‌లో చట్టం తీసుకువచ్చాం. బీసీల ఓట్లును తొలగించటానికే వాలంటీర్ల ద్వారా జనగణన చేస్తున్నాడు. ఈ ప్రభుత్వం వెంటిలేటర్ మీద ఉంది. బీసీలకు ఎప్పుడూ మేము అండగా ఉంటామన్నారు.

# రూపాయి లంచం లేకుండా సీఎం జగన్ పాలన

- ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు
- అంబేద్కర్, పూలే ఆశయాలను సీఎం జగన్ అమలు చేస్తున్నారు
- స్పీకర్ తమ్మినేని సీతారాం
- జనసంద్రంతో హోరెత్తిన పెందుర్తి



అనకాపల్లి జిల్లా పెందుర్తి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : అనకాపల్లి జిల్లా పెందుర్తిలో శనివారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికారిత బస్సుయాత్ర జనసంద్రంతో హోరెత్తింది. ఎమ్మెల్యే అదీప్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన సామాజిక సాధికారిత బస్సుయాత్ర సభకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సంఘీభావం తెలిపారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ రూపాయి లంచం లేకుండా సీఎం జగన్ పాలన చేశారు. కులాలు మతాలు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. చంద్రబాబులాగా మాట తప్పే వ్యక్తి సీఎం జగన్ కాదు. మాట ఇస్తే మడమ తిప్పని వ్యక్తి సీఎం జగన్. నా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అని చెప్పిన సీఎంలు గతంలో ఎవరు లేరు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాటశాలలుగా మార్చిన నాయకుడు సీఎం జగన్.మహిళలు కోసం అమ్మ ఒడి, చేయూత, ఆసరా, వసతి దీవెన, విద్య దీవెన వంటి పథకాలు ప్రవేశపెట్టారు. అధికారంలో ఉన్నపుడు అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఏ సీఎం కూడా దైర్యంగా నా బీసీ నా ఎస్సీ నా ఎస్టీ నా మైనారిటీ అని దైర్యం చెప్పలేదు. ప్రతి కుటుంబం సీఎం జగన్ పథకాలతో బాగుపడింది.పేదల పిల్లలను అగ్ర వర్ణాల పిల్లలతో సమానంగా చదివిస్తున్నారు. బీసీలను ఎస్సీలకు చంద్రబాబు అవమానించారని తెలిపారు. ఎంపీ సత్యవతి మాట్లాడుతూ సామాజిక న్యాయం సీఎం వైఎస్ జగన్‌తోనే సామాజిక న్యాయం సాధ్యమైంది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఎన్నో పదవులు కట్టబెట్టారు. త్వరలో వైజాగ్ వచ్చే సీఎం వైఎస్ జగన్‌కు స్వాగతం పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ పెందుర్తి సభను చూసి చంద్రబాబుకు వణుకు పుడుతోంది. 2 లక్షల 35 వేల కోట్లు ప్రజలకు రూపాయి అవినీతి లేకుండా ఇచ్చిన గొప్ప నేత సీఎం వైఎస్ జగన్.సంక్షేమ పథకాలు వలన బడుగు బలహీనర్గాలు బాగుపడ్డాయని స్పష్టం చేశారు.

బీసీలకు అత్యధిక మంత్రి పదవులు : ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ బీసీలకు అత్యధిక మంత్రి పదవులు ఇచ్చారు. దళిత మహిళను హోంమంత్రి చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌ది. బడుగు బలహీనర్గాల వారిని చంద్రబాబు ముష్టి వారిగా చూశారు. పేదల ఇంగ్లీష్ మీడియంను చంద్రబాబు అడ్డుకున్నారు. ద్రబాబు ఎన్నడూ నీతిగా పాలన చేయలేదు మళ్ళీ జగన్ సీఎం కాకపోతే మన జీవితం 25 ఏళ్లు వెనక్కి పోతుంది. రెండు ఎకరాల నుంచి 2 లక్షల కోట్లు చంద్రబాబు ఎలా సంపాదించారు?, లేని రోగాలు చెప్పుకొని చంద్రబాబు బెయిల్ తెచ్చుకున్నారు. చంద్రబాబు ఒక దొంగ అని గతంలో పవన్ చెప్పారు. ప్యాకేజీ వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ మాట మారిపోయిందని మండిపడ్డారు.

అణగదొక్కిన కులాలను సీఎం జగన్ ఆదుకున్నారు : స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ జన ప్రవాహాన్ని చూస్తే వేదిక దగ్గరకు వెళ్ళగలనా అనే అనుమానం కలిగింది. సామాజిక సాధికార యాత్రకు ప్రవాహంలా తరలి వస్తున్నారు. సామాజిక సాధికార యాత్ర చూసి ప్రతి పక్ష పార్టీలు కలవర పాటుకు గురవుతున్నాయి. సామాజిక సాధికార యాత్రపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. అంబేద్కర్ పూలే అశయాలను సీఎం జగన్ అమలు చేస్తున్నారు. ఏపీ లో ఉన్న పేదరికాన్ని సీఎం జగన్ పారద్రోలుతున్నారు. పేదరికం ప్రభుత్వ పథకాలకు అనర్హత కాకూడదు అనేది సీఎం జగన్ విధానం. కులాలు మతాలు పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. అణగదొక్కిన కులాలను సీఎం జగన్ ఆదుకున్నారు. క్యాబినెట్ లో బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేశారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను చట్ట సభలకు పంపించారని స్పష్టం చేశారు.

# కుట్రలు, కుతంత్రాలను ఛేదిస్తూ ప్రజాక్షేత్రంలోకి యువగళం

- 'యువగళం' పాదయాత్ర రేపు పునఃప్రారంభిస్తున్నా
- చంద్రబాబు అరెస్ట్‌తో ఆగిపోయిన లోకేశ్ యువగళం పాదయాత్ర
- మళ్లీ కొనసాగించేందుకు సన్నాహాలు
- రాజోలు నియోజకవర్గం నుంచి పునఃప్రారంభం
- 5 కోట్ల మంది ఆశీస్సులతో మళ్లీ జనబాహుళ్యంలోకి యువనేత
- ఎన్ని అవాంతరాలు ఎదురైనా లక్ష్యం దిశగా అడుగు ముందుకే



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో 5కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ జనగళమే యువగళంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 79 రోజుల సుదీర్ఘ విరామానంతరం మళ్లీ ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతోంది. జగన్మోహన్ రెడ్డి అరాచకపాలన, అవినీతి బాగోతాన్ని ఎండగడుతున్న తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపడంతో అనివార్య పరిస్థితుల్లో సెప్టెంబర్ 9వ తేదీన కోనసీమలోని రాజోలు నియోజకవర్గం పొదలాడ వద్ద యువనేత లోకేష్ పాదయాత్రకు తాత్కాలిక విరామం ప్రకటించారు. తర్వాత దేశరాజధాని డిల్లీలో జగన్మోహన్ రెడ్డి అరాచకపర్వంపై న్యాయపోరాటం చేస్తూనే యువనేత లోకేష్ జాతీయస్థాయి నేతల మద్దతు కూడగడుతూ జాతీయ మీడియాలో తమ గళాన్ని బలంగా విన్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న తీరును ఆమె దృష్టికి తెచ్చారు. అధినేతను అక్రమంగా నిర్బంధించి రాబోయే ఎన్నికల్లో లబ్ధిపొందాలనుకున్న జగన్ అండ్ కో కుట్రలను పటాపంచలుచేస్తూ న్యాయదేవత ఆశీస్సులతో చంద్రన్న త్వరలో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతున్నారు. తాజా పరిణామాలను పార్టీ పెద్దలతో చర్చించిన యువనేత లోకేష్ అన్ని అడ్డంకులను అధిగమించి ఈనెల 27వతేదీ నుంచి గతంలో పాదయాత్ర నిలుపుదల చేసిన రాజోలు నియోజకవర్గం పొదలాడ నుంచి యువగళాన్ని పునఃప్రారంభించాలని నిర్ణయించారు. ఉమ్మడి తూర్పుగోదావరిలో 8 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ కొనసాగనున్న యువగళం పాదయాత్ర తుని మీదుగా ఉమ్మడి విశాఖ జిల్లాలోకి ప్రవేశించనుంది. కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంతనుంచి జనవరి 27వతేదీన ప్రారంభమైన యువగళం 208రోజులపాటు అప్రతిహతంగా కొనసాగి 2852.4 కి.మీ.ల మేర పూర్తయింది. ఇప్పటివరకు 9 ఉమ్మడి జిల్లాల్లో 84 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్ర కొనసాగింది. అనివార్యమైన సందర్భాల్లో మినహా యువగళం పాదయాత్రకు ఏనాడు విరామం ప్రకటించలేదు. అధికారపార్టీ వైఫల్యాలు, అవినీతిని యువనేత లోకేష్ మాటల తూటాలతో ప్రజాక్షేత్రంలో ఎండగట్టిన తీరు వైసిపి నేతలకు కంటిమీద కునుకులేకుండా చేసింది. 208రోజులపాటు సాగిన పాదయాత్రలో యువనేత లోకేష్ కు 4వేలకు పైగా వినతిపత్రాలు అందగా, లక్షలాది ప్రజలు నేరుగా కలుసుకొని తమ సమస్యలు చెప్పుకున్నారు. యువగళం పాదయాత్రలో కోటిమంది ప్రజలు యువనేతతో కనెక్ట్ అయ్యారు. చిత్తూరు జిల్లా నుంచి పశ్చిమగోదావరి జిల్లా వరకు యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు అధికార పార్టీ సకల కుట్రలు చేసినప్పటికీ ఉక్కుసంకల్పంతో సాగుతున్న యువగళం జైత్రయాత్రను అడ్డుకోవడం వారి తరం కాలేదు. దారి పొడవునా జనం యువనేతకు నీరాజనాలు పడుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెడుతున్నారు. చైతన్యానికి మారుపేరైన విజయవాడ వంటి నగరంలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి తెల్లవారుజాము 3.30వరకు యువనేత కోసం రోడ్లపై ఎదురుచూడటం ఆయనపై నెలకొన్న అభిమానం, నమ్మకానికి అద్దం పడుతోంది. అన్నివర్గాల ప్రజలు యువనేతను కలుస్తున్నప్పటికీ ప్రత్యేకించి యువత, మహిళల్లో లోకేష్ సినీనటులను మించి స్టార్ ఇమేజ్ సొంతం చేసుకున్నారు. యువనేతతో ఫోటోలు దిగేందుకు ప్రతి రోజూ ఉదయం 8గంటలకే 2వేలమంది వరకు అభిమానులు క్యాంప్ సైట్ల వద్ద క్యూకట్టడమే ఇందుకు నిదర్శనం. యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుపార్టీ విజయదుందుభి మోగించడంతో అధికారపార్టీలో ప్రకంపనలు పుట్టాయి. లోకేష్ పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణంగా విజయం సాధించింది. యువగళం పాదయాత్ర రాయలసీమలో చరిత్ర సృష్టించింది. గతంలో మరే నాయకుడు చేయని విధంగా రాయలసీమలో 124రోజులపాటు 44 అసెంబ్లీ నియోజకర్గాల మీదుగా 1587 కి.మీ. పాదయాత్ర చేసి రికార్డు సృష్టించారు.




# అవినీతిలో కూరుకుపోయిన వైసీపీ



అనకాపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లుగా అవినీతిలో కూరుకుపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆరోపించారు. పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 400 మండలాల్లో కరువు పరిస్థితులు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 100 మండలాలనే కరువు ప్రాంతాలుగా గుర్తించడం అన్యాయం. ప్రజావేదిక కూల్చడంతో ప్రారంభించి గుళ్ళు, గోపురాలు, మూల విగ్రహాలు కూలదీసి పరిపాలన సాగిస్తున్నారు. విశాఖకు రైల్వే జోన్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఇప్పటివరకు స్థలాన్ని కేటాయించకపోవడం దారుణం. రాష్ట్రంలోని నిరుపేదల కోసం 25 లక్షల గృహాలను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే ఇప్పటివరకు 20 శాతం పూర్తి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. రాష్ట్రంలో విధ్వంసకర పాలన నడుస్తుంది. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించిన వారిపై అక్రమ ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి వేధిస్తున్నారు. మిగిలిన కరువు మండలాలపై కనీసం మంత్రివర్గ సమావేశం కూడా నిర్వహించక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యనికి నిదర్శనం. ప్రభుత్వ విధి విధానాలు అవినీతిని ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పటం మానేసి నాపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారు. వైసీపీ నాయకుల ఆరోపణలు సమాధానం చెప్పాల్సిన అవసరం తనకు లేదని పురందేశ్వరి పేర్కొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమం అందించాం



కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో ప్రతి గడపలో అర్హులైన అందరికీ సంక్షేమం అందిస్తున్నామని రాష్ట్ర హోంమంత్రి, ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 166వ రోజు సాయంత్రం కొవ్వూరు రూరల్ ఆరికిరేవుల గ్రామంలో హోంమంత్రి పర్యటించారు. ముందుగా గ్రామంలోని వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల్పించి గడప గడపకు ప్రారంభించారు. చిన్నారులు, మహిళలు, వృుద్ధులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి బాగోగులను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా వారి కుటుంబాలకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ మూడున్నరేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం గురించి ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుకు జవాబుదారీ వహిస్తూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మాట తప్పని, మడమ తిప్పని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను చేసి చూపిస్తున్న ఘనత సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలను తన పాదయాత్ర సమయంలో తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మ్యానిఫెస్టోలో చెప్పినవే కాకుండా చెప్పని హామీలను కూడా చేసి చూపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సీఎం రూపొందించారన్నారు.

# ఉపాధ్యాయులంటే వైసీపీకి వణుకెందుకు?



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్‌పై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉపాధ్యాయులంటే జగన్ సర్కార్‌కు వణుకెందుకని ప్రశ్నించారు. ఏపీలో ఉపాధ్యాయులకు ఛార్జ్ మెమోలు జారీ చేయటం దుర్మార్గమన్నారు. ఉపాధ్యాయులు ఎన్నికల విధులకు వెళ్లకుండా చేసే కుట్రకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెర తీసిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల విధుల కోసం ఉపాధ్యాయుల వివరాలు అడిగినందుకే జగన్మోహన్ రెడ్డికి భయం పట్టుకుందన్నారు. చార్జ్ మెమోల పేరుతో ఉపాధ్యాయుల మెడపై పెట్టిన కత్తి, రాబోయే ఎన్నికల్లో జగన్ సర్కారుకే గుచ్చుకోవడం ఖాయమని రామకృష్ణ వ్యాఖ్యలు చేశారు.

## బీటెక్ రవి అరెస్ట్ తీరుపై

# మా దగ్గర అన్ని ఆధారాలున్నాయి



కడప, సూర్య బ్యూరో ప్రతినిధి : బీటెక్ రవి అరెస్ట్ తీరుపై మా ద గ్గర అన్ని ఆధారాలున్నాయని బీజేపీ నేత, మాజీ ఎంపీ సీఎం రమేష్ పేర్కొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పులివెందుల టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవి అరెస్ట్‌పై తాను అవాస్తవాలు చెప్పానని కడప ఎస్పీ ప్రెస్ మీట్ పెట్టి మరీ చెప్పడం దారుణమన్నారు. సీఐ అశోక్ రెడ్డి తన శక్తి సామర్థ్యాలు ఉపయోగించి ఎస్పీ తో ప్రెస్‌మీట్ పెట్టించారని సీఎం రమేష్ ఆరోపించారు. కడపలో సీఐ అశోక్ రెడ్డి, ఐజీ రేంజ్ పవర్స్ చూపిస్తున్నాడని తాను గతంలోనే చెప్పానన్నారు. బీటెక్ రవి అరెస్ట్ తీరుపై మా దగ్గర అన్ని ఆధారాలున్నాయన్నారు. ఆధారాలతో కేంద్రహోమ్ శాఖకు ఫిర్యాదు చేశానన్నారు. తనకు లీగల్ నోటీసిస్తే సరైన సమాధానం చెబుతానన్నారు. బీటెక్ రవి కడప జిల్లాలోనే ఉన్నాడని, 10 నెలల నాటి ఓచిన్న కేసును నాన్ బెయిలబుల్‌గా మార్చి ఇప్పుడు అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. కడప ఎస్పీ గారు మీరు యువ ఐపిఎస్ అధికారి. మీకు మంచి భవిష్యత్ ఉంది. వివాదాలు వద్దని సీఎం రమేష్ సూచించారు.

# ఎయిర్‌పోర్ట్‌లో ప్రియాంక గాంధీకి ఘన స్వాగతం



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీకి గన్నవరం ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం లభించింది. తెలంగాణా రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల ప్రచారం ముగించుకుని ప్రియాంక గాంధీ గన్నవరం ఎయిర్ పోర్ట్ కు శనివారం సాయంత్రం చేరుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు శాలువాతో ఘన స్వాగతం పలికారు. కేంద్ర మాజీ మంత్రి జే.డి. శీలం, కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, జంగా గౌతమ్, విజయవాడ నగర పార్టీ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్. శ్రీరామమూర్తి లను గిడుగు రుద్రరాజు ప్రియాంక గాంధీకి పరిచయం చేశారు. అనంతరం గన్నవరం ఎయిర్ పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీ కి బయలుదేరి వెళ్లారు.

సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 26 నవంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 35
| పేజీలు 10+12 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం...నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం శుక్ల చతుర్దశి మ.3.10, భరణి మ.2.11 వర్జ్యం. రా.2.00 నుంచి 3.34 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం మ.3.51 నుంచి 4.36 వరకు



# డబ్బుల కోసమే నీటి పథకాలు

● ప్రజాధనం అంతా కేసీఆర్ జేబుల్లోకే ● నేను మాట ఇచ్చానంటే తప్పనంతే
● హామీలన్నీ నిలబెట్టుకున్న ఘనత మాదే ● కామారెడ్డి సభలో ప్రధాని మోడీ

వాగ్దానం ఇచ్చామంటే అమలు చేసి తీరుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని చెప్పారు. కామారెడ్డి నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి ప్రజలకు మంచి అవకాశం దక్కిందని అన్నారు. టీఆర్ఎస్ హఠాత్తుగా బీఆర్ఎస్‌గా మారిందని, యూపీఏ కాస్త ఇండియా కూటమిగా మారిపోయిందని విమర్శించారు. ఇక్కడ జన ప్రవాహం కనిపిస్తోంది. తొమ్మిదేళ్ల వారి పాలనపై ప్రజలు విసిగిపోయారు. ఇక్కడి ప్రజలు బీఆర్ఎస్ నుంచి విముక్తి కోరుతున్నారు. ఈసారి తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మా విధానాలు ఉన్నాయి. నేను ఇచ్చే మాటలే గ్యారంటీ. దేశానికి బీసీని ప్రధాని చేసింది కూడా బీజేపీనే. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకుంటాం.



వివరాలు లోపలి పేజీల్లో

## తుది దశకు చేరుకున్న ఆదిత్య ఎల్-1



● ఎల్-1 పాయింట్‌కు చేరుకునేందుకు తుది ఏర్పాట్లు చేస్తున్నామన్న ఇస్రో ఛైర్మన్ ● సెప్టెంబర్ 2న ఆదిత్య ఎల్1 ప్రయోగం

6 లో

## బీసీలు సలహాదారులుగా పనికిరారా?

● 'బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి' పుస్తకాన్ని ఆవిష్కరించిన అచ్చెన్నాయుడు ● మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం ● హాజరైన అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర తదితరులు

2 లో

## యుద్ధ విమానంలో ప్రధాని మోడీ

● బెంగళూరులో హెచ్ఏఎల్‌ను సందర్శించిన మోడీ ● ట్విన్ సీటర్ తేజస్‌లో ప్రయాణించిన ప్రధాని ● మన స్వదేశీ సామర్థ్యంపై నమ్మకం మరింత పెరిగిందని వ్యాఖ్య

6 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

### కుట్రలు, కుతంత్రాలను ఛేదిస్తూ
# రేపటి నుంచి యువగళం

● పునఃప్రారంభిస్తున్నానని ప్రకటన ● చంద్రబాబు అరెస్ట్‌తో ఆగిపోయిన లోకేశ్ యువగళం పాదయాత్ర ● మళ్లీ కొనసాగించేందుకు సన్నాహాలు ● రాజోలు నియోజకవర్గం నుంచి పునఃప్రారంభం ● 5 కోట్ల మంది ఆశీస్సులతో మళ్లీ జనబాహుళ్యంలోకి యువనేత నారా లోకేష్

రాష్ట్రంలో 5కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ జనగళమే యువగళంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 79 రోజుల సుదీర్ఘ విరామానంతరం మళ్లీ ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతోంది. జగన్మోహన్ రెడ్డి అరాచకపాలన, అవినీతి బాగోతాన్ని ఎండగడుతున్న తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపడంతో అనివార్య పరిస్థితుల్లో సెప్టెంబర్ 9వ తేదీన కోనసీమలోని రాజోలు నియోజకవర్గం పొదలాడ వద్ద యువనేత లోకేష్ పాదయాత్రకు తాత్కాలిక విరామం ప్రకటించారు.

2 లో



## అంతా ఇంతే!




నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తే బర్రెలక్క విజిల్ వేసేది కాదు సార్

### ముగిసిన రాజస్థాన్
# ఎన్నికల పోలింగ్

● 68.24 శాతం వోటింగ్ ● ప్రశాంతంగా సాగిన పోలింగ్ ● చెదురుమదురుగా చోటు చేసుకున్న సంఘటనలు ● మొత్తం 199 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు ● బరిలో 1863 మంది అభ్యర్థులు

6 లో



ప్రధాన ఎన్నికల అధికారి
తెలంగాణ
ఓటు
VOTE
తెలంగాణ శాసనసభ ఎన్నికలు
పోలింగ్ తేది: 30 నవంబర్, 2023
మీ పోలింగ్ కేంద్రం వివరాలు తెలుసా?
వివరాలకు స్కాన్ చేయండి
Voter Helpline App
electoralsearch.eci.gov.in
ప్రియదర్శి, సినీ యాక్టర్
www.ceotelangana.nic.in లోని "Voter Sahaya Mithra" చాట్‌బాట్ ద్వారా తెలుసుకోండి
పోలింగ్ కేంద్రాల వద్ద మీ యొక్క గుర్తింపుకు పత్రాలు
ఎపిక్ కార్డు లేని ఓటర్లు ఈ క్రింది తెలిపిన ఏదైనా గుర్తింపు పత్రాన్ని తీసుకెళ్లవచ్చు.
1 ఓటరు గుర్తింపు కార్డు
2 ఆధార్ కార్డు
3 MNREGA జాబ్ కార్డ్
4 పాస్‌బుక్ (బ్యాంక్ / పోస్టాఫీస్ వారు ఫోటోతో జారీచేసినవి)
5 హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు
6 డ్రైవింగ్ లైసెన్స్
7 పాన్‌కార్డు
8 స్మార్ట్ కార్డు (కార్మిక మంత్రిత్వ శాఖ పథకం ద్వారా జారీచేయబడినవి)
9 పాస్‌పోర్ట్
10 ఫోటో కలిగిన పెన్షన్ డాక్యుమెంట్
11 సర్వీస్ ఐడి కార్డు
12 అధికారిక గుర్తింపు కార్డు
13 యునిక్ డిసెబిలిటీ ఐడి
గమనిక : ఓటరు సమాచార స్లిప్ మరియు e-EPIC పోలింగ్ స్టేషన్‌లో గుర్తింపు ప్రూఫ్‌గా ఉపయోగించబడదు. అవి మార్గదర్శకత్వం కోసం మాత్రమే. పోలింగ్ బూత్‌లోకి సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు.
కాల్ 1950 టోల్‌ఫ్రీ



## జంతు సంరక్షణ సామాజిక బాధ్యత

భూమి మీద మనుషులతో పాటు ఎన్నో రకాల జంతువులూ ఉన్నాయి. వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. జీవం నుండి జీవం రావడం మాత్రమే కాదు. ఒక జీవ జాతి అదే జీవ జాతి నుండి మాత్రమే ఉత్పన్నం అవుతుంది. కుక్కలకి కుక్క పిల్లలే పుడతాయి. పిల్లలకు పిల్లి కూనలే పుడతాయి. అలా పెంపుడు కుక్కల జాతి ప్రపంచంలోనే పురాతనమైన జాతిగా, క్రీ.పూ 329 నాటిదని, జాతి సంవత్సరాల నాటిదని, పెంపుడు పిల్లుల జాతి, 9,500 సంవత్సరాల నాటిదని రుజువు పరచడం సామాన్య మైన విషయమేమీ కాదు...ప్రసుతం భూమి వయసు 4.6 బిలియన్ల (4,600,000,000) సంవత్సరాలు ఉంటుందని శాస్త్రవేత్తల అంచనా. భూమి మీద జీవావిర్భావం 350 కోట్ల ఏళ్ల క్రితం జరిగిందని ప్రస్తుతం శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అత్యంత పురాతనమైన శిలాజాలు 60 కోట్ల ఏళ్ళ నాటివని, కాని అత్యంత పురాతనమైన శిలాజాల వయసు కన్నా భూమి వయసు ఏడు రెట్లు పైగా ఉంటుంద ని పరిశోధనలు తేల్చి చెపుతున్నాయి. కోట్ల సంవత్సరాల క్రితం జీవించిన బృహత్తర జీవాలకి చెందిన శిలాజాలు కూడా ఉన్నాయి. అవి సరీసృపాలు (నేల మీద పాకే జంతువులు). మనకు తెలిసిన మొసళ్ళు, బల్లులు మొదలైనవి ఈ కోవకి చెందినవే. కాని అంతకన్నా పెద్దవి, అంతకన్నా పెద్దవైన అతి ప్రాచీన యుగాలలో జీవించిన బృహత్తర సరీసృపాలే నేడు మనం అంతగా చెప్పుకునే డైనోసార స్ లు. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు క్రమేపీ కనుమరుగు అవుతున్నాయి. చాలా జాతులు ఇప్పుడు లేవు. ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు చూస్తుండగానే భూమికి దూరం అవుతున్నాయి. ఇలా జంతువుల జాతులు అంతరించి పోకుండా, వాటిని పరిరక్షించడమే 'ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం' ముఖ్యోద్దేశం. జంతు సంక్షేమం కోసం విశేషంగా కృషి చేసిన సాధు టి.ఎల్.వాస్వాని జయంతిని పురస్కరించు కొని వివిధ జంతు సంక్షేమ సంస్థలు ప్రతి సంవత్సరం నవంబర్ 25న జంతు సంక్షేమ దినం జరుపు కుంటాయి. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణారహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకీ, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు కూడా చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు సంక్షేమ దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజసిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ప్రధానం.

అటవీ ప్రాంతాలను అన్యాక్రాంతం చేస్తుండడంతో స్వేచ్ఛగా తిరుగాడే జంతు జాలానికి రక్షణ కరువైంది. శతాబ్దాల నుంచి మనుషుల దాడులు, వేటల నుంచి తప్పించుకుంటూ అడవులలో స్థావరాలు ఏర్పాటు చేసుకొని జీవించిన జంతు జాలానికి నేడు తమ ఉనికిని కాపాడు కోవడమే కష్టమవుతున్నది. మాంసం కోసం, వినోదం కోసం మానవులు అనేక రకాలుగా జంతువుల ప్రాణాలు తీస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతువులను ఉపయోగించుకుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వాటిని హింసించడం సర్వ సాధారణం అయిపోయింది. వాస్తవంగా ఇందుకు సంబంధించి, పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ పూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత ప్రభుత్వం 1972లో వన్య ప్రాణుల సంరక్షణ చట్టాన్ని రూపొందించింది. వన్యప్రాణుల అక్రమ విక్రయాలు, వీధి జంతువులపట్ల నిర్లక్ష్యం, కిరాతంగా, క్షేత్ర జంతువుల పట్ల అమానుష ప్రవర్తన వంటివన్నీ భారత చట్టాల ప్రకారం శిక్షార్హం. భారత పార్లమెంటు రూపొందించిన జంతువులపట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువుననా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిసారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్ళు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ 100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షా స్మృతి సెక్షను 428 మరియు 429 కింద జంతువులను భయపెట్టడం గాయ పరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు.

జంతువులపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాధమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. జంతు సంక్షేమ దినోత్సవం రోజున జంతు సంక్షేమ ప్రచారంతోపాటుగా జంతు పరిరక్షక శిబిరాలను నిర్వహించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, జంతువులకూ సరియైన గౌరవాన్ని అందజేయడం అందరి బాధ్యత. జంతువులపట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం, ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం అవసరం, అనివార్యం...

# ఓటరు ఆలోచనపై రాజకీయ పార్టీల ఆందోళన

విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో 9391618181

■ ప్రజల ఓటింగ్ ప్రయారిటీ డిసైడ్ చేయాలనేదే పార్టీల ప్రయత్నం ■ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ నమ్మకం ■ రిస్క్ వద్దు - కారు గుర్తుకే ఓటు గుద్దు అని బీఆర్ఎస్ ప్రచారం ■ సామాజిక సమీకరణాల్ని ఎజెండాగా చేయాలని బీజేపీ ప్రయత్నం ■ తమదైన శైలిలో ప్రచారంచేసుకుంటున్న ఇండిపెండెంట్లు



తెలంగాణ ఓటరు ఎందుకో గభీరంగా కనిపించాడు. తెలంగాణ ముందస్తు ఎన్నికలో ఓటేసిన ప్రజలు అందుకు సంబందించిన భావోద్వేగాన్ని మాత్రం ఎక్కడా బహిర్గతం కాకుండా అణిచి పెట్టుకున్నాడు. అవేశం, ఆలోచన కలగలిసిన తెలంగాణ ఓటరు ఈ సారి ఎన్నికల్లో చాలా గుంభనంగా వ్యవహరించారు. ఓటరు నాడి అంతు చిక్కక ఫలితాలను అంచనా వేయడానికి సర్వే సంస్థలు మూడు చెరువుల నీళ్లు తాగాయి. లగడపాటి రాజగోపాల్ చెప్పింది మాత్రం ఒకటి నిజం. ఈ సారి పార్టీల ప్రచార హెూరు... లెక్కకు మిక్కిలిగా ఎర చూపిన తాయిలాలతో తెలంగాణ ఓటరును తీవ్రమైన ఒత్తిడిలో పడేసి గందరగోళానికి గురి చేశాయి. అందుకే ఓటరు తన అభిప్రాయాలను ఎవరితో మనస్ఫూర్తిగా పంచుకోకుండా ముభావంగా వ్యవహరించారు. అందుకునే అటు జాతీయ మీడియా సంస్థలు చేసిన సర్వేలు కానీ, ఇటు రాష్ట్ర స్థాయిలో పలు ప్రొఫెషనల్ సర్వే సంస్థలు వేసిన అంచనాలు కానీ ఏ రెండిటికీ పొంతన లేకుండా ఉన్నాయి. ఎవరి సర్వే నమ్మాలో ఎవరి సర్వే నమ్మకూడదో అర్థం కాని పరిస్థితుల్లో పడ్డారు ప్రజలు.

తెలంగాణ ఓటింగ్ కు సమయం దగ్గర పడుతోంది. ప్రజల మూడ్ ఏంటో అన్ని రాజకీయ పార్టీలు దాదాపుగా గుర్తించాయి. వారి ఓటు ప్రయారిటీపై ఓ అంచనాకు వచ్చాయి. దానికి తగ్గట్లుగా ప్రచార వ్యూహాలు మార్చుకుని దాన్నే ఎజెండా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఓటరు ఆలోచన ఎలా ఉందనేది రాజకీయ పార్టీల స్పందన బట్టి అర్థమైపోతుంది . రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో ప్రజలు స్పందిస్తున్న తీరు, గ్రామాల్లో రచ్చబండలపై చర్చలు జరుగుతున్న సరళిని గమనిస్తే ప్రభుత్వ వ్యతిరేకత, మార్పు అంశాల ఆధారంగా ఓటింగ్ సరళి ఉండే అవకాశం ఉంటుంది. అందుకే అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా అక్కడి ఎమ్మెల్యే అభ్యర్థి గురించి చెప్పడం కంటే తమ పార్టీల గురించి చెప్పడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

ఈసారి గెలిచేది మేమే అని ప్రధాన పార్టీలు అన్నీ జబ్బలు చరచుకుంటున్నాయి. అయితే ఓటర్లు మాత్రం గుంభనంగా ఉన్నారు. వారి అభిప్రాయం ఏంటో బయటపడడం లేదు. బీయారెస్ వరసగా మూడవసారి గెలిచి హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకోవాలని చూస్తోంది. ఆ దిశగా కేసీయార్ తన వ్యూహాల కు పదును పెడుతున్నరు. ఆయన నిన్నటి దాకా బీజేపీ ని తీవ్రంగా విమర్శించేవారు. ఇపుడు మాత్రం ఆయన కాంగ్రెస్ మీద పడ్డారు. మరో వైపు చూస్తే కాంగ్రెస్ లో కూడా ఎన్నడూ లేని విధంగా ఒక ఉత్సాహం అయితే కనిపిస్తోంది. ఈసారి ఎలాగైనా పీఠాన్ని పడతామన్న ధీమా కూడా వారి లో పెరుగుతోంది. బహుశా అది కర్నాటక ఎన్నికల ఫలితాలు ఇచ్చిన హుషార్ కావచ్చు అంటున్నారు. బీజేపీ విషయాని కి వస్తే ఆ పార్టీ మునుగోడు ఎన్నికల నుంచి గ్రాఫ్ తగ్గించుకుంటూ వస్తోంది. కర్నాటక ఎన్నికల ఫలితాల తరువాత బాగా డల్ అయింది అని అంటున్నారు. కమలం పార్టీ లో కొత్త చేరికలు లేకపోగా ఉన్న వారే పక్క చూపులు చూసే అవకాశం ఉంది అని అంటున్నారు. అయినా సరే మాదే అధికారం అని కాషాయ పెద్దలు ధంకా భజాయిస్తున్నారు.

త్రిముక పోరు జరిగితే తెలంగాణా లో మరోమారు అధికారం లోకి రావడం ఈజీ అని బీయారెస్ భావిస్తోంది. కానీ ఎన్నికలు దగ్గర పడేకొద్దీ బీజేపీ గ్రాఫ్ మరింతగా తగ్గిపోతే ఆల్టర్నేషన్‌గా స్ట్రాంగ్ గా కాంగ్రెస్ అవతరిస్తుంది అన్న బెంగ భయాలు కూడా టీయారెస్ లో ఉన్నాయని అంటున్నారు. అందుకే ఆ పార్టీని కేసీయార్ గట్టిగా టార్గెట్ చేస్తున్నారు అని అంటున్నారు. సరే ఏ పార్టీకి ఆ పార్టీ తన ప్రయత్నాల ను ముమ్మరం చేస్తోంది. ఇపుడు కాకపోతే మరెపుడు అన్నట్లుగా వ్యూహాలకు కూడా పదు ను పెడుతూ రనంలోకి దూసుకుని వస్తోంది. కానీ తెలంగాణా ప్రజల తీరే ఏ రాజకీయ నాయకుడి కీ అర్థం కావడం లేదు. ఎన్నో ఎన్నికల ను చూసిన తలపండిన ఆసాముల కు కూడా జనాల మూడ్ ఏంటో అర్థం కావడంలేదు.

ఎన్నికల సమయంలో ఏ ఇద్దరు కలిసినా రాజకీయాలపైనే చర్చ జరుగుతుంది. ఎవరికి ఓటు వేయాలన్న దిశగా చర్చ జరిగినప్పుడు ఫలాన పార్టీ అభ్యర్థి మంచి వాడనో... లేదా చెడ్డ వాడనో, అతనికి ఓటు వేస్తే మంచో, లేక చెడో ఏదో జరుగుతుందన్న చర్చ ఉండేది. కానీ ఈ నెల 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మాత్రం పార్టీ పరంగా జరుగుతోంది. పదేళ్లుగా అధికారంలో ఉన్న పార్టీకి మరోసారి అధికారం ఇవ్వాలా వద్దా అన్నదిశగా ఓటింగ్ ఉంటుందని ఉండాలని కాగం్రటస్ పార్టీ కోరుకుంటోంది. దానికి తగ్గట్లుగానే వ్యూహాన్ని ఖరారు చేసుకుంటోంది. ప్రచారం కూడా అదే దిశగా సాగుతోంది. 10 మందిని పలుకరిస్తే దాదాపు ఏడుగురు వ్యక్తులు.. మార్పు జరగాలని అంటున్నారని, అభ్యర్థి ఎవరనేది కాదు.. ప్రభుత్వం మారాలన్న తీరుగా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేకతను గుర్తించడమే కాకుండా ఇంకాస్త పెంచేందుకు ఆరుగ్యారెంటీలు, అభయ హస్తం పేరిట విడుదల చేసిన మ్యానిఫెస్టోలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్తోంది.

బీఆర్ఎస్ మొదట్లో.. తమకు సానుకూల ఓటు ఉందని గట్టిగా నమ్మింది. అందుకే తమ ప్రభుత్వ విజయాలపై విస్తృతంగా ప్రచారం చేసుకునే ప్రయత్నం చేసింది. కానీ రాను రాను ప్రజల మూడ్ వారికి అర్థమైపోయింది. అందుకే ..కాంగ్రెస్ పార్టీని మాత్రమే టార్గెట్ చేస్తున్నారు. ఆ పార్టీకి ఓటేస్తే ఉత్పాతం జరుగుతుందని రిస్క్ వద్దు.. కారు గుర్తుకే ఓటు గుద్దు అని ప్రచారం చేస్తున్నారు. పరిస్థితిని గమనించిన కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలలో తెలంగాణను తెచ్చిన ఘనత.. అభివృద్ధి చేసిన ఘనత తనదేనని చెప్పుకోవడంతోపాటు ప్రతి సమయంలోనూ కాంగ్రెస్ గెలిస్తే.. అంటూ ఆ పార్టీ నామ స్మరణ చేస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ కు ఓటు వేయవద్దు అన్న నినాదాన్నే ఎజెండాగా చేయాలని బీఆర్ఎస్ సర్వశక్తులు ఒడ్డుతోంది. . తమ ప్రభుత్వం తొమ్మిదేళ్ల లో చేసిన అభివృద్ధి పనులను వల్లె వేస్తోంది. ఇక పల్లె పట్టులో బీయారెస్ మీద కొంత సానుభూతి ఉందని అంటున్నారు అలాగే పథకాలు కూడా ప్రభావం చూపుతాయని అంటున్నరు. అలా బీయారెస్ మీద జనాల కు కొంత మోజు కొంత డౌట్ ఉన్న సీన్ కనిపిస్తోంది. అలాగే కాంగ్రెస్ విషయం తీసుకుంటే ఆ పార్టీ ని గెలిపించాలని ఉన్నా ఎవరు సీఎం అవుతారు అన్నది మాత్రం క్లారిటీ లేదు. సీనియర్లు వర్సెస్ రేవంత్ రెడ్డి అన్నట్లుగానే సీన్ కనిపిస్తోంది అని అంటున్నారు.

భారతీయ జనతాపార్టీ భిన్నంగా బీసీ నినాదం, ఎస్సీ వర్గీకరణ, జనసేనతో పొత్తులతో సామాజిక సమీకరణాలు చూసుకుని వాటి ఆధారంగా ఓట్లేయాలన్న ఎజెండా అమలు చేస్తోంది. భారతీయ జనతా పార్టీకి క్షేత్ర స్థాయిలో బలం తక్కువ. అందుకే మెజార్టీ ప్రజల్ని కదిలించే అంశాన్ని ఓటింగ్ ప్రయారిటీగా డిసైడ్ చేయాలనుకుంది. బీసీ సీఎం నినాదం అందుకుంది. ఇక బీసీలందరూ పోలోమని ఓట్లేస్తారని అనుకుటోంది. ఇదే అంశాన్ని ఓటింగ్ ప్రయారిటీగా మార్చాలని అనుకుంటోంది. మేనిఫెస్టోలోనూ అదే చెప్పింది. కానీ బీజేపీ ప్రయత్నాలపై పెద్దగా చర్చ జరగడం లేదు. ఇది ఆ పార్టీకి ఇబ్బందికరం అవుతోంది. బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఏదో లోపాయికారీ ఒప్పందం ఉందని అత్యధిక మంది ప్రజలు నమ్ముతూండటంతో సమస్య వస్తోంది. బీఆరెస్, బీజేపీ మధ్య రహస్య అవగాహన ఉందన్న చర్చ కూడా గ్రామాలలో సామాన్య ప్రజల మధ్య జరుగుతున్నది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోవడం లేదని దీని అర్థమని భావిస్తున్నారు.

పైగా కాంగ్రెస్ ని గెలిపిస్తే పథకాలు ప్రస్తుత స్కీం లు అమలు అవుతాయా అన్న చర్చ ఉంది. అలాగే కాంగ్రెస్ తో స్థిరమైన ప్రభుత్వం వస్తుందా. ముఖ్యమంత్రుల మార్పు తరచూ జరుగుతుందా అన్న చర్చ కూడా సాగుతోంది. బీజేపీ విషయంలో కూడా ఓటర్ల కు ఏమీ ప్రత్యేక అభిప్రాయాలు లేవు. అర్బన్ ఓటర్లు కొంత వరకూ టర్న్ కావచ్చు అంటున్నారు. ఏది ఏలా ఉన్నా ఏకమొత్తంగా బీయారెస్ ని దించేయాలన్న భావన అయితే రావడంలేదు అంటున్నారు. అదే టైం లో వన్ సైడెడ్ గా కాంగ్రెస్ ని నెత్తికెత్తుకోవాలన్న ఆలోచన కూడా కనిపించడంలేదు అని అంటున్నారు. మొత్తానికి తెలంగాణా లోని నాలుగున్నర కోట్ల మంది ప్రజల అభిప్రాయం కన్నాలి డేట్ కావాలంటే ఇంకా ఎన్నికలు దగ్గర పడాల్సి ఉందని అంటున్నారు. ప్రజల నాడి ఎలా ఉన్నదో ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు అధికార బీఆరెస్, ప్రతిపక్ష కాంగ్రెస్ , బీజేపీలు తమకున్న యంత్రాంగాల ద్వారా విశ్వప్రయత్నం చేస్తున్నాయి. ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని గమనిస్తే.. కాంగ్రెస్‌కు అనుకూలంగా కనిపిస్తున్నప్పటికీ.. బీఆరెస్ అధినేత కేసీఆర్ ఆఖరి నిమిషాల్లో ప్రదర్శించే చాణక్యం ఫలితాన్ని తారుమారు చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెప్పుకోవచ్చు. అందుకే కేసీఆర్ శ్రమిస్తున్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గుతున్నారని తెలుసుకుని.. ఓటింగ్ ప్రయారిటీ అటు వైపే ఉంటుందని చెప్పి.. దాన్ని మార్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇది ఫలిస్తే బీఆర్ఎస్ కు మరోసారి అధికారం రావొచ్చు.. తేడా వస్తే మాత్రం కాంగ్రెస్‌కు లాభించే అవకాశం ఉంది. ఓటు వేసే క్షణంలో ప్రజలు ఏమనుకుంటారో అదే ఫలితాలను నిర్ణయిస్తుంది. తెలంగాణ విషయంలో జరుగుతున్న అనేక రాజకీయ మార్పులు ఫలితాలు ఎటు వైపు తిరుగుతాయో అంచనా వేయలేని పరిస్థితులు కల్పిస్తున్నాయి.

# ఎస్సీ వర్గీకరణ పై స్పీడు పెంచిన మోడీ

■ ఎస్సీ వర్గీకరణ కు త్వరలోనే కమిటీ వేస్తామని ప్రధాని హామీ ■ మీకు తోడుగా ఇప్పుడు తాను కూడా వచ్చానంటూ మద్దతు ■ వన్ లైఫ్ - వన్ మిషన్‌లా పోరాటం చేస్తున్నారని ప్రశంసలు ■ మందకృష్ణ 30 ఏళ్ల పోరాటానికి ఫలితం లభించినట్టేనా? ■ గతంలో 100 రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పూర్తి చేస్తామని చెప్పిన బిజేపి ■ కమిటీలు కంటి తుడుపు చర్యలవుతాయా? అని అనుమానాలు



బి. వెంకట రమణ
94407 40015

ఒకటోసారి, రెండోసారి, మూడోసారి ఇలా పలుమార్లు వివిధ పార్టీలు ఎస్సీ వర్గీకరణ కోసం హామీ ఇచ్చాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీ ఇవ్వడం, అధికారంలోకి రాగానే ఈ అంశాన్ని విస్మరించడం రాజకీయ పార్టీలకు పరిపాటిగా మారింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాని నరేంద్ర మోదీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని హైదరాబాద్‌లో ప్రకటించి వెళ్లిన 12 రోజులకే.. ఇచ్చిన మాటను అమల్లో పెట్టారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియపై కమిటీ ఏర్పాటుకు మోదీ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కేబినెట్ సెక్రటరీతో పాటు ఉన్నతాధికారులకు కూడా సూచనలు చేశారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు నరేంద్ర మోదీ. దీంతో.. మందకృష్ణ చేస్తున్న 30 ఏళ్ల పోరాటానికి ఫలితం దక్కనుంది. మొత్తానికి ఎస్సీ వర్గీకరణపై ఎట్టకేలకు ముందగుడు పడింది. అయితే.. నవంబర్ 11న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఎస్సీ విశ్వరూప మహాసభకు వచ్చిన ప్రధాని మోదీ.. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియకు త్వరలోనే కమిటీ వేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. . అంటే హామీ హామీ ఇచ్చిన రెండువారాల్లోనే కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లయ్యింది.

నిజానికి మోడీ ఇచ్చిన హామీల్లో ఏదీ ఇంత స్పీడుగా ఆచరణలోకి వచ్చినట్లు కనబడటంలేదు. ఇపుడు కూడా ఎస్సీ వర్గీకరణ హామీ ఎందుకింత స్పీడుగా యాక్షన్ మొదలైంది ? ఎందుకంటే ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే అని అర్థమవుతోంది. నవంబర్ 30వ తేదీన జరగబోయే పోలింగులో ఎస్సీల ఓట్లు ముఖ్యంగా మాదిగల ఓట్ల కోసమే మోడీ ఇంత స్పీడుగా యాక్ట్ చేస్తున్నారు. బహిరంగసభలో ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణమాదిగ కూడా పాల్గొన్నారు. సభలో మోడీని చూడగానే కృష్ణ ఉద్వేగంతో కన్నీళ్ళు పెట్టుకోవటం, కృష్ణను మోడీ దగ్గరకు తీసుకుని హత్తుకోవటం, భుజంతట్టి ఓదార్చటం అంత నాటకీయంగా జరిగిపోయింది. మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటాన్ని కొనియాడారు. ఏమోషనల్ అయిన మందకృష్ణను గుండెలకు హత్తుకుని ఓదార్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని.. ఆయనకు తోడుగా ఇప్పుడు తాను కూడా వచ్చానంటూ మద్దతు ప్రకటించారు. మాదిగ సామాజిక వర్గానికి న్యాయం జరగాలన్నదే బీజేపీ ఆకాంక్ష అని మోదీ స్పష్టం చేశారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తించామని.. వన్ లైఫ్ – వన్ మిషన్‌లా పోరాటం చేస్తున్నారని కొనియాడారు. మాదిగల పోరాటంలో న్యాయం ఉందన్న మోదీ... హక్కుల సాధనలో సంపూర్ణ మద్దతు ఇస్తామని మోదీ పేర్కొన్నారు. బహిరంగసభలో పాల్గొన్నవాళ్ళకు, చూసిన వాళ్ళకు కూడా ఈ దృశ్యాలు ఆశ్చర్యమనిపించాయి. తర్వాత బీజేపీకి మద్దతుగా కృష్ణమాదిగ ప్రచారం మొదలుపెట్టారు. అయితే మోడీ చేసిన ప్రకటనను మాలలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని మాదిగలు ఎంతగా పట్టుబడుతున్నారో చేయకూడదని మాలలు అంతే తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. వర్గీకరణ విషయంలో భిన్న డిమాండ్లతో మాదిగలు ఒకవైపు మాలలు ఒకవైపు మోహరిస్తున్నారు. అందుకనే ఏ పార్టీ కూడా ఈ అంశంపై ఎక్కడా హామీలిచ్చింది లేదు. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని కదలించటమంటే తేనెతుట్టెను కదపటమే అని అందరికీ తెలుసు. అయితే ఇపుడు మోడీ వర్గీకరణకు ఎందుకు హామీ ఇచ్చారు ? ఎందుకంటే ఎలాగూ బీజేపీ అధికారంలోకి వచ్చేది లేదు. కాబట్టి వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే నాలుగు ఓట్లన్నా వస్తుందని అనుకున్నట్లున్నారు. ఎలాగూ తెలంగాణాలో మాదిగల జనాభా ఎక్కువగానే ఉంది. అందుకనే వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 2014 సార్వత్రిక ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ దానిని నిలబెట్టుకోలేదు. పదేళ్లుగా ఎమ్మార్పీఎస్ నాయకులు కేంద్ర మంత్రులను కలుస్తూ వినతిపత్రాలు ఇస్తూ వస్తున్నారు. 2016 నవంబర్‌లో ఎమ్మార్పీఎస్ నిర్వహించిన సభకు కేంద్ర మంత్రి హెూదాలో హాజరైన వెంకయ్యనాయుడు మాదిగల డిమాండ్లకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఇప్పుడు మళ్లీ ప్రధాని మోదీ వచ్చి ఎమ్మార్పీఎస్‌కి మద్దతు తెలుపుతూ, ఒక కమిటీ వేస్తామని చెప్పారు గానీ ఆర్టికల్ 370 లాగా చట్ట సవరణ చేసి, వర్గీకరణ చేపడతామని ఎక్కడా చెప్పలేదు. ఎందుకంటే వర్గీకరణకు రాజ్యాంగ సవరణ చేయడం అంత సులభం కాదు. దీనికి పార్లమెంటు ఉభయ సభల ఆమోదంతో పాటు దేశంలోని సగానికి పైగా రాష్ట్రాల ఆమోదం అవసరమవుతుంది.

ఈసారి దళితుల ఓట్లు మునుపెన్నడూ లేని విధంగా చీలే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోని బీఎస్పీ పార్టీ వైపు కొంత చీలిక ఉండగా, అధికార బీఆర్ఎస్‌కి మద్దతిచ్చే వర్గం కూడా బలంగానే ఉంది. మరోవైపు మాలలు తరతరాలుగా కాంగ్రెస్‌కు మద్దతుగా ఉంటున్నారు. తమ డిమాండ్లకు మద్దతు తెలిపిన పార్టీల వైపు ఎస్సీలు ఉంటున్నారు. ఈ 30 ఏళ్లలో మందకృష్ణ మాదిగ మద్దతిచ్చిన వారికే ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తమ ఓటు వేస్తూ వస్తున్నారు. 'ఈ పార్టీ లేదు.... ఆ పార్టీ లేదు... ఉన్నది ఒక్కరే మోదీ' అని మందకృష్ణ హైదరాబాద్ సభ వేదికగా పిలుపునిచ్చారు. తెలంగాణ ఎన్నికల వేళ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఇరుకున పెట్టడానికి ప్రధాని మోదీ ఈ ప్రకటన చేయించారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ప్రధాని మోడీ హామీతో ఇప్పటికే తెలంగాణలో బీజేపీకి మద్దతు ప్రకటించారు మందకృష్ణ. ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. బిఆర్ఎస్ఎస్సీలను అణచివేసిందన్నారు. తెలంగాణలో 18 ఎస్సీ నియోజకవర్గాలున్నాయి. ఎన్నికల వేళ తీసుకున్న ఈ నిర్ణయం బీజేపీకి ఏ మేర లబ్ధి చేకూరుస్తుందనేది వేచి చూడాల్సిందే.

## ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఓటు హక్కు ప్రశ్నార్థకం

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఓటు హక్కు ప్రశ్నార్థకంగా మారింది. ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్,అదర్ పోలింగ్ ఆఫీసర్లు గా ఎన్నికల తేదీ నాడు విధులలో ఉంటారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంది. ఉద్యోగ, ఉపాధ్యాయులకు మూడు సార్లు శిక్షణ తరగతులను నిర్వహించారు కాని పోస్టల్ బ్యాలెట్ పై సరైన అవగాహన కల్పించలేదు. మొదటి ట్రైనింగ్ కు ఆర్డర్ కాపీ ఇవ్వకుండా సెల్ఫోన్ ద్వారా మెసేజ్ ఇచ్చారు. ఆన్లైన్ లో పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేయాలనుకుంటే ఆర్డర్ కాపీ తప్పకుండా పెట్టాలనే నిబంధనలు అమలులో ఉన్నాయి అని చెప్పారు. కొంతమంది అనారోగ్య కారణాల వల్ల ఎన్నికల విధులను రద్దు చేసుకుందామనే నమ్మకంతో పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేయలేదు. ఎన్నికల కమిషన్ 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఓటర్లకు నేరుగా ఇంటికి వెళ్ళి ఓటు హక్కు ను వినియోగించే అవకాశం కల్పించింది. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల విధులకు హాజరై ఒకరోజు ముందు గాని, ఎన్నికలు పూర్తి చేసుకుని వచ్చి అన్ని సబ్మిట్ చేసిన తర్వాత ఓటు హక్కు వినియోగించే అవకాశం కల్పించాలి. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఓటు ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని,ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఓటు హక్కు అని ఎన్నో విషయాలను విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు ఓటు హక్కు వినియోగించే అవకాశం లేకపోవడం ఆందోళన కరమైన విషయం.

**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్., 9290826988**

## పుక్కిటి పురాణాలతో చదువులా ! శెభాష్

అగ్గిపెట్టె, సబ్బుబిళ్ళ , కోడిపిల్ల, దగ్గుబిళ్ళ కాదేది కవితకనర్హం అన్నట్లుగా, రామాయణం , భారతం, గీత, వేదాలు, భూతవైద్యం, బలిశాస్త్రం, పిల్లిశాస్త్రం, పిండాకూడు శాస్త్రం, గాడిద గుడ్డు శాస్త్రం కాదేది చదువుల కనర్హం అన్నట్లుగా 7వ తరగతినుండి 12వ తరగతి వరకు బోధించాలి అని ఎన్‌సిఈఆర్‌టి చైర్మన్ ఐజాక్ నిన్న ప్రకటించటం విద్యావ్యవస్థను సర్వ నాశనం చేసేందుకు కంకణం కట్టుకున్నట్లుగా భావించాలి. రామాయణం, భారతం , గీత, వేదాలు ఇవికేవలం ఒక మతానికి చెందినవి గానే గుర్తించాలి. ఖురాన్, బైబిల్, కుడా భోదించండి. వాటితోపాటు చార్వాకులుఏమిచెప్పారు , జైనమతం ఏమిచెప్పింది ? బౌద్ధం ఏమిచెప్పింది కుడా చెపితే చరిత్రకుడా నేర్చుకుంటారు .అయితే ఇది ఇతిహాసము దీనికిరుజువులు ఉండవు అనిచెప్పాలి. ఇది చరిత్ర వీటి కి ఇవిరుజువులు అనికూడాచేప్తే బాగుంటుంది. అపుడెవిద్యార్థి ఏదిఏమిటి అని అవగాహన కలిగి ఉంటాడు. మొన్ననే చంద్రునిమీద కి రాకెట్ పంపి శాస్త్రసాంకేతిక రంగాలలో ఇండియా కూడా ఎంతో ముందు ఉంది అని గొప్పగాచెప్పుకున్నాము. ఇతిహాసాలు ఏవికూడా పరిశోధనకు , రుజువుకి నిలబడవు. అవికేవలం నమ్మకాలుమాత్రమే. ఇతిహాసాలలో ఏమియున్నదని విద్యార్థులకు బోధించటానికి యుజిసి నిర్ణయించింది ? అసలు వేదంచదివితే శంభుకుని తలనరికినవారు ఇపుడు సూద్రులకు వేదం ఎలాభోదిస్తారు ? వేదము విన్న సూద్రులచెవుల్లో సీసముపోసి , చదివిన సూద్రుల నాలుకలుకోసినవారు సూద్రులకు వేదాలుఎలా బోధిస్తారు ? పాయసానికి పిల్లలు పుట్టవచ్చని , నాగలితో పొలం దున్నుతుంటే పిల్లలు దొరుకుతారని , పిండాన్ని కోసి వంద ముక్కలుచెసి కుండల్లోపెడితే పిల్లలు తయారౌతారని , ఏనుగుతలను పిల్లవాడితలకు అతికించవచ్చని , మంత్రాలతో శత్రువును జయించవచ్చని , కృష్ణుడిమాదిరి ఇళ్ళల్లో జొరబడి వెన్న దొంగిలించి తినవచ్చని , ఎనిమిదిమంది భార్యలతో , 16 వేలమంది గోపికలతో తిరగొచ్చని ఇకముందు విద్యార్థులు చదువుకోవాలా !ఇంద్రుఉడు మారువేషంలో అహల్యను చెరచిన విషయము , శంకరాచార్యుడు పరకాయ ప్రవేశంచేసి రాజుభార్యతొ రాసలీలలు ఎలా విద్యార్థులకు బోధిస్తారు ?ఇప్పటికే కొన్ని యూనివర్శిటీలు వాస్తూ , జ్యోతిష్యం , భూతవైద్యం కోర్సులుగాపెట్టి , మోసంచేసి బతకండని పట్టాలు ఇచ్చి దేశం మీదికి వదులుతున్నాయి . మరి ఇతిహాసాలు చదివిన వారు ఎవరిని ఉద్ధరిస్తారు ? ఇందంతా ప్రజలను ఆటవికానికి తీసుకపోవటం కాదా !! ఇప్పటికే కెంద్రప్రభుత్వం ఆవుపేడ , ఆవుమూత్రంచుట్టు ప్రజలను తిప్పుతుంది. గాయత్రి మంత్రాన్ని పార్లమెంటులొ ప్రార్థనా గీతంగా చెయ్యాలని చూస్తుంది. విద్య శాస్త్రీయంగా ఉంటేనే దేశం ముందుకుపోతుంది. శాస్త్రీయవిద్యను విద్యార్థులకు అందించాలి . పుక్కిటిపురాణాలను పాఠ్యాంశాలుగా పెట్టడం తక్షణమె విరమించుకొవాలి.

**నార్నెవెంకటసుబ్బయ్య, 9290617819**

# డబ్బుల కోసమే నీటి పథకాలు

● ప్రజాధనం అంతా కేసీఆర్ జేబుల్లోకే ● నేను మాట ఇచ్చానంటే.. తప్పనంతే
● హామీలన్నీ నిలబెట్టుకున్న ఘనత మాదే ● కామారెడ్డి సభలో ప్రధాని మోడీ

తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: వాగ్దానం ఇచ్చామంటే అమలు చేసి తీరుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని చెప్పారు. కామారెడ్డి నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి ప్రజలకు మంచి అవకాశం దక్కిందని అన్నారు. టీఆర్ఎస్ హఠాత్తుగా బీఆర్ఎస్‌గా మారిందని, యూపీఏ కాస్త ఇండియా కూటమిగా మారిపోయిందని విమర్శించారు. ఇక్కడ జన ప్రవాహం కనిపిస్తోంది. తొమ్మిదేళ్ల వారి పాలనపై ప్రజలు విసిగిపోయారు. ఇక్కడి ప్రజలు బీఆర్ఎస్ నుంచి విముక్తి కోరుతున్నారు. ఈసారి తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మా విధానాలు ఉన్నాయి. నేను ఇచ్చే మాటలే గ్యారంటీ. దేశానికి బీసీని ప్రధాని చేసింది కూడా బీజేపీనే. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకుంటాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవరికి ఎప్పుడు డబ్బులు అవసరమైనా అప్పుడు నీటి పారుదల పథకాలు పెట్టుకున్నారు. ప్రజాధనం అంతా కేసీఆర్ కుటుంబ సభ్యుల జేబుల్లోకి వెళ్ళింది అని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచారు. ఆదివారం, సోమవారం కూడా ప్రచారం నిర్వహించనున్నారు.కాగా రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రధాని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొంటామని, ఇది తెలంగాణ రైతులకు ఎంతో మేలు చేస్తుందని మోదీ హామీ ఇచ్చారు. ఏళ్ల తరబడి వేలాది మంది యువకులు ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. వారి అక్రమాల వల్ల నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ సీఎం, కాంగ్రెస్ అధ్యక్షుడు కామారెడ్డిలో పోటీ చేస్తున్నారని,



వారి కుటుంబ పాలన, అవినీతి పాలన ఇక సాగదు అనేలా వారికి గుణపాఠం చెప్పాలని ఓటర్లను కోరారు. వారిద్దరు రెండు చోట్ల పోటీ చేస్తున్నారు. అక్కడ ఓడిపోతామనే భయంతో కామారెడ్డి వచ్చారు. బీఆర్ ఎస్, కాంగ్రెస్ ఒక్కటే. డిసెంబర్ 3న ప్రజలు కేసీఆర్‌ను తరిమేసినట్లుగా తీర్పు రానుంది. మీ అందరి ఆశీర్వాదంతో మాకు 300 మంది ఎంపీలు ఉన్నారు. మేము బలహీనంగా ఉన్నపుడు మీరు అండగా ఉన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వారు తమ బిడ్డల భవిష్యత్తు కోసం పని చేస్తే.. మేము మీ బిడ్డల భవిష్యత్తు కోసం పని చేస్తాం అని ప్రధాని మోదీ చెప్పారు

# మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలి

● కేసీఆర్ కుటుంబాలకు ఉద్యోగాలు వచ్చాయి ● తెలంగాణలో బీఆర్ఎస్‌ను తప్పించండి ● మీకు ఉద్యోగాలు కావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి
● పాలేరు నియోజకవర్గంలో ప్రియాంక గాంధీ



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: జిల్లాలోని ఖమ్మం రూరల్ మండలం పెద్దతండ వద్ద ప్రియాంక గాంధీ రోడ్ షో విజయవంతంగా జరిగింది. అశేష ప్రజానీకం ప్రియాంకకు ఘనస్వాగతం పలికింది. పాలేరు నియోజకవర్గం పెద్ద తండా వద్ద జరిగిన బహిరంగ సభలో ప్రియాంక తెలుగులో మాట్లాడారు. మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలి అంటూ పదే పదే తెలుగులో ప్రసంగించారు. జై తెలంగాణ అంటూ తెలుగులో నినదించారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. అశేషజనవాహిని హర్షధ్వానాల నడుమ ప్రియాంకా గాంధీ ప్రసంగం కొనసాగింది. ప్రియాంక గాంధీ ప్రసంగాన్ని భట్టి విక్రమార్క తెలుగులో వివరించారు. మీరు చూపించిన అభిమానానికి ధన్యవాదాలు. కేసీఆర్ మీకు ఉద్యోగాలు ఇచ్చాడా. కేసీఆర్ కుటుంబాలకు ఉద్యోగాలు వచ్చాయి. మీకు ఉద్యోగాలు కావాలా?. బీఆర్ఎస్‌ను తప్పించండి మీకు ఉద్యోగాలు కావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి. తెలంగాణ రాష్ట్ర రైతులు, ఆడబిడ్డలు, యువత ఈ రాష్ట్రాన్ని తెచ్చుకుంది. మీ అందరికీ ఒక కల ఉంది ఆ కల నెరవేరాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి. 10 సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను భ్రష్టు పట్టించింది. ఎక్కడెక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందో అక్కడ ఉద్యోగాలు వచ్చాయి... ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు. మీరందరూ ఎలాంటి ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలంటే అందరికీ ఉద్యోగాలు, ఇళ్ళు, వచ్చే ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలి. అలాంటి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంటే రైతుల రుణాలు మాఫీ అవుతాయి. శక్తివంతమైన ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మిమ్మల్ని కోరుతున్నా. భారీ మెజారిటీతో వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలి. మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి. పొంగులేటి శ్రీనివాస రెడ్డిని, తుమ్మల నాగేశ్వరరావును, భట్టి విక్రమార్కను భారీ మెజారిటీతో గెలిపించండి అని ప్రజలను ప్రియాంక కోరారు.

## కాంగ్రెస్ హామీలు బూటకం

# గట్టిగా బుద్ధి చెప్పండి

● ఎన్నికల రాగానే వాగ్దానాలు గుర్తొస్తున్నాయా ● కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులు
● దశాబ్దాల పాటు ఇబ్బంది పెట్టారు ● తెలంగాణ అభివృద్ధికి బిజెపి మోకాలడ్డు
● కాంగ్రెస్ పాలన ఆత్మహత్యలు, వలసలతో నిండిపోయింది
● ప్రజా ఆశీర్వాద సభలలో విరుచుకుపడ్డ ముఖ్యమంత్రి కేసీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అనర్థాలు అన్నింటికీ కాంగ్రెస్ పార్టీదే బాధ్యత అని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మండిపడ్డారు.ఆ పార్టీ ఇచ్చే వాగ్దానాలన్నీ బూటకమని , ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో గట్టిగా కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. శనివారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూగత కాంగ్రెస్ నాయకుల అసమర్థత వల్ల రాష్ట్రం ప్రగతికి నోచుకోలేదని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ వృథా అనీ, కేవలం మూడు గంటలే సరిపోతుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చెబుతున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచిన తర్వాత భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) లో చేరుతామని చెప్పి ఓట్లు అడుగుతున్నారని కేసీఆర్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రభుత్వ రంగ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ను పక్కన పెట్టి ఆస్ట్రేలియాలోని అదానీ గ్రూప్ బొగ్గు గనుల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటామని ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నారని ఆరోపిస్తూ కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. గత కాంగ్రెస్ పాలకుల అసమర్థత వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీసీఎల్ లో 49 శాతం వాటాను విక్రయించాల్సి వచ్చిందని ఆరోపించారు.ఇప్పుడు తమ ఓటమి ఖాయమని గ్రహించిన కాంగ్రెస్ నేతలు కొత్త ప్రచారానికి శ్రీకారం చుట్టారని పేర్కొంటూ గెలిచిన తర్వాత వెళ్లి బీఆర్ఎస్ లో చేరేలా తమను ఎన్నుకోవాలని ప్రజలను కోరుతున్నారు. నాకు ఆ వార్త తెలిసింది. ఎలాగైనా గెలవాలని చూస్తున్నారు అని కేసీఆర్ ఆరోపించారు.తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ స్కూల్ కూడా ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. వారికి ఓటేస్తే డ్రైనేజీలో పడేసినట్లేనని ఎద్దేవా చేశారు. 1956లో తెలంగాణను ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేసింది కాంగ్రెస్ పార్టీయేననీ, దాని ఫలితంగా 50 ఏళ్ల పాటు బాధలు అనుభవించామని ఆయన అన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన ఆత్మహత్యలు, వలసలతో నిండిపోయిందనీ, 1969లో ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన తెలంగాణ ఉద్యమంలో 400 మందిని కాల్చి చంపారని పేర్కొన్నారు.సింగరేణి కార్మికులకు అనేక సౌకర్యాలు కల్పించామన్నారు. పలు సంక్షేమ పథకాలను తీసుకువచ్చామని చెప్పారు. సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను మాఫీ చేయాలని కేంద్రాన్ని కోరుతూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసిందని గుర్తుచేశారు. కానీ ప్రధాని మోడీ ఆ పని చేయడం లేదనీ, పైగా మీరు సింగరేణిని మూసివేస్తున్నారని, ఆస్ట్రేలియాలోని అదానీ (గనుల) నుంచి బొగ్గును దిగుమతి చేసుకుంటామని చెబుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఎస్సీసీఎల్లో 15 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ దేశంలోనే తొలిసారిగా రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చామనీ, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వృద్ధాప్య పింఛన్లను రూ.200 ఉండగా, తాము రూ.1,000కు, ఆ తర్వాత రూ.2000కు పెంచామని చెప్పారు. క్రమంగా రూ.5 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు.రైతులకు రైతుబంధు పెట్టుబడి సాయం అందించి కేసీఆర్ రైతుల సొమ్మును వృథా చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అభ్యర్థులను ఎన్నుకుంటే రైతుబంధును కొనసాగించడమే కాకుండా, దాని కింద ఉన్న మొత్తాన్ని క్రమంగా రూ.16 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. రైతులకు ఇచ్చే 24 గంటల ఉచిత విద్యుత్ వృథా అనీ, కేవలం మూడు గంటలు సరిపోతుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అంటున్నారని ఆయన అన్నారు. తాము అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో పడేస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని గుర్తు చేశారు. ఓటుతో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. అధికారం కోసం భారతీయ జనతా పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీలో అర్రులు చాస్తున్నాయని, అడ్డదారులు తొక్కేందుకు కూడా వెనకట్టడం లేదని మండిపడ్డారు. విజ్ఞులైన తెలంగాణ సమాజం వారి కుట్రలను విజయవంతంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు రాగానే ఎక్కడో లేనిపోని హామీలను తెచ్చి పెడుతున్నారని, అవన్నీ ఉత్త గ్యాస్ అని విమర్శించారు.

## కేసీఆర్ అంతటి అహంకార

# సీఎం చరిత్రలో ఎవ్వరూ లేరు : షర్మిల



తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌పై వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ..సీఎంను ప్రజలు కలవాల్సిన అవసరం ఏముందంటున్న కేటీఆర్ గారు... అసలు మీకు జనం ఓటు వేయాల్సిన అవసరం ఏముంది?. ఓట్లేసి గెలిపించింది ప్రజలకు సేవ చేయడానికా లేక గడీల్లో భోగాలు అనుభవించడానికా? అని ప్రశ్నించారు. నాడు మహానేత వైయస్ఆర్ రచ్చ బండలో ప్రజల ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కరించి ప్రజా ప్రభుత్వానికి చిరునామాగా నిలిస్తే.. క్యాంప్ ఆఫీస్‌లోనే ప్రజా దర్బార్ పెట్టి ప్రతి సమస్యను వింటే.. నేడు కేసీఆర్ చేస్తున్నది నియంత పాలన అని విరుచుకుపడ్డారు.

# ఆత్మబలిదానాలు అపహాస్యం

● బీఆర్ఎస్‌తో తెలంగాణాకు ఒరిగిందేమీ లేదు ● మోడీతో పోరాటం చేసేదే నేనే
● కేసీఆర్ దోచుకున్న ధనాన్ని ప్రజలకు పంచుతాం ● బీజేపీ -బీఆర్ఎస్ - ఎంఐఎం ఒక్కటే
● ఆ మూడు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి ● ఇది దొరలకు... ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధం
● కాంగ్రెస్ ప్రజా విజయభేరి సభలో రాహుల్ గాంధీ



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ కాంగ్రెస్ ప్రజా విజయభేరి సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై దుమ్మెత్తిపోశారు. బీజేపీ - బీఆర్ఎస్ - ఎంఐఎం ఒక్కటే అని.. ఆ మూడు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇది దొరలకు... ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధమన్నారు. తెలంగాణలో దొరల పాలన కొనసాగుతోందన్నారు. తెలంగాణా ఉద్యమ ఆకాంక్షలకు విరుద్ధంగా కేసీఆర్ పాలన ఉందని విమర్శించారు. ప్రజలు కన్న కలలు నెరవేరటంలేదని.. అమరుల ఆశయాలు నెరవేరట్లేదన్నారు. వందలాదిమంది ఆత్మ బలిదానాలతో తెలంగాణా ఏర్పడిందని.. ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్ తెలంగాణా రాష్ట్రాన్నిచ్చిందని చెప్పుకొచ్చారు. ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణా 10 ఏళ్ళ కేసీఆర్ పాలనలో అప్పుల కుప్పగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలు కేవలం హామీలు కావని.. ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి మంత్రిమండలి సమావేశంలోనే వీటిని చట్టాలుగా మారుస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు, రైతులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. మహిళల్లేకుండా సమాజాన్ని ఊహించలేమన్నారు. నేడు రూ.1200/- గా ఉన్న గ్యాస్ సిలెండర్ కాంగ్రెస్ సర్కార్ ఏర్పడగానే రూ.500/- కే సిలెండర్ ఇస్తామన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఫ్రీ అని అన్నారు. వివాహితలకు రూ.2500/-, వృద్ధులకు రూ.4000/- ప్రతినెల పించను అందజేస్తామన్నారు. తెలంగాణాలో రైతు ఆత్మహత్యలను చూడటానికి తాము సిద్ధంగా లేమని అన్నారు. రైతులు భయంగా జీవించటం తాము ఇష్టపడట్లేదని తెలిపారు. ప్రతి రైతుకు ఎకరాకు రూ.15000/-, రైతు కూలీలకు సంవత్సరానిక రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇది గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలే, కాలానుగుణంగా కొంత మొత్తం పెంచామని తెలిపారు. తెలంగాణా కోసం అమరులైన ప్రతి ఒక్కరి కుటుంబాలకు 250 గజాల ఇంటిస్థలాలు ఇవ్వాలనుకుంటున్నామని చెప్పారు. యువ వికాసం కింద, విద్యా భరోసా కింద రూ.5 లక్షల సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. చేయూత కింద వృద్ధులందరికి, వితంతువు, వికలాంగులకు నెలకు 4వేలు అందజేస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు చికిత్స ఖర్చులు చేస్తామన్నారు. ఇవి కేవలం పథకాలు కావని.. మొదటి మంత్రిమండలి లోనే చట్టాలుగా మారుస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడ్డ నాటి నుంచి దొరల తెలంగాణా పోయి ప్రజల తెలంగాణాగా మారనుందని వెల్లడించారు. ప్రజల దగ్గర నుంచి కేసీఆర్ దోచుకున్న ధనాన్ని ప్రజలకు చేరుస్తామని తెలిపారు. మోదీ మిత్రులు కేసీఆర్, ఓవైసీ అని.. మోదీ హయాంలోని ప్రతీ బిల్లుకు కేసీఆర్ మద్దతు తెలిపారు. నేనే నరేంద్ర మోదీతో పోరాడుతా.. నేను నా పోరాటాన్ని ఆపను, మోదీ ఆలోచనా విధానం మారనంత వరకు నేను పోరాడుతూనే ఉంటాను. నాపై అక్రమంగా 24 కేసులు నమోదు చేయించారు. నా పార్లమెంటు సభ్యత్వం రద్దు చేసి, నా అధికారిక నివాసగృహాన్ని వెనక్కు తీసుకున్నారు. కేసీఆర్‌పై కేసులేమైనా పెట్టారా, ఆయన అధికారగృహం తీస్కున్నారా.. నాకు దేశ ప్రజలందరూ కుటుంబీకులే.. దేశంలోని ప్రతీ ఇల్లూ నాదే. కేసీఆర్‌కు సీఎం పదవి అవసరం. కేసీఆర్ కుర్చీ రిమోట్ మోదీ చేతిలో ఉంటుంది. కొన్ని నెలల క్రితం కింద బీజేపీ వారు గాల్లో ఎగిరేవారు. కాంగ్రెస్ 4 నెలల్లోనే బీజేపీ గాలి తీసేసింది. మోదీ మరో మిత్రుడు ఓవైసీ. అస్సాం, గుజరాత్, మహారాష్ట్ర ఇలా ఎక్కడైనా బీజేపీతో కాంగ్రెస్ కలబడితే అక్కడ ఎంఐఎం అడ్డొస్తుంది. ఇక్కడ పోటీ కేవలం కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్యనే, బీఆర్ఎస్‌కు వారి మిత్రులు బీజేపీ, ఎంఐఎంలు తెరవెనుక సహకరిస్తారు. తెలంగాణాలో ఖచ్చితంగా కాంగ్రెస్ సర్కార్ ఏర్పడనుంది. నఫ్రత్‌కి బాజార్ మే మొహబ్బత్ కా దుకాన్ ఖోలెంగే అంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారు

# దమ్ముందా.. రాహుల్

● భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ప్రశ్నల వర్షం
● యువతను రెచ్చగొట్టి... చిచ్చుబెట్టాలని చూస్తున్న రాజకీయ నిరుద్యోగి
● రాహుల్ గాంధీకి బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: యువతను రెచ్చగొట్టి చిచ్చుబెట్టాలని చూస్తున్న రాజకీయ నిరుద్యోగి రాహుల్ గాంధీ అంటూ భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మండిపడ్డారు. దేశంలో గత పదేండ్లలో తెలంగాణ కంటే ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన రాష్ట్రం ఏదైనా వుందా అంటూ ఆయన శనివారం నాడు ఇక్కడ నిలదీశారు.తొమ్మిదిన్నర ఏండ్లలో 2లక్షల 2వేల 735 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి.. ఒక లక్షా 60వేల083 నియామకాలను పూర్తిచేసింది మా ప్రభుత్వం..ఈ లెక్కతప్పని నిరూపించగలవా అని ప్రశ్నించారు.మీరు అధికారం వెలగబెట్టిన పదేండ్ల కాలంలో( 2004-14 ) తెలంగాణలో భర్తీ చేసిన ఉద్యోగాలు ఎన్ని? కేవలం 10వేల 116 మాత్రమే కాదా? ఇదేనా నిరుద్యోగులైన మీ ప్రేమ..?మా ప్రభుత్వం ఏడాదికి సగటున నింపిన సర్కారు కొలువులు 16,850.మీ హయాంలో ( 2004-14) సంవత్సరానికి ఇచ్చింది కేవలం 1012 జాబులు..! ఇదీ మీకూ మాకూ వున్న తేడా..! మీరొచ్చి మాకు సుద్దులు చెబితే ఎట్లా..?జీవితంలో ఎప్పుడైనా ఉద్యమం చేసావా, ఉద్యోగం చేసావా, యువత ఆశలు ఆకాంక్షలు తెలుసా, పోటీ పరీక్షలు రాసినవా, ఇంటర్వ్యూ కు వెళ్లినవా, ఉద్యోగార్థుల ఇబ్బందులు ఏమన్నా అర్థమైతయా నీకు? 95 శాతం ఉద్యోగాలు స్థానిక బిడ్డలకే దక్కేలా కొత్త జోనల్ వ్యవస్థను తీసుకొచ్చిన నిబద్ధత మాది. మా కొలువులు మాకే దక్కాలన్న ఉద్యమస్ఫూర్తిని నిలబెట్టి నియామకాల నినాదాన్ని నిజం చేసిన వాస్తవాన్ని కాదనగలవా..? 1972 లో సుప్రీంకోర్టు ముల్కీ నిబంధలను సమర్థిస్తూ తీర్పునిస్తే..పార్లమెంట్ లో చట్టంచేసి ముల్కీ రూల్స్ ను రద్దుచేసి.. తెలంగాణ స్థానికత హక్కులకు సమాధికట్టింది మీ కాంగ్రెస్ పార్టీ కాదా.ఆరుసూత్రాలు,610 జీవోలు,గిర్ గ్లానీ నివేదకలు తుంగలో తొక్కి హైదరాబాద్ ను ఫ్రీ జోన్ గా మార్చేసి ,నాన్ లోకల్ కోటాలు పెట్టి,తెలంగాణ యువతకు దక్కాల్సిన కొలువులను కొల్లగొట్టి తీరని అన్యాయం చేసిన ద్రోహులు మీరు కాదా.మీ పనికిమాలిన పాలనలో ఉపాధిలేక..ఉద్యోగాల్లేక నిరాశా నిస్పృహలతో తెలంగాణ యువత తుపాకులు చేతబట్టి అడవిబాటపట్టి నక్సలైట్లలో చేరింది నిజమా..? కాదా..?వేలమంది యువకుల్ని పిట్టల్ని కాల్చినట్టు కాల్చి చంపి ,ఎన్కౌంటర్ల పేరుతో నిత్యం నెత్తుటేర్లు పారించిన కర్కశ మైన పాలన మీది.మీ కాలంలో ఏపీపీఎస్సీ అక్రమాలకు అడ్డాగా మారి,అంగట్లో బేరంపెట్టి కొలువులను అమ్ముకోలేదా.ప్రాంతీయ వివక్షతో,ఇంటర్వ్యూల ముసుగులో తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాకుండా చేసింది నిజం.1952లో నాన్ ముల్కీ గోబ్యాక్,ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ అని నినదించిన విద్యార్థులపై తూటాలు పేల్చి,ఏడుగురు తెలంగాణ ముద్దు బిడ్డల్ని చంపిన దుర్మార్గులు,దోషులు మీరు.1969లో జై తెలంగాణ అని నినదించిన 369 మంది యువకిశోరాల గుండెల్లో తుపాకిగుండ్లు దించి పొట్టనపెట్టుకున్న నరహంతకులు మీరు.2004లో తెలంగాణకు ఇచ్చిన మాటతప్పి పదేండ్లు కాలయాపన చేసి వందల మంది యువతీ యువకుల ఆత్మబలిదానాలకు కారణమైన నేరం మీది. సోనియాగాంధీ బలిదేవతని మీ పీసీసీ ప్రెసిడెంటే చెప్పింది అబద్ధమా.కర్ణాటకలో 100 రోజుల్లో రెండున్నర లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామన్న మీ ప్రగల్భాలు ఏమయ్యాయి. 6 నెలల్లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెబ్తవా. వాగ్దానం చేసి యువతను వంచించలేదా.మీరు రాజ్యం ఏలుతున్న రాజస్థాన్‌లో, చత్తీస్ గఢ్ లో,హిమాచల్ ప్రదేశ్ లో ఉద్యోగాల భర్తీహామీని మరిచి నిరుద్యోగులను నిండా ముంచింది నిజం .మీరు ప్రకటించిన పసలేని జాబ్ కేలండర్ ఒక పచ్చి మోసం .ఎన్నికల కోడ్ అమల్లో వుండే 2024 మార్చి,ఏప్రిల్ ,మే నెలల్లో ఉద్యోగ నోటిఫిషన్లు ఎట్లా సాధ్యం. యువతను మభ్యపెట్టి నాలుగు ఓట్లు వేయించుకునే నాటకం తప్ప చిత్తశుద్ధి ఏమైనా కనిపిస్తుందా..? అంటూ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు.

# అన్ని రాజకీయ పార్టీలు బీసీ బిల్లుపై విధాన ప్రకటన చేయాలి

## బీసీ యువజన రాష్ట్ర సమావేశంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్

తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టే అంశంపై విధాన ప్రకటన చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర బీసీ యువజన సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించారు. బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా టెజవాడ ప్రణీత్ నియమించడం జరిగింది. రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదగా నియామక పత్రం తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో కృష్ణయ్య ప్రసంగిస్తూ అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు అన్యాయం చేశాయని విమర్శించారు. ప్రస్తుతం బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు బీసీ బిల్లు పెట్టకపోతే మరెప్పుడూ కాదు బీసీ ముఖ్యమంత్రి ఒకే కానీ, బిజెపి పార్టీ బీసీలకు ముఖ్యమంత్రి ప్రకటించడం బీసీ ఉద్యమంలో ఒక భాగం. ఇంకొక భాగం బీసీలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు సాధించడం. కాంగ్రెస్ పార్టీ ఒక అడుగు ముందుకు వేసి బీసీ కులాల వారి లెక్కలు తీసి, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగాలలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించారు. అలాగే స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచుతామని, క్రిమిలేయర్ తొలగిస్తామని ప్రకటించారు. ఇది బీసీ ఉద్యమంలో మంచి విజయం. కానీ ఏ పార్టీ కూడా బీసీలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వడానికి సిద్ధపడడం లేదు. రాజ్యాధికారం లో వాటా ఇచ్చేవరకు బీసీ ఉద్యమం కొనసాగుతుందని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. బిజెపి పార్టీ బీసీలకు ముఖ్యమంత్రి పదవి ప్రకటించడంలోనే సరిపెట్టరాదు. అది బీసీ ఉద్యమంలో ఒక భాగం. అంతకంటే ముఖ్యమైంది బీసీ బిల్లు పార్లమెంటులో



పెట్టడం బీసీ బిల్లు పార్లమెంటులో పెడితే బీసీలకు చట్ట సభలలో 50% అసెంబ్లీ పార్లమెంటు బీసీలకు రిజర్వు అవుతాయి. ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలు ఎలా కేటాయించారో బీసీల కు కూడా అలాగే కేటాయిస్తారు. అందుకై శాశ్వత పరిష్కారం కోసం బి.సి బిల్లుకై పోరాడదామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ నేతలు నందా గోపాల్, బెజవాడ ప్రణీత్, పృథ్వీ గౌడ్, వి. శివ శంకర్, ఉదయ్ నేత, మార్గాని సుశీల. మోడి రాందేవ్, జయంతి, శివమ్మ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.






# ముగిసిన రాజస్థాన్ ఎన్నికల పోలింగ్



**● 68.24 శాతం వోటింగ్ ● ప్రశాంతంగా సాగిన పోలింగ్ ● చెదురుమదురుగా చోటు చేసుకున్న సంఘటనలు ● మొత్తం 199 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు ● బరిలో 1863 మంది అభ్యర్థులు**

జైపూర్ : రాజస్థాన్‌లో శనివారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. 200 నియోజకవర్గాలకు గాను 199 నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరిగింది. బరిలో 1863 మంది అభ్యర్థులు ఉన్నారు. రాజస్థాన్‌లో ఉదయం కాస్త మందకొడిగా మొదలైన పోలింగ్ మధ్యాహ్నానికి పుంజుకుంది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి 55.63 శాతం వోటింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. సాయంత్రం 5 గంటల సమయానికి 68.24 శాతం వోటింగ్ నమోదైంది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 74.72 శాతం వోటింగ్ నమోదైంది. శనివారం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా జరిగింది. సికర్‌లో పోలింగ్ సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్నాయి. పోలింగ్ కేంద్రానికి వచ్చిన కొందరు వ్యక్తుల మధ్య మాటల గొడవ జరగడంతో రాళ్ల దాడి జరిగిందని, కొంత మందికి డబ్బు పంచారని. ఈ ఘటనలో కొందరిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలియజేశారు. అయితే, ఘర్షణలు జరిగిన స్థలం పోలింగ్ కేంద్రానికి దూరంగా ఉన్నట్లు స్థానిక ఎస్పీ ప్రకటించారు. మరికొన్ని చోట్ల కూడా రాళ్లు రువ్వుకున్న ఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసులు సకాలంలో స్పందించి వాటిని అడ్డుకున్నారు. రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగే అవకాశం కనిపిస్తోంది. తిజార నియోజకవర్గంలో 69.73 శాతం, టోంక్ నియోజకవర్గంలో 56.83 శాతం పోలింగ్ జరిగింది. రాజధాని నగరం జైపూర్‌లో 55.75 శాతం, జైసల్మేర్‌లో 63.48, ఝూలవార్‌లో 60.47 శాతం, హనుమాన్ గఢ్‌లో 61.64 శాతం, జలోర్‌లో 52.23 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుండడంతో పోలింగ్ శాతం రికార్డు స్థాయిలో ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా సాగేందుకు ఎన్నికల కమిషన్ తగినన్ని భద్రత ఏర్పాట్లు చేసింది. 1,02,290 మంది భద్రత సిబ్బందిని మోహరించింది. 69,114 మంది పోలీసు సిబ్బంది, 32,876 మంది రాజస్థాన్ హోమ్‌గార్డులు, ఆర్ఏసీ సిబ్బంది, 700 కంపెనీల సీఏపీఎఫ్ విధుల్లో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్ సింగ్ కూనర్ ఇటీవల కన్ను మూయడంతో కరణ్‌పూర్ నియోజకవర్గంలో పోలింగ్ వాయిదా పడింది. దీనితో 200 అసెంబ్లీ స్థానాలకు గాను 199 స్థానాల్లో పోలింగ్ జరిగింది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి.

## యుద్ధ విమానంలో ప్రయాణించిన ప్రధాని మోడీ

**● బెంగళూరులో హెచ్‌ఏఎల్‌ను సందర్శించిన మోదీ**
**● ట్విన్ సీటర్ తేజస్‌లో ప్రయాణించిన ప్రధాని**



బెంగళూరు : ప్రధాని నరేంద్ర మోడీ స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన తేజస్ యుద్ధ విమానంలో విహరించారు. బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్)ను శనివారం ప్రధాని సందర్శించారు. అక్కడ కొనసాగుతున్న కార్యకలాపాలను, తయారీ యూనిట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ట్విన్ సీటర్ తేజస్‌లో ప్రయాణించారు. దీనికి సంబంధించిన ఫోటోలను ఆయన ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ఈ సందర్భంగా మోడీ స్పందిస్తూ, తేజస్ ప్రయాణాన్ని విజయవంతంగా ముగించానని చెప్పారు. ఇది ఒక గొప్ప అనుభవమని ఆయన అన్నారు. మన స్వదేశీ సామర్థ్యంపై తన నమ్మకం మరింత పెరిగిందని ఆయన చెప్పారు. మన శక్తి సామర్థ్యాల పట్ల గర్వంగా ఉందని, ప్రపంచంలో మనం ఎవరికీ తక్కువ కాదనే విషయాన్ని గర్వంగా చెప్పగలనని మోడీ తెలిపారు.

## తుది దశకు చేరుకున్న ఆదిత్య ఎల్-1 ప్రయాణం

**● ఇస్రో ● ఎల్-1 పాయింట్‌కు చేరుకునేందుకు తుది ఏర్పాట్లు చేస్తున్నామన్న ఇస్రో ఛైర్మన్**
**● సెప్టెంబర్ 2న ఆదిత్య ఎల్1 ప్రయోగం ● సూర్యుడిపై అధ్యయనం చేయనున్న ఆదిత్య**

తిరువనంతపురం : చంద్రయాన్ - 3 తరువాత భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అంత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మరొక మిషన్ ఆదిత్య. సూర్యుడిపై అధ్యయనం చేసేందుకు ఆదిత్య మిషన్‌ను ఇస్రో చేపట్టింది. ఆదిత్య ఎల్-1 ప్రయాణం తుది దశకు చేరుకుందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. జనవరి 7 కల్లా ఆదిత్య వ్యోమనౌక ఎల్-1 పాయింట్‌కు చేరుకునేందుకు కావలసిన ఏర్పాట్లు పూర్తవుతాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం తుది ఏర్పాట్లను చేస్తున్నామని ఆయన తెలిపారు. తిరువనంతపురంలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ సోమనాథ్ ఈ వివరాలు వెల్లడించారు. సెప్టెంబర్ 2న ఆదిత్య ఎల్1ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించారు. 125 రోజుల్లో 15 లక్షల కిలో మీటర్లు ప్రయాణించిన తరువాత సూర్యునికి సమీపంలో ఉన్న ఎల్-1 పాయింట్‌ను చేరుకునే లక్ష్యంతో దీనిని ప్రయోగించారు. ఎల్-1 పాయింట్ నుంచి సూర్యుడి చిత్రాలను తీసి



భూమికి పంపించనున్నది. సూర్యుడిపై లోతుగా అధ్యయనం చేసేందుకు ఇవి ఇస్రోకు ఉపయోగపడనున్నాయి.

## బందీల విడుదల ప్రారంభం



గాజా : ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండు దేశాల మధ్య జరిగిన నాలుగు రోజుల కాల్పుల విరమణ ఒప్పందం శుక్రవారం అమలులోకి వచ్చింది. ఇందులో భాగంగా తమ వద్ద బందీలుగా ఉన్న 240 మంది బందీల్లో 24 మందిని హమాస్ విడిచిపెట్టింది. ప్రతిగా ఇజ్రాయెల్ కూడా 39 మంది పాలస్తీనా ఖైదీలకు స్వేచ్ఛ కల్పించింది. హమాస్ విడుదల చేసిన బందీలు దేశానికి వచ్చినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. వారికి ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు నిర్వహించింది. ఈ నాలుగు రోజుల తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హమాస్ మొత్తం 50 మంది బందీలను విడుదల చేయనుండగా, ఇజ్రాయెల్ 150 మంది పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టనున్నది. ఒప్పందంలో లేకున్నా 10 మంది థాయ్ జాతీయులు, ఒక ఫిలిప్పీన్స్ దేశస్థుడిని హమాస్ విడిచిపెట్టింది. దీనితో మొత్తం 24 మందికి హమాస్ స్వేచ్ఛ ప్రసాదించినట్లు అయింది. కాల్పుల విరమణ ఒప్పందానికి మధ్యవర్తిత్వం వహించిన ఖతర్ బందీల విడుదలను నిర్ధారించింది. రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా బందీల విడుదల సజావుగా సాగింది. హమాస్ చెర నుంచి బందీలు తిరిగి రావడంతో ఇజ్రాయెల్ ప్రజలు వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకున్నారు.

## మోడీ పర్యటనలో భద్రత వైఫల్యం



చండీగఢ్ : ప్రధాని నరేంద్ర మోడీ నిరుడు జనవరి 5న పంజాబ్‌లో జరిపిన పర్యటనలో భద్రత లోపంపై బఠిండా ఎస్పీ గుర్వీందర్ సింగ్ సంఘాను సస్పెండ్ చేశారు. పంజాబ్ హోమ్ మంత్రిత్వశాఖ శనివారం ఈ విషయం వెల్లడించింది. ఫిరోజ్‌పూర్‌లో ఎస్పీ ఆపరేషన్స్ కోసం నియమించిన గుర్వీందర్ సింగ్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరోపణలపై ఈ చర్య తీసుకున్నట్లు తెలిపింది. అసలు ఏమి జరిగింది అంటే... ప్రధాని

**బఠిండా ఎస్పీపై సస్పెన్షన్ వేటు**

మోడీ 2022 జనవరి 5న ఫిరోజ్‌పూర్ నుంచి హుస్సైనివాలా వెళుతుండగా భద్రత లోపం తలెత్తింది. ఉదయం 5 గంటలకు బఠిండా చేరిన ప్రధాని అక్కడి నుంచి హుస్సైనివాలాలోని జాతీయ అమరవీరుల స్మారకం వద్దకు హెలికాప్టర్‌లో వెళ్లవలసి ఉంది. వాతావరణం అనుకూలించకపోవడంతో రోడ్డు మార్గంలో మోడీ ప్రయాణించారు. అమరవీరుల స్మారకానికి 30 కిలో మీటర్ల దూరంలో ఒక ఫ్లై ఓవర్ దగ్గరకు ఆయన కాన్వాయ్ వచ్చేసరికి కొందరు ఆందోళనకారులు రోడ్లను దిగ్బంధం చేశారు. దీనితో ఫ్లై ఓవర్‌పైనే ప్రదాని 15 నుంచి 20 నిమిషాల పాటు ఉండిపోవలసి వచ్చింది. ఆ క్రమంలో ఆయన ముందుగా అనుకున్న కార్యక్రమానికి, ర్యాలీకి హాజరు కాకుండానే పంజాబ్ నుంచి వెనుకకు తిరిగి వచ్చేశారు. 2022 జనవరిలో కాంగ్రెస్ నేత చరణ్‌జిత్ సింగ్ చన్నీ పంజాబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ప్రధాని పర్యటనలో జరిగిన భద్రత వైఫల్యంపై పలువురు రాష్ట్ర అధికారులను సుప్రీం కోర్టు నియామక కమిటీ తప్పు పట్టింది. 22 నెలల అనంతరం దీనిపై పంజాబ్ సర్కార్ చర్య తీసుకుంటూ బఠిండా ఎస్పీని సస్పెండ్ చేసింది.

# సమైక్యవాదుల వారసులను ఓటుతో తరమండి

**● ఇది ప్రచార సభా? లేక విజయ యాత్రా? ● మానుకోట రోడ్ షోలో మంత్రి హరీష్ రావు**

మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్25,మేజర్ న్యూస్ (సూర్య): ఆనాడు దండయాత్రకు వచ్చిన సమైక్యవాదులను తరిమికొట్టింద్రు మీరు.. ఇయ్యాల అదే దండయాత్రకు సమైక్యవాదుల వారసులు మల్లొస్తున్నారని వాళ్ళను మీ ఓటుతో దరిదావుల్లో లేకుండా తరమాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పిలువునిచ్చారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోకు భారీగా కార్యకర్తలు నాయకులు హాజరై ఆట పాటలతో కోలాటాల నడుమ పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఉద్యమ సమయంలో సమైక్య పాలకులు మానుకోటకు వస్తే మీరందరూ అగ్గి రవ్వలై సమైక్య పాలకులపై మండి పడ్డారని గుర్తు చేశారు. మానుకోట సిద్దిపేట కంటే బాగుందని,నాకు మానుకోటకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందన్నారు.ఈ ప్రచార సభకు హాజరైన జనం ను చూస్తేంటే ప్రచార సభ లెక్క లేదని విజయ యాత్ర లెక్క ఉందన్నారు. మానుకోట గడ్డపై సగర్వాంగా గులాబీ జెండా ఎగురబోతుంద న్నారు. శంకర్ నాయక్ మాట కొంచెం కటువుగా ఉంటుంది కానీ మనిషి చాలా మంచోడని మానుకోట అభివృద్ధి చేయాలనే తపనతో సీఎం కేసీఆర్ ను ఒప్పించి మానుకోటలో మెడికల్ కాలేజీ, 300 పడకల ఆసుపత్రి, ఇంజనీరింగ్ కళాశాల, హార్టికల్చర్ యూనివర్సిటీ లను తెచ్చడన్నారు. మహబూబాబాద్ పట్టణాన్ని అందంగా అభివృద్ధి చేశాడ న్నారు.గెలిసినంక ఇంకెన్నో మంచి పనులు చేయబోతుండన్నారు.ఈ మానుకోట గడ్డ కోసమే నా జీవితం అంకితం చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్ అన్నారు.తనను ఆశీర్వదించేందుకు విచ్చేసిన నా మానుకోట అశేష కుటుంబ సభ్యులకు నేను జీవితాంతం రుణపడి ఉంటాన్నారు.నన్ను విజయపథనా నడిపిస్తున్న నా ప్రజలకు ఈ గెలువు అంకితం చేయబోతున్నాని తెలిపారు. కసాయి కాంగ్రెసును, జూట మాటల బిజెపికి ఘోర పరాజయం తప్పదన్నారు. నవంబర్ 30న ఎన్నికలు, డిసెంబర్ 03న ఫలితాలు ఆ తరువాత కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల పరారు.ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, మున్సిపల్ చైర్ పర్సన్ రామ్మోహన్



రెడ్డి,వైస్ చైర్మన్ ఫరీద్, యువ నాయకుడు యాళ్ళ మురళీధర్ రెడ్డి,గాదె రవి, ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు ,పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.



## తిన్నదంతా కక్కిస్తాం : విజయశాంతి

**● ప్రజలను కేసీఆర్ మోసం చేశారు ● బిఆర్ఎస్, బిజెపి దొందు దొందే ● మాజీ ఎంపీ విజయశాంతి ధ్వజం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీని ఓడించాలని, బి.ఆర్.ఎస్ కు పుట్టగతులు లేకుండా చేయాలని తెలంగాణ ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేశారని కాంగ్రెస్ నాయకురాలు , మాజీ ఎంపీ విజయశాంతి ఆరోపించారు. అధికారంలోకి రాగానే దళిత ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పిన కేసీఆర్ ఆ తర్వాత మాట మార్చి ఆయనే సీఎం అయ్యాడని చెప్పారు. శనివారం నిర్మల్ లో నిర్వహించిన ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విజయశాంతి ప్రసంగిస్తూ కేసీఆర్ పై మండిపడ్డారు.డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని ప్రతి ఒక్కరిని మోసం చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. నిర్మల్ లో ఇన్ని రోజులుగా మంత్రి పదవి అనుభవించిన ఇంద్రకరణ్ రెడ్డి చుట్టూ ఉన్న చెరువులను కూడా కబ్జా చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ తిన్న ప్రతి పైసా కక్కిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో శ్రీహరి రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ప్రజలు గెలవాలంటే, చేతి గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ గెలిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు అంశాలను విజయశాంతి ప్రజలకు చెప్పారు. రూ.500 సిలిండర్, రైతు భరోసా పథకాలను వివరించారు.అబద్ధాలు, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ను ఫాంహౌస్కు పంపించాలన్నారు. లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎందుకు అరెస్ట్ చేయలేదో బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని చెప్పారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై, కాంగ్రెస్ అధికారం లోకి రాకుండా అడ్డుకోవడానికి యత్నిస్తున్నాయని ఆరోపించారు. కేసీఆర్ 10 ఏళ్ల దోపిడీ, అరాచకాల పాలన నుంచి బయటపడేలా ఓటర్లు మంచి తీర్పు ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇవ్వకుండా.. సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను కేసీఆర్ కల్పించారని చెప్పారు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కాకుండా చూసుకున్నారని ఆరోపించారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆలయంలో విస్తృత తనిఖీలు

తిరుమల మేజర్‌న్యూస్ : శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుమలకు సోమవారం విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా అలిపిరి నుంచి శ్రీవారి ఆలయం వరకు స్పెషల్ ప్రొటెక్షన్, బాంబ్ స్క్వాడ్, స్థానిక పోలీసుల భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. అందులో భాగంగానే టీటీడీ కార్యనిర్వహణాధికారి ధర్మారెడ్డి, టిటిడి ముఖ్య భద్రతాధికారి తో కలిసి శ్రీవారి ఆలయం, తిరుమల మొదటి, రెండవ ఘాట్ రోడ్ల తనిఖీలు చేపట్టారు.



## శ్రీవారి మెట్ల నడకదారిలో డి.ఎస్.పి మృతి



తిరుమల మేజర్ న్యూస్ : శ్రీనివాస మంగాపురం నుంచి తిరుమలకు నడిచి వెళ్లే శ్రీవారి మెట్టు మార్గంలో ఇంటెలిజెన్స్ డి.ఎస్.పి కృపాకర్ (59) గుండెపోటుతో మృతి చెందారు. వివరాలకు వెళ్తే దేశ ప్రధానమంత్రి మోడీ పర్యటన నిమిత్తం భద్రత చర్యలు చేపట్టేందుకు డిప్యూటేషన్ పై తిరుమలకు విధులు నిమిత్తం హాజరయ్యారు. ఈ క్రమంలో భద్రత పరంగా శనివారం శ్రీవారి మెట్టు మార్గంలో తనిఖీలు లో భాగంగామెట్ల మార్గంలో 1,805 మెట్టు వద్ద గుండెపోటుకు గురైన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు తక్షణం చికిత్స నిమిత్తం తిరుమల అశ్విని వైద్యశాలకు తరలించేలోపే డీఎస్పీ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారణ చేశారు. డి.ఎస్.పి కృపాకర్ స్వస్థలం విజయవాడ సమీపంలోని పోరంకి.ఘటనపై కుటుంబసభ్యులకు సమాచారం తెలియజేశారు.

### కార్తీక మాసంలో ఆచార్య పురుషుల

## తిరునక్షత్రోత్సవాలు

తిరుమల మేజర్ న్యూస్ : పవిత్రమైన కార్తీక మాసం శివకేశవులుకు ఎంతో ప్రీతికరమైనది. ఈ మాసంలో భగవంతుని ఆరాధనతోపాటు దాన ధర్మాలు చేస్తే రెట్టింపు ఫలితం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. అయితే, ఈ మాసంలో పలువురు భక్తాగ్రేసరుల తిరునక్షత్రోత్సవాలు ఉండడం విశేషం.శ్రీతిరుమంగై ఆళ్వార్ సాత్తుమొర జరగనుంది. శ్రీ తిరుమంగై ఆళ్వార్ దక్షిణ భారతదేశంలోని 12 మంది ఆళ్వారులలో చివరివాడు. వీరు శ్రీవైష్ణవ సంప్రదాయంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారిని కీర్తిస్తూ పాసురాలు రచించారు. వీరిని పరకాలయోగి అని కూడా పిలుస్తారు. ఈ నెల 28న శ్రీ తిరుప్పాణాళ్వార్ వర్ష తిరునక్షత్రోత్సవం జరుగనుంది. 12 మంది ఆళ్వారులలో 11వ వాడు శ్రీ తిరుప్పాణాళ్వార్. వీరు అళ్వార్ల పాశురాలను నాలాయిర దివ్య ప్రబంధంగా సంకలనం చేశారు.ఈ నెల 14న శ్రీ తిరుమలనంబి సాత్తుమొర జరిగింది. శ్రీవారి భక్తాగ్రేసరులలో ఒకరైన శ్రీ తిరుమలనంబి శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తీర్థ కైంకర్యం ప్రారంభించారు. వీరు భగవద్రామానుజుల వారికి స్వయాన మేనమామ, గురుతుల్యులు. వీరు రామానుజుల వారికి రామాయణ పఠనం చేశారని పురాణాల ద్వారా తెలుస్తోంది.ఈ నెల 16న శ్రీ మనవాళ మహాముని సాత్తుమొర నిర్వహించారు. శ్రీ మనవాళ మహాముని ఒక హిందూ వేదాంతవేత్త. వీరు 15వ శతాబ్దంలో తమిళంలో శ్రీ వైష్ణవ సంప్రదాయాన్ని ప్రధానంగా ప్రతిపాదించారు. విశిష్టాద్వైత తత్వాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ నెల 19న శ్రీ అత్రి మహర్షి వార్షిక తిరునక్షత్రోత్సవం జరిగింది. సప్తర్షి నక్షత్ర మండలంలో అత్రి ఒకరు. వీరి గౌరవార్థం ఋగ్వేదంలోని ఐదో మండలాన్ని అత్రి మండలం అని పిలుస్తారు. ఈ నెల 22న శ్రీ యాజ్ఞవల్క్యుని జయంతి జరిగింది. శ్రీ యాజ్ఞవల్క్యుడు ప్రాచీన వేద భారతావనిలో ప్రముఖుడు. ఉపనిషత్తుల్లో ముఖ్యంగా కనిపించే శ్రీ యాజ్ఞవల్క్యుడు శతపథ బ్రాహ్మణం (బృహదారణ్యకోపనిషత్తు సహా), యాజ్ఞవల్క్య సంహిత, యాజ్ఞవల్క్య స్మృతి రచించారు.



## పిల్లల మేథస్సు పెంపొందించే ఒక యాగం అబాకస్

**● ఆర్కే అబాకస్ ఛైర్మన్ ఆర్.కే. రెడ్డి ● ఘనంగా జిల్లా స్థాయి అబాకస్ పోటీలు**
**● ఆర్.కే. అబాకస్ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం**



తిరుపతి, మేజర్న్యూస్ : ఆర్.కె.అబాకస్లో శిక్షణ తీసుకునే ప్రతి విద్యార్థి భవిష్యత్ బాధ్యత తమదేనని, విలువలతో కూడిన శిక్షణ, పిల్లల మేథస్సు పెంపొందించే ఒక యాగం అబాకస్ అని ఆర్కే అబాకస్ ఛైర్మన్ ఆర్కేరెడ్డి తెలిపారు. ఆర్.కె.అబాకస్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అబాకస్ పోటీలను నిర్వహించారు. మొదటి రోజు స్థానిక అన్నారావు సర్కిల్ నందు గల ఆర్.కె.అబాకస్ శిక్షణ కేంద్రంలో వివిధ ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం రెండవ రోజు శనివారం యం.ఆర్. పల్లి సర్కిల్లో వున్న ఆర్.కె. అబాకస్ ప్రధాన శిక్షణా కేంద్రంలో విభాగాల వారిగా విజేతలను నిర్ణయించారు. ఫలితాల ఆధారంగా నిర్ణయించిన విజేతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం, సర్టిఫికెట్లను అందజేశారు. స్థానిక యూత్ హాస్టల్ నందు జిల్లా స్థాయి అబాకస్ పోటీలలో ప్రతిభ కనబర్చిన వారికి అట్టహాసంగా విభాగాల వారిగా బహుమతులు, సర్టిఫికెట్లను అందజేసినట్లు ఆర్కే అబాకస్ ఛైర్మన్ ఆర్కేరెడ్డి తెలిపారు. మూడవ విభాగంలో రనీషా, యస్వంత్, జయదీప్, వశీకర్ క్రిష్ణ విజేతలుగా నిలిచారు. నాల్గవ విభాగానికి గాను కుందన్ ప్రతీష్రెడ్డి, కుషాల్ ఎంపికయ్యారు. అదే విదంగా ఐదవ విభాగానికి గాను సాత్విక్ రెడ్డి, సాల్మాన్, హర్షిత్ విజేతలుగా ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులందరికి స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర పుస్తకాలను అతిథుల చేతుల మీదుగా అందించామని, ప్రతి విద్యార్థికి సామాజిక స్పృహ, సమాజ సేవా దృక్పథం ఉండాలని, అలవర్చుకోవాలని, వివిధ పుస్తకాలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్వీ డిఫెన్స్ అకాడమి అధినేత జివి శేషారెడ్డి, శ్రీ భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సుమతిరెడ్డి, విశ్వం గ్రూప్ ఆఫ్ స్కూల్ డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డిలు హాజరై బహుమతులు ప్రదానం చేసి, విద్యార్థులకు తమ విలువైన సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ ఓం ప్రకాష్రెడ్డి, ఎస్వీయూ సైకాలజి ప్రొఫెసర్ హరిక్రిష్ణ, స్వామి వివేకానంద కన్యాకుమారి తెలుగు ప్రాంత సహ ప్రముఖులు మారుతీ మోహన్రెడ్డి, రమేష్, రఫీ, లక్కు ప్రేమానంద రెడ్డి, వినయశ్రీ, సంస్థ డైరెక్టర్ ఆర్కే విమలారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల మేజర్ న్యూస్ : శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఇరువురు ప్రముఖులు శనివారం దర్శించుకున్నారు. స్వామి వారి దర్శించుకున్న వారిలో మధ్యప్రదేశ్ రాష్ట్ర మంత్రి రాజేంద్ర శుక్ల,తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు గణబాబు ఉన్నారు. వీరికి టిటిడి అధికారులు ఆలయం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను చేపట్టారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# రానున్న రెండు నెలల్లో మరో 11 పాలిటెక్నిక్ లకు ఎన్‌బీఏ

రానున్న రెండు నెలల్లో మరో 11 పాలిటెక్నిక్ లకు ఎన్‌బీఏ లభించే అవకాశం ఉందని, ఇందుకు సంబంధించిన పనులు వేగంగా సాగుతున్నాయని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు సాధనలో భాగంగా చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వ పాలిటెక్నిక్ లకు నూతనత్వాన్ని ఆపాదిస్తున్నాయన్నారు. విద్యార్ధులకు ఉపాధి ఏ మేరకు లభిస్తుందన్న దానిని కూడా ఎన్‌బీఏ పరిగణనలోకి తీసుకుంటుదని , ఆక్రమంలో వారికి తక్షణం ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అదనవు అన్ లైన్ కోర్సులు కూడా అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. అయా కళాశాలలోని అన్ని విభాగాలు ఆధునికతను సంతరించుకున్నాయన్నారు. పరిసరాల పరిశుభ్రతతో మొదలు భవనాలకు రంగులు వేయటం, ప్రయోగశాలల ఆధునీకరణ, విద్యార్ధులకు వసతుల మెరుగు, సిబ్బంది రేషనలైజేషన్ ఇలా మార్పులకు ఆస్కారం ఏర్పడిందన్నారు. విద్యార్ధుల వసతి గృహాలు సైతం మెరుగు పరిచామని, ఫలితంగా ఒక కొత్త ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ నడిచేందుకు మార్గం సుగమమైందని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

# బేతంచెర్లలో రెండు రైల్ ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటుకు కృషి



**● టీడీపీ నాయకుల మాటలు..నీటి మీద రాతలు ● డోన్ ఇన్ఛార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి మాటలను సొంత పార్టీ నేతలే నమ్మడం లేదు ● గుడులు, బడులు, రహదారులు, ప్రభుత్వ భవనాలు కట్టడం అభివృద్ధి కాదా? ● రూ.350 కోట్లతో వాటర్ గ్రిడ్ ద్వారా నెలరోజుల్లో ఇంటింటికీ తాగునీరు ● చేసేది చెప్పని, చెప్పింది చేయని పార్టీ టీడీపీ ● బేతంచెర్లలో 4వ గ్రామ సచివాలయ ప్రారంభోత్సవంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**

నంద్యాల, సూర్య బ్యూరో ప్రతినిధి : బేతంచెర్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే రెండు రైల్ ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. రూ.350 కోట్లతో వాటర్ గ్రిడ్ నిర్మాణం పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నెల రోజుల్లో బేతంచెర్లకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేస్తామని పునరుద్ఘాటించారు. బేతంచెర్ల పట్టణంలోని రైల్వే గేటు సమీపంలో రూ.40 లక్షలతో కొత్తగా నిర్మించిన సచివాలయ భవనాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. అందుకు సంబంధించిన పైలాన్ ను స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. పారిశ్రామికవేత్త, సచివాలయ స్థల దాత ఈ.వి సుజాత శర్మకు ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి బుగ్గన కృతజ్ఞతలు తెలిపారు.

చేసేది చెప్పదు..చెప్పింది చేయదు..అదే టీడీపీ నైజం : సచివాలయ ప్రారంభోత్సవం అనంతరం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలుగుదేశం పార్టీ, నాయకుల తీరుపై ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ , ఆ పార్టీ డోన్ ఇన్ఛార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి ఇచ్చే హామీలు నీటిమూటలన్నారు. నిత్యావసరల ధరల పెరుగుదలను వైఎస్ఆర్సీపీ ప్రభుత్వానికి అంటగట్టడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. కోవిడ్-19 సంక్షోభంలో కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమం ప్రవాహంలా కొనసాగిందన్నారు.ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ టీడీపీ నిర్వహిస్తోన్న చంద్రబాబు షూరిటీ-భవిష్యత్ కు గ్యారంటీ' కార్యక్రమం ఓ బూటకం అన్నారు. 2014లో పొదువు మహిళల రుణాలను మాఫీ చేస్తామడం, ఎన్నికలకు ముందు పసువు-కుంకుమ , రైతు రుణమాఫీపై అనేకమార్లు మాట మార్చడమే అందుకు నిదర్శనమన్నారు. చరిత్రలో ఏనాడూ మాట మీద నిలబడని నారా వారా ప్రజల భవిష్యత్ కు గ్యారంటీ? అంటూ మంత్రి ప్రశ్నించారు. హామీలను తగ్గించి, కుదించి, గెలిచిన మరుక్షణమే మాట మార్చే నారా వారా ష్యూరిటీ? అంటూ నిలదీశారు. అమ్మఒడి, చేయూత, చేదోడు, రైతు భరోసా, సామాజిక పెన్షన్ల పెంపు లాంటివెన్నో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రతిబింబిస్తాయన్నారు.

సొంతపార్టీ నేతలే నమ్మని వారి హామీలను ప్రజలు నమ్ముతారా? : డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డు దారులకు ఒక్కొక్కరికి సెంటున్నర చొప్పున 32 వేల కుటుంబాలకు ప్లాట్లు ఇవ్వాలంటే 785 ఎకరాలు అవసరమని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తుందా? వ్యక్తిగతంగా హామీ ఇచ్చిన వారిస్తారో ప్రజలకు స్పష్టతనివ్వాలన్నారు. ఒక్క బేతంచెర్ల పట్టణంలోని ప్రజలకు ఇళ్ల స్థలాలివ్వాలన్న 300 ఎకరాలకు సగటున రూ.300 కోట్లు సుబ్బారెడ్డి ఇస్తారా అని ప్రశ్నించారు. సొంత పార్టీ నేత, మాజీ మంత్రి కే.ఈ ప్రభాకర్ కూడా ధర్మవరం సుబ్బారెడ్డి మాటలను నమ్మే పరిస్థితి లేదన్నారు. 40 ఎకరాలున్న సుబ్బారెడ్డి 785 ఎకరాలు ఎలా ఇస్తావని అడగడంతో పాటు ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చే సుబ్బారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసిన పరిస్థితులను మంత్రి బుగ్గన ప్రస్తావించారు. సొంత పార్టీ నాయకులే నమ్మని టీడీపీ నాయకులని, వారి హామీలను ప్రజలు నమ్మరన్నారు. బీ.పి శేషారెడ్డి పీ.హెచ్.సీ ని సీ.హెచ్.సీగా మరింత అభివృద్ధి చేశామన్నారు. బీసీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల,ఐ.టీ.ఐ, పాలిటెక్నిక్ నిర్మించడం అభివృద్ధి కాదా? చెప్పాలన్నారు. ముఖ్యమంత్రికి డోన్ ప్రజల మీదున్న అభిమానం, నా మీద నమ్మకానికి నిదర్శనమే అభివృద్ధికి విజయానికి కారణమన్నారు. అంతకు ముందు బేతంచర్ల వైసీపీ నాయకులు బాబుల్ రెడ్డి కర్నూలు పట్టణంలోని మోడ్రన్ ఐ హాస్పిటల్ లో కళ్ళకి శస్త్ర చికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆర్థిక శాఖ మంత్రి గల రాజేంద్రనాథ్ స్వయంగా వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మున్సిపల్ ఛైర్మన్ చలం రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఉర్దూ కమిటీ సభ్యులు ముర్తూజావలి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖాజా, ఎంఆర్వో నరేంద్రనాథ్ రెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి ఎక్కడ?

**● ఇచ్చిన వాగ్దానాన్ని కేసీఆర్ నిలబెట్టుకోలేదు ● కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం.. మూడు ఒక్కటే ● ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతికి కృషి చేస్తాం ● మైనార్టీలకు ఇచ్చిన 4శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తాం ● కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా**



పటాన్‌చెరు: నిరుద్యోగులకు రూ.3,016 భృతి ఇస్తామన్న వాగ్దానాన్ని కేసీఆర్ నిలబెట్టుకోలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామన్న ఆయన హామీ ఏమైందని ప్రశ్నించారు. దేశంలో రెండున్నర కోట్ల ఉద్యోగాలు ఇస్తే.. ఒక్క పేపర్ కూడా లీక్ కాలేదని, కానీ తెలంగాణలో మాత్రం పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల నోట్లో కేసీఆర్ మట్టి కొట్టారని విమర్శించారు. పటాన్‌చెరులో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా మాట్లాడారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే.. భారాసకు వేసినట్లేనని అమిత్‌షా విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి 18 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే.. అందులో 12 మంది భారాసలో చేరిపోయారన్నారు. భారాస ప్రభుత్వం మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని చెప్పారు. భాజపా అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని రద్దు చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతికి కృషి చేస్తామని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్నారు. తెలంగాణ ప్రజలకు ఓట్లు అడిగే హక్కు భారాస పార్టీకి లేదని అన్నారు. భాజపా అధికారంలోకి వస్తే.. బీసీని సీఎం చేస్తామని పునరుద్ఘాటించారు. భారాస ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఓటర్లకు అమిత్‌షా పిలుపునిచ్చారు.

మిగులు ఆదాయం ఉన్న ఈ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో దివాలా తీసింది. ఈ పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం అవినీతికి పాల్పడింది. ఉద్యోగాలు భర్తీ చేయలేదు. లక్ష రుణమాఫీ చేయలేదు. నిరుద్యోగ భృతికి యువత నోచుకోలేదు. కేజీ టూ పీజీ ఉచిత విద్య గాలికి వదిలేశారు. ప్రతీ జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి హామీ నెరవేరలేదు. గ్రానైట్ కుంభకోణంలో వందల కోట్ల అవినీతి జరిగింది. సెప్టెంబర్ 17 నిర్వహణపై మాట ఇచ్చి తప్పారు. స్వరాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. తెలంగాణలో పేదలు, రైతులు, విద్యార్థులు నిరాశలో ఉన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని మార్చాలని బలంగా అనుకుంటున్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం.. ఈ మూడు ఒక్కటే. ఎన్నికల ముందు వేర్వేరు కండువాలతో వస్తారు.. ఎన్నికలయ్యాక కలిసిపోతారు. కాంగ్రెస్‌కు ఓటేసినా.. బీఆర్ఎస్, ఎంఐఎంలకు ఓటేసినట్లే. బీజేపీ పాలనలో అవినీతి ఉండదు. గత తొమ్మిదేళ్లలో బీజేపీ నెరవేర్చిన హామీలను చూడండి. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా మతపరమైన రిజర్వేషన్లు అమలు చేస్తున్నాం. బీజేపీ అధికారంలోకి వచ్చాక ముస్లిం రిజర్వేషన్లు తీసేస్తాం. బీసీ నేతను ముఖ్యమంత్రిని చేస్తాం. విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తాం. డబుల్ ఇంజన్ ప్రభుత్వానికి ఒక్క అవకాశం ఇవ్వండి. ఈ ఎన్నికలు తెలంగాణకు చాలా కీలకం. మీ ఓటు మీ ఎమ్మెల్యేను ఎన్నుకోవడం కోసం మాత్రమే కాదు.. భారత దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని గుర్తించాలి అని తెలంగాణ ఓటర్లను అమిత్ షా కోరారు.



# రైతుబంధుకు కాంగ్రెస్ మోకాలడ్డు

**● చివరకు న్యాయమే గెలిచింది ● రెండు రోజులు సెలవు, వారు ఉదయం కల్లా రైతుబంధు డబ్బులు జమ ● కుట్రలు చేసిన వాళ్లకు శాస్తి తగిలింది ● కాంగ్రెస్ కు గట్టిగా బుద్ధి చెప్పండి ● ప్రజాస్వామ్యాన్ని రక్షించండి ● రాష్ట్ర మంత్రి హరీష్ రావు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రైతుబంధు విషయంలో న్యాయమే గెలిచిందని రాష్ట్ర ఆర్థిక ,ఆరోగ్య ,వైద్య శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అని మండిపడ్డారు. శనివారం ఆయన పాలకుర్తి తో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలు మరియు రోడ్ షోలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల పక్షమని స్పష్టం చేశారు. అయితే అవసరానికి డబ్బులు రాకుండా, రైతుబంధు పడకుండా కాంగ్రెస్ వాళ్లు చివరి వరకు ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. అయినా ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అంతా మంచి జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ కాళ్లల్ల కట్టెబెట్టినా రైతుబంధుకు లైన్ క్లియర్ ధర్మమే గెలిచింది అనడానికి నిదర్శనమని మంత్రి హరీశ్రావు వివరించారు.కాంగ్రెసోళ్లు ఈ దఫా రైతుబంధు వెయ్యొద్దని లొల్లివెట్టింద్రని, అంతటితో ఆగక రైతుబంధు వేయకుండా తెలంగాణ ప్రభుత్వాన్ని అడ్డుకోవాని ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసింద్రని మంత్రి హరీశ్రావు విమర్శించారు. అంతేగాక కాంగ్రెస్ నేతలు రైతుబంధు దండుగ అన్నరని మంత్రి చెప్పారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇంకో అడుగు ముందుకేసి సీఎం కేసీఆర్ రైతుబంధు పేరుతో రైతులకు బిచ్చమేస్తున్నడని మాట్లాడిండని, రైతులను అవమానించిండని మంత్రి హరీశ్రావు గుర్తుచేశారు.రైతుబంధును అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా ఇయ్యాల ఎన్నికల సంఘం నుంచి రైతులకు శుభవార్త వచ్చిందని ఆయన తెలిపారు. రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు వేసుకోవచ్చని ఎన్నికల కమిషన్ చెప్పిందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసినా దేవుడు మన పక్షాన ఉన్నాడని, ధర్మమే గెలిచిందని వ్యాఖ్యానించారు.ఇయ్యాల రెండో శనివారం, రేవు ఆదివారం కాబట్టి బ్యాంకులకు సెలవు ఉన్నదని, సోమవారం పొద్దున చాయితాగే టైమ్కల్లా రైతుబంధు నిధులు పడగానే మీ సెల్ ఫోన్లు టింగ్ టింగ్ మని మోగుతాయని మంత్రి హరీశ్రావు చెప్పారు. ఇప్పుడు అర్థమైంది కదా కాంగ్రెస్ రైతు వ్యతిరేక పాలన చేస్తదని అంటూ గుర్తు చేశారు. తాము మొదటి నుంచి చెబుతూనే ఉన్నామని, పార్టీ ఇచ్చే హామీలన్నీ శుద్ధ అబద్ధమని వ్యాఖ్యానించారు. ఇలాంటి పార్టీ తెలంగాణలో ఉండటం మన దౌర్భాగ్యం అని చెప్పారు. ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను మంత్రి హరీష్ రావు కోరారు. 24 గంటల కరెంటు పై కూడా అబద్ధాలు చెబుతున్నారని, కర్ణాటకలో ఇచ్చిన హామీలేకే దిక్కు లేదని, ఇంకా తెలంగాణలో ఏమి వెలగబెడతారని సూటిగా ప్రశ్నించారు. దొడ్డి దారిన శుష్క వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి అయినా సరే అధికారంలోకి రావడమే ఆ పార్టీ లక్ష్యంగా కనిపిస్తుందని మండిపడ్డారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న జలగం

**● ఆలోచించండి ...ఆశీర్వదించండి ● చందాలు దందాలు చేసే నాయకులు కావాలా....? ● అరాచకాలు సృష్టించే నాయకులు కావాలా.....? ● భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నదే నా నినాదం ● ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం**



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్) : కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి సింహం గుర్తుపై పోటీ చేస్తున్న జలగం వెంకటరావు కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం లోని సింగరేణి ప్రాంతం, గౌతంపూర్,రుద్రంపూర్,దన్ బాద్ తండా, దన్ బాద్, 4- ఇంక్లైన్, 3- ఇంక్లైన్ లో, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని : 6,7,8,9,10,11,12,31 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా రుద్రంపూర్ లోని అమరవీరుల స్తూపానికి పూలమాలవేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయా గ్రామాల ప్రజలు పూల వర్షం కురిపిస్తూ మంగళ హారతులతో స్వాగతాలు పలుకుతూ వేలాది మంది కార్యకర్తలు ర్యాలీగా ప్రచారంలో పాల్గొన్నారు. తన గెలుపు కోసం కృషి చేసేందుకు పలు పార్టీల నుండి వచ్చిన ముఖ్య నాయుకులకు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి జలగం వెంకటరావు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు 2009 నుంచి2014 వరకు పరిపాలించిన ఎమ్మెల్యేల పాలన చూశారు. 2018 నుంచి 2023 వరకు పరిపాలించిన ఎమ్మెల్యేను చూశారు కానీ 2014 నుంచి 2018 వరకు కేవలం నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎవ్వరు చేయలేని అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేసి ప్రజలకు స్పష్టంగా కనపడేలా చేశానన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు బాగా చైతన్యవంతులు ఎవరి పాలన ఎలా ఉందో వారికి బాగా తెలుసని ఈనెల 30న జరిగే ఎన్నికలలో మంచి నిర్ణయం తీసుకుంటారని ఎవరు గెలిస్తే అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచించుకోవాలని తెలిపారు. జలగం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల ఎలా ఉన్నాయో ప్రజలకు కళ్ళకు స్పష్టంగా కనబడ్డాయని కానీ ఇప్పుడు ఎలా ఉందో ప్రజలకు బాగా తెలుసని, ఇక కొంతమంది నాయకులు గెలిస్తే చందాలు దందాలు మళ్లీ మొదలై వీధి వ్యాపారాల దగ్గర నుంచి కార్పొరేట్ స్థాయి వ్యాపారల వరకు కూడా ఈ చందాలు దందాలుఉంటాయి.అదే జలగం వెంకట్రావు గెలిస్తే ఇలాంటివి ఏమీ నడవని కొంతమంది కట్టగట్టుకుని తనపై ఇష్టం వచ్చిన రీతిలో దుష్ప్రచారాలు చేస్తున్నారని అయినా ఇలాంటి దుష్ప్రచారాలు చేసేవారికి వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. జలగం వెంకట్రావు అనే వ్యక్తి వ్యక్తిగత విమర్శలు ఎప్పుడూ చెయ్యరు చెయ్యలేదు. జలగం వెంకటరావు నినాదం ఒక్కటే అభివృద్ధి భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నదే తన తపన అభివృద్ధి అంటే సిసి రోడ్లు డ్రైనేజీలు వేసుకుంటే సరిపోదని ఉపాధి ఉద్యోగాలు కల్పించుకోవాలని ఉద్యోగాలకు బయట దేశాలు రాష్ట్రాలు వెళ్లకుండా కొత్తగూడెం లోనే ఎంతోమంది ఉద్యోగులు వచ్చి పనిచేసేలా అభివృద్ధి చేసుకోవాలని జలగం వెంకట్రావు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఊకంటి గోపాలరావు. మాజీ ఎంపీపీ కేస్లీ. సోప్పురి క్రాంతి. ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు పెద్దపీట



ఎన్టీఆర్ జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : వైద్యం, విద్య, పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రం భవనాన్ని వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి కృష్ణబాబు తో కలిసి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం ఉదయం ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో కల్పించిన వసతులను, వైద్య ఆరోగ్య సేవలను, ఉచితంగా అందజేసే మందులను పరిశీలించారు. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పేదవర్గాలు, కార్మికులు, కష్టజీవులు ఎక్కువగా నివసించే కొండపల్లి ప్రాంతంలో రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు నిర్మించినట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్న ఎం.టి కృష్ణబాబు గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి, కందులపాడు నుంచి నాగులూరు వరకు బీటీ రహదారి విస్తరణకు నిధులు మంజూరు చేశారన్నారు. వైద్యఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు : ఇది పేదల ప్రభుత్వం అన్నారు. సీఎం జగనన్న నాయకత్వంలో వైద్యఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. వైఎస్సార్ అర్బన్ ఆరోగ్యకేంద్రాలతో ప్రతి ఇంటికీ కిలోమీటరున్నర దూరంలో వైద్యంతోపాటు, స్పెషాలిటీ వైద్యసేవలు, గర్భిణులకు ప్రత్యేక వైద్యసేవలు, ఇన్‌పేషెంట్ విభాగమూ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల ఆరోగ్యం గురించి ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టినట్లు వెల్లడించారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా కార్పోరేట్ వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు.

## తెర ముందు తమ్ముడు.. తెర వెనక జగన్



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : తెర ముందు తమ్ముడు, తెర వెనుక అన్న అన్నట్లుగా రాష్ట్రంలో ఇసుక దోపిడీకి జగన్ తెర లేపారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేషీ ఆధ్వర్యంలో జరిగే ఇసుక కుంభకోణంలో తెర ముందు ముఖ్యమంత్రి సోదరుడు అనిల్ ఉంటే, తెర వెనుక ఉంది జగన్మోహన్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఈ నాలుగున్నరేళ్లలో సాగిన ఇసుక దోపిడీ ఒక ఎత్తతే వచ్చే ఆరు నెలలు సాగే దోపిడీ మరో ఎత్తన్నారు. టెండర్ డాక్యుమెంట్‌లో ఏముందో కూడా తెలుసుకోవటానికి వీలులేకుండా చేశారన్నారు. టెండర్ డాక్యుమెంట్‌లో ఏముందో తెలుసుకోవాలంటే దేశంలో ఎక్కడా లేని విధంగా 29.5 లక్షల రూపాయల ధర నిర్ణయించడం దోపిడీ కాక మరేంటని ప్రశ్నించారు. దోపిడీ కోసమే వెంకట్‌రెడ్డిని ఏపీఎండీసీ ఎండీగా తీసుకొచ్చారన్నారు. మార్చి నెలలోనే హరిత ట్రిబ్యునల్ ఇసుక తవ్వకాలు నిషేధించినా ఆదేశాలను బేఖాతరు చేశారన్నారు. నిబంధనలు అన్నీ ఉల్లంఘించి ఇసుక దోపిడీ చేస్తూ చంద్రబాబుపై ఎదురు కేసు పెట్టటం సిగ్గనిపించట్లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక అక్రమాలు, బిల్లుల చెల్లింపులపై తమ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారన్నారు. ఇసుక తవ్వకాలపై దొంగ వే బిల్స్ విషయంలో కలెక్టర్ల నుంచి అధికారులంతా బలికావాల్సిందే అని నక్కా ఆనంద్ బాబు పేర్కొన్నారు.

## హింస లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలి

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : రోజు రోజుకూ సమాజం లో మహిళలు, బాలికలపై పెరుగుతున్న దాడులు, హింసపై ప్రతి ఒక్కరిలోనూ అవగాహనను కల్పింకడం ద్వారా వారు బయటకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి రిపోర్ట్ చేసేవిదంగా మహిళలు, బాలికలను చైతన్య పరచవలిసిన అవసరం మహిళా సంఘాలు, ప్రభుత్వం పై ఉందని అక్రమ రవాణా భాదిత మహిళల ఫోరం విముక్తి రాష్ట్ర అధ్యక్షురాలు ఏం.అపూర్వ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినం సందర్భంగా స్థానిక రాజరాజేశ్వరి పేట లో విముక్తి మరియు హెల్ప్ సంస్థలు సంయుక్తంగా భాదిత మహిళలు తో అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అపూర్వ మాట్లాడుతూ కాలం ఎంత మారుతున్నా స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు కొనసాగుతునే ఉన్నాయి. ముఖ్యంగా అక్రమ రవాణా మరియు వ్యాపార లైంగిక దోపిడీ కి గురైన మహిళపై హింస అనేది చాలా దారుణంగా జరుగుతూ ఉందని అన్నారు. మహిళలపై హింస అనేది మానవ హక్కుల ఉల్లంఘన క్రిందకే వస్తుంది అని అంటూ ఇది చట్టాల లో మహిళల పట్ల ఉన్న వివక్షకు ఉదాహరణ అని అన్నారు. విముక్తి రాష్ట్ర కార్యదర్శి పుష్పవతి మాట్లాడుతూ మహిళలపై హింస అనేది ప్రపంచ మహమ్మారిగా కొనసాగుతోందని, దీనికి నివారణ చర్యలు వెంటనే ప్రభుత్వాలు తీసుకోవలిసి ఉందని అన్నారు. అలాగే హింస లేని ప్రపంచాన్ని సృష్టించడం కూడా అంతే అవసరం.

## జెండర్ అసమానతలకు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలు



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వారు జెండర్ అసమానత్వ సమస్యలు ఎదుర్కోవడం కొరకు నిర్మాణాత్మకమైన వ్యూహాలను అమలు చేయడం కొరకు స్వయం సహాయక సంఘాలు, ఇతర ప్రభుత్వ విభాగాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు /పౌర సమాజ సంస్థలు (సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్) అనుసంధానంతో ఈ నెల 25 నుండి డిశంబర్ 22 వరకూ అన్ని రాష్ట్రాలలో జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం నిర్వహించాలని సూచించారని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ సిఇఓ ఏఎండి ఇంతియాజ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఢిల్లీ లో గౌరవ కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి, ఫగ్గన్ సింగ్ కులస్తే లు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. విజయవాడ లోని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ రాష్ట్ర కార్యాలయంలో శనివారం జెండర్ కాంపియన్ పోస్టర్ ను ఇంతియాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించే ప్రచార ఇతివృత్తము భయం, వివక్ష హింస లేకుండా గౌరవప్రదమైన జీవితానికి నిర్మాణాత్మక అడ్డంకులను పరిష్కరించడం ద్వారా, జెండర్ యొక్క అసమానతలను పరిష్కరించడం ద్వారా మహిళలు జెండర్-వైవిధ్య వ్యక్తుల యొక్క హక్కులను కాపాడటం, సంస్థలను ముందుకు తీసుకువెళ్లడం. రాష్ట్రంలో జెండర్ అసమానత్వ సమస్యలపై ప్రచారం కొరకు రాష్ట్రం లోని రూరల్ లైవ్ లీ హుడ్ మిషన్ లలో వివిధ ప్రభుత్వ విభాగాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు / సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ లతో ఒక రాష్ట్ర స్థాయి కోర్ కమిటీ ఏర్పాటు చేసుకుని వారితో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహించి, ప్రణాళిక రూపొందించి అన్ని డిపార్ట్ మెంట్ ల ద్వారా జెండర్ ఆధారిత వివక్ష మీద ప్రచారం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.




# రసవత్తరంగా ఓరుగల్లు పోరు




## తూర్పు వరంగల్‌ని కాపు కాసేదెవ్వరు?




నియోజకవర్గాల పునర్విభజన తరువాత వరంగల్‌కు బదులు వరంగల్ తూర్పు నియోజకవర్గంగా 2009లో ఏర్పడింది. తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ ప్రచారబరిలో ఉన్నారు. ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చినందుకే తూర్పు నియోజకవర్గాన్ని రూ. 4100 కోట్లతో గొప్పగా అభివృద్ధి చేశానన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో తనకు ప్రజా సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. వరంగల్‌లో ఇన్నర్ రింగ్‌రోడ్డు తీసుకొచ్చామని, రాబోయే రోజుల్లో రింగ్‌రోడ్డు చుట్టూ కంపెనీలు నెలకొల్పేలా తాము ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని, దీంతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. అన్ని వర్గాల వారు తనకు సంపూర్ణ మద్దతు పలికినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

బీజేపీ తరపున మంత్రి ఎర్రబెల్లి సోదరుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు బరిలో దిగారు. ప్రదీప్ రావు వ్యక్తిగతంగా కూడా చాలా సౌమ్యుడు అని, అవినీతికి దూరంగా.. వివాద రహితుడిగా పేరుంది. రంగల్ తూర్పులో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమాలో ఉన్నారాయన. తన ఏకైక లక్ష్యం ప్రజల కష్టాలు తీర్చటం, నియోజకవర్గాన్ని అభివద్ధి చేయడమేన న్నారు. ఇన్ని ఏండ్లుగా నియోజకవర్గ ప్రజలు తనపై చూపిస్తున్న అభిమానానికి, ప్రేమకు రుణపడి ఉంటానని చెప్పారు. బిజెపి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ పాలనపట్ల ప్రజలు ఆకర్శితులవుతున్నారన్నారు. ఈ ఎన్నికల్లో సమిష్టిగా అందరం కలిసి తూర్పు నియోజకవర్గంలో కాషాయజెండా ఎగురవేద్దామని, తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోదామని పిలుపునిచ్చారు. కాగా వరంగల్ తూర్పులో ఎర్రబెల్లి ప్రదీప్ రావు తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తు . జనసైనికులంతా ఏకపక్షంగా భారతీయ జనతా పార్టీ గెలుపొందడానికి కృషి చేయాలని జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రచారం కొంత కలసివచ్చేలా ఉంది.తెలంగాణ రాష్ట్రంలో ఫైర్ బ్రాండ్ గా గుర్తింపు ఉన్న లీడర్ కొండా సురేఖ కాంగ్రెస్ తరపున బరిలో ఉన్నారు. ఆమె ఏమి మాట్లాడినా, ఎవరిపైనైనా ధిక్కార స్వరం వినిపించినా రాష్ట్రంలో సంచలనంగానే ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలలో చారిత్రక నగరమైన వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగిన కొండా సురేఖ ప్రత్యర్థి పార్టీలకు చెమటలు పట్టిస్తున్నారు. ప్రచారంలో దూసుకుపోతున్న కొండాసురేఖ ఓటర్ల మద్దతు తనకు దక్కేలా ప్రయత్నాలు సాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థిగా ప్రతి ఒక్కరిని ఓటు అడగడం తన కర్తవ్యమని, ప్రత్యర్థి పార్టీల నాయకులు ఎదురుపడినా కచ్చితంగా తనకి ఓటేయమని అడిగి తీరుతానని కొండ సురేఖ చెప్తున్నారు. ఒకవైపు ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడాతనకు ఓటేసి గెలిపించమని అడుగుతూనే కొండా సురేఖ, మరోవైపు భారీగా చేరికలపై దృష్టి సారించారు.



## పాలకుర్తి పాలన అందేది ఎవరికి?




2009 నియోజకవర్గాల పునర్విభజనలో చెన్నూరు నియోజకవర్గం రద్దుచేశారు. అదే స్థానంలో పాలకుర్తి నియోజకవర్గం ఏర్పాటు చేశారు. పాలకుర్తి నియోజకవర్గం ఏర్పాటు చేసినప్పటి నుంచి ఎర్రబెల్లి దయాకర్‌రావు విజయం సాధిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు మరోసారి తనను ఆశీర్వదించాలని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పెద్దెత్తున ప్రచారం చేస్తున్నారు.తన తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయమని కొందరు సర్వేల పేరుతో ప్రజల ను తప్పుదోవ పట్టిస్తున్నారని, వాటిని నమ్మొద్దని సూచించారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ ది అన్నారు. .తెలంగాణ రాష్ట్ర అభివవృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ఇచ్చిన హామీలతో పాటు చెప్పనివి కూడా చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ఆ పార్టీకి ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవన్నారు. సాగుకు మూడు గంటల కరెంట్ చాలన్న ఆ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు.



బీజేపీ అభ్యర్థిగా లేగ రామ్మోహన్ రెడ్డి పోటీలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో బీజేపీకి జనసేన పూర్తి మద్దతు ప్రకటించ దంతో పాటు. లేగ రామ్మోహన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా జనసైనికులు పనిచేయాలని పవన్‌ఆదేశాలను పాటించే అవకాశం ఉంది. 9 సంవత్సరాల కాలంలో తెలంగాణలో అవినీతి ,అక్రమాలు ఎక్కువయ్యాయని, నిరుద్యోగులను అన్యాయం చేస్తూ దళితులను ,అణగారిన వర్గాలను ద్రోహం చేస్తూ నట్టేట ముంచుతున్నాయని టిఆర్ఎస్ పార్టీకి బొంద పెట్టాలని లేగా రామ్మోహన్ రెడ్డి అన్నారు .పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్ రావు చేసింది ఏమీ లేదని ,ఎక్కడి గొంగడి అక్కడే ఉందని, తండాలను అభివృద్ధి చేశానని చెప్పుకుంటున్న ఎర్రబెల్లి ఎక్కడ ఈ తండాలను అభివృద్ధి చేశాడో చూపించాలని ఎర్రబెల్లి పై వీరుచుకుపడ్డారు.

పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించేందుకు కాంగ్రెస్ పక్కా ప్లాన్‌తో ముందుకు సాగుతోంది . ఎన్ఆర్ఐ ఝాన్సీ రెడ్డి పౌరసత్వం విషయంలో సమస్య కారణంగా ఆమెకు బదులుగా ఝాన్సీ కోడలు యశస్వినీ రెడ్డి కి సీటు దక్కింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినీ రెడ్డి గెలిపిస్తే ఆమె మళ్ళీ అమెరికా వెళ్లిపోతారన్న ప్రచారం పెద్దమైనస్ కానుంది. అయితే ఝాన్సీరెడ్డికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతోపాటు మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి సహకారం కూడా ఉంది. మంత్రి ఎర్రబెల్లికి సైతం జనం నుంచి వ్యతిరేక ఉండడంతో నియోజకవర్గానికే పరిమితం అవుతుండటం విశేషం. కాంగ్రెస్ చేపట్టనున్న పథకాలతో ఝాన్సీ జనంలో దూసుకుపోతున్నారు.

## డోర్నకల్ ప్రజలు గెలిపించేదెవరిని?





2014 ఎన్నికల సమయంలో పోటీ పడిన రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్ ఇద్దరూ ప్రస్తుతం టీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నారు.

బీఆర్ఎస్ నుంచి బరిలో ఉన్న రెడ్యా నాయక్ ఏడోసారి అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఈసారి గెలిస్తే ఆయన హోదా పెరుగుతుందని పరోక్షంగా మంత్రి పదవిపై హింటిచ్చారు. రెడ్యా నాయక్ తనతో కొట్లాడి ప్రతి తండాకు బీటీ రోడ్లు వేయించుకున్నారని, తండాల్లోని ప్రతి వీధిలో సీసీ రోడ్లు వచ్చాయని చెప్పారు. ఆయన సీనియర్ నాయకుడని, మంచి తెలివితేటలున్న వ్యక్తి అని, తనకు సలహాలు ఇచ్చే నాయకుడని చెప్పారు. ఆయన్ను గెలిపిస్తే మీ నియోజకవర్గంలో పనులన్నీ చేయించే బాధ్యత నాది అని ఈ మధ్య ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ ఇచ్చిన హామీ రెడ్యానాయక్‌లో విజయవిశ్వాసం పెంచింది.

డోర్నకల్ నియోజకవర్గం నుంచి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా భూక్య సంగీత పేరు ఖరారు చేశారు. సంగీత నర్సింహులపేట జెడ్పిటిసిగా బీఆర్ ఎస్ పార్టీ నుండి ఎన్నికయ్యారు. గిరిజన మహిళా నేతగా తనను ఎదగనివ్వడం లేదని, డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారని, జడ్పీటీసీగా ఉండి తనను నమ్ముకున్న క్యాడర్‌కు పని చేయలేక పోయానని తన అంతరంగికుల వద్ద వాపోయిన ఆమె బీఆర్ ఎస్ పార్టీ నుండి ఇటీవల బిజెపి లోకి చేరి ఏకంగా రెడ్యానాయక్ ఓగమే లక్ష్యంగా టిక్కెట్ అందుకున్నారు. డోర్నకల్ నియోజకవర్గ స్థాయిలోను ఏపార్టీ వారిని గెలిపించాలన్నా గిరిజనుల ఓట్లు కీలకం. నర్సింహులపేట ఉమ్మడి మండలం నుండి 2009లో పది వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన అనుభవం, ప్రస్తుతం నర్సింహులపేట మండల జడ్పీటీసీగా కొనసాగుతున్న నేపథ్యంలో ఆమె గెలుపుపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని తెలుస్తోంది. సామాజిక సమీకరణాలు, గిరిజన సామాజిక వర్గం కలిసి వస్తే రెడ్యా కోటలో కమలం వికసించి గురువును మించిన శిష్యురాలు అవుతుందో లేక కమలం వికటించి ఇంటికే పరిమితం అవుతుందో వేచి చూడాల్సిందే అని నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.౦౦

డోర్నకల్‌లో కాంగ్రెస్ నుంచి గత ఎన్నికల్లో ఓటమిపాలైన డాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్‌నే తిరిగి ఆ పార్టీ బరిలో నిలిపింది. కాంగ్రెస్ మేనిఫేస్తో పాటు తను ఇన్నాళ్లు వద్యుడిగా అందించిన సేవలు, కాంగ్రెస్ కార్యక్రతల బలం తనని గెలిపిస్తుందని నమ్ముతున్నారు. రామచంద్ర నాయక్

## భూపాలపల్లి భూపాలకుడెవరు?




2009లో నియోజకవర్గ పునర్ విభజనలో శాయంపేట నియోజకవర్గం రద్దై భూపాలపల్లి నియోజకవర్గం నూతనంగా ఏర్పడింది. గండ్ర వెంకటరమణారెడ్డి భారత్ రాష్ట్ర సమితి పార్టీ తరపున భూపాలపల్లి శాసన సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ముఖ్యమంత్రి కేసీఆర్ టికెట్ల జాబితాను ప్రకటించడానికి కొన్ని నెలల ముందే.. భూపాలపల్లి నుంచి గండ్రను అభ్యర్థిగా నిలబెడతామని కేటీఆర్ అనౌన్స్ చేశారు. నాటి నుంచే గండ్ర తన వర్కవుట్‌ను ప్రారంభించారు. మండలాలు, గ్రామాల వారీగా రాజకీయ సమీకరణాలను చక్కదిద్దుకుంటూ వస్తున్నారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు. సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితులుగా పేరొందిన మధుసూదనాచారి కుమారుడు ఇలా రెబల్‌గా వ్యవహరిస్తుండం కొంంతత మింగుడు పడని విషయం.. కాంగ్రెస్ మళ్లీ బలోపేతం అవుతున్న ప్రస్తుత తరుణంలో ఇది ఇబ్బందికర పరిణామమే.బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి ప్రచారం హోరెత్తిస్తున్నారు. ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఆమె నియోజకవర్గ మంతా విస్తృతంగా పర్యటిస్తూ... మీ ఆడబిడ్డగా మీ ఇంటి ముందుకు వచ్చాను ఆశీర్వదించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి చేయడం జరుగుతుందని భూపాలపల్లిలో మహిళా అభ్యర్థిగా బరిలో ఉన్న తనను గెలిపిస్తే అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామి లు ఇస్తున్నారు.భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ప్రచారంలో దూసుకు పోతున్నారు. ధన బలం, ప్రజాబలం మధ్య భూపాలపల్లిలో ఎన్నిక జరుగుతుందని గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఓట్లు కొనడానికి వస్తున్నారు.. ఐదు వేలిచ్చినా, పది వేలిచ్చినా తీసుకోండి.. అది సొమ్మే.. నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి.. 24 గంటలు అందుబాటులో ఉండి సేవకుడిగా పని చేస్తానని జీఎస్సార్ పేర్కొన్నారు.



## స్టేషన్ ఘనాపూర్ మాస్టర్ ఎవరో?




సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యను కాదని.. సీనియర్ నేత కడియం శ్రీహరికి టికెట్ కేటాయించారు సీఎం కేసీఆర్ . ఇక బీజేపీ నుంచి డాక్టర్ గుండె విజయ రామారావు , కాంగ్రెస్త రఫున సింగాపురం ఇందిరా బరిలో దిగుతున్నారు. రాజకీయ జన్మనిచ్చిన ఈ నియోజకవర్గ ప్రజలు గత 30ఏండ్లుగా నన్ను ఆశీర్వదిస్తూ ఉమ్మడి రాష్ట్రంలోనే నా కంటూ ఓ గుర్తింపునిచ్చారు. ఎన్ని జన్మలెత్తినా, ఎంత అభివృద్ధి చేసినా ఈ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేను. ప్రజలు నాకు రాజకీయ జన్మనిస్తే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు నా పరిధిలో చేతనైన కృషి చేశా. నిజాయితీగా పనిచేశా. ఏ ఒక్కరినీ నేను మోసం చేయలేదు. రోజూ ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నా. ముఖ్యమంత్రి కేసీఆర్ నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారు. ఇందుకు సీఎం కేసీఆర్‌కు తలవంచి నమస్కరిస్తున్నా. కేసీఆర్ ఆశీర్వదించారు, నియోజకవర్గ ప్రజలు కూడా ఆశీర్వదించి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పాటుపడుతా. తెలంగాణలో ఏ పార్టీ చేయని విధంగా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. కచ్చితంగా మూడోసారి కేసీఆరే సీఎం అవుతారు' అని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చెప్పారు.



మాజీ మంత్రి.అతను ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. విజయ రామారావు ఇక్కడ నుంచి బరిలో ఉన్నారు. స్టేషన్ ఘన్‌పూర్లో బీజేపీకి చెప్పుకోదగ్గ బలం లేదు. ఇటీవల కాలంలో కమలం పార్టీ గ్రాఫ్ కాస్త మెరుగైనట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున బీజేపీవైపు ఆకర్షితులవుతున్నారు. అయినా.. కాషాయం పార్టీ మూడో స్థానానికే పరిమితమవుతుందనే ప్రచారం ఉంది. ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి కూడా అయ్యారువి జయరామారావు. మరి స్టేషన్ ఘన్ పూర్ ఓటర్లు విజయరామారావుకు మరో అవకాశం ఇస్తారా? అన్నది చూడాల్సి ఉంది. వామపక్ష పార్టీలకు చెప్పుకోదగ్గ ఓట్లు ఉన్నప్పటికీ.. పోటీ నామ మాత్రమే అంటున్నారు గత ఎన్నికల్లో సింగపురం ఇందిర పోటీ చేసినా..కాంగ్రెస్‌పరిస్థితిలో పెద్దగా మార్పు లేదు. కాంగ్రెస్ తరపున గెలిచిన ఆఖరి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యే. ఆయన కారెక్కిన తర్వాత స్టేషన్ ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ డీలాపడిపోయింది. రాజారపు ప్రతాప్.. పార్టీని వీడిన దగ్గర్నుంచి.. గ్రామీణ స్థాయిలో పార్టీ చిన్నాభిన్నమైంది. అయినా టికెట్ కోసం ఇక్కడి నుంచి చాలా మంది ఆశావహులు పోటీపడినా..కాంగ్రెస్ హైకమాండ్ మాత్రం..మరోసారి సింగపురం ఇందిరకే అవకాశం ఇచ్చింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిన నేపథ్యంలో ఈసారి ఎలాగైనా స్టేషన్ ఘన్‌పూర్ సెగ్మెంట్‌ను.. తిరిగి తమ ఖాతాలో వేసుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. అయితే టికెట్ ఆశించి భంగపడిన అభ్యర్థులు..సింగపురం ఇందిరకు ఏమేరకు సహకరిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

## ములుగులో త్రిముఖ పోటీ





ములుగు నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఇప్పటివరకు ములుగు నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీలకే త్రిముఖ పోటీ ఉంటుందని చర్చలు జరుగుతున్న నేపథ్యంలో బి ఎస్ పి పార్టీ చాప కింద నీరులా విస్తరిస్తుంది అనే చర్చ కూడా మొదలైంది.

బడే నాగజ్యోతి ప్రస్తుతం ములుగు జిల్లా ఇంచార్జి జడ్పీ చైర్‌పర్సన్‌గా విధులు నిర్వహిస్తుంది. నాగజ్యోతిని 2023లో జరిగే శాసనసభ ఎన్నికల్లో ములుగు శాసనసభ నియోజకవర్గం నుండి టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగారు. నియోజకవర్గ ప్రజలందరికీ నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. నా దగ్గర డబ్బులు లేవు.. నా దగ్గరున్నదల్ల మీరే. నాకు అవ్వ, తండ్రి, తమ్ముడు, నాన్న అన్నీ మీరే. నాకాడైతే పైసల్ లేవు. మా నాన్న నాకు విడిచిపెట్టింది. కేసీఆర్ సంపాదించి పెట్టింది మిమ్మల్నే. మీరే నాకు ఓట్లేసి గెలిపిస్తరని కోరుకుంటున్నా. ప్రత్యర్థులు రకరకాల మాటలు మాట్లాడుతున్నరు డబ్బు సంచులు అని అంటున్నారు. నా దగ్గర పైసల్ లేవు. అవన్నీ రాజకీయంగా పబ్బం గడుపుకోవటానికే చేస్తున్న ప్రచారం. అని బడే నాగజ్యోతి కాస్త ఎమోషనల్ అవుతుండటం ప్రజలను ఆలోచింప చేస్తోందది.

బీజేపీ నుంచి అజ్మీరా ప్రహ్లాద్ పోటీలో నిలిచారు. అజ్మీరా ప్రహ్లాద్ తండ్రి అజ్మీరా చందూలాల్ ఉమ్మడి ఏపీలో, ఆపై తెలంగాణ కేబినెట్ మంత్రిగా సేవలు అందించారు. పర్యాటక, సాంస్కృతిక, గిరిజన సంక్షేమ మంత్రిగా చేశారు. 1989లో ఎన్టీఆర్ మంత్రివర్గంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. ప్రహ్లాద్ బరిలో ఉంటే బీఆర్ఎస్ ఓటు బ్యాంకు గల్లంతవుతుందని ఊహించిన మంత్రులు ఆయనను బుజ్జగించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో కొంతకాలంగా బీజేపీ రాష్ట్ర నేతలతో టచ్ లో ఉన్న ప్రహ్లాద్ బిఆర్ఎస్‌కి రాజీనామా చేసి బిజెపి అభ్యర్థిగా బరిలో ఉంటం అధికార పార్టీకి ఇబ్బందికరంగా మారిందని చెప్పాలి సీతక్క... తెలుగు సమాజానికి పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. అసలు పేరు ధనసరి అనసూయ అంటే అందరికీ గుర్తొస్తారో లేదో గానీ సీతక్క అని చెబితే మాత్రం ఠక్కున గుర్తుకొచ్చేస్తారు. ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా ఫాలోయింగ్ ఆమె ప్రత్యేకత. ములుగు గిరిజన రిజర్వ్డ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన దళవాయి అనసూయ ఉరఫ్ సీతక్క రెండోసారి గెలిచారు. హేట్రిక్ కొట్టాలని మరోమారు ఆమె కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. : రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తనను గెలిపిస్తే మంత్రిగా తిరిగి వచ్చి అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే అభ్యర్థి ధనసరి సీతక్క ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ.. నిత్యం జనాల్లో తిరుగుతుండేవారు. రోజుకో మండలం చొప్పున రాత్రి, పగలు అనే తేడా లేకుండా విస్తృతంగా పర్యటనలు చేసిన రోజులున్నాయి.



# అంబర్‌పేటలో త్రిముఖ పోరు


కాలేరు వెంకటేష్ | కృష్ణయాదవ్ | రోహిణ్‌రెడ్డి

అంబర్‌పేటలో వాడి వేడిగా రాజకీయాలు కొనసాగుతున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, భారతీయ జనతా పార్టీ నుంచి మాజీ మంత్రి సి. కృష్ణా యాదవ్, కాంగ్రెస్ పార్టీ నుంచి డా.సింగిరెడ్డి రోహిణ్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. మరోసారి అంబర్‌పేట గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని ఎమ్మెల్యే కాలేరు ధీమాగా ఉన్నారు. ఇతర పార్టీల నేతలపై దృష్టి సారించి.. వారికి ఆయా పార్టీల కండువాలను మారుస్తున్నారు. బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి..బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ అసమ్మతి నేతలను తమ వైపు తిప్పుకునేందుకు కమల దళం పావులు కదుపుతోంది. గత వారం రోజులుగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగాయి. గత వారం పది రోజులుగా ఏకంగా బీఆర్ఎస్‌లో మంచి పట్టున్న ఇద్దరు మాజీ కార్పొరేటర్లు గరిగంటి శ్రీదేవి రమేష్, పులి జగన్, యువనేత నగేష్ గౌడ్‌ల, మహిళా నాయకురాలు దేవిరెడ్డి విజితా రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.సింగిరెడ్డి రోహిణ్ రెడ్డి బీఆర్ఎస్, బీజేపీలకు సవాల్ విసురుతున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన చెబుతున్నారు. తెలంగాణలో మార్పు రాబోతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అంబర్‌పేటలో తన గెలపు ఖాయమని ఘంటాపథంగా చెబుతున్నారు. ఇక సిట్టింగ్ సీటు తనదేనని, బీజేపీలో బలమైన నేత ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఓడించిన ఘనత తనకే దక్కిందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ధీమాగా ఉన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తనను గట్టెక్కిస్తాయని ఆయన తెలియజేస్తున్నారు మరోవైపు అంబర్‌పేట నియోజకవర్గంపై కిషన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, కాలేరు ఓడించడానికి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. గత 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కేవలం 1016ఓట్ల తేడాతో ఓటిమి చెందినప్పటికినీ..అనంతరం కొద్ది మాసాల వ్యవధిలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా 68వేల ఓట్లు మెజార్టీ దక్కగా అందులో అంబర్‌పేటలోనే 48వేల ఓట్ల మెజార్టీని సాధించిన విషయాన్ని మరిచిపోవద్దని సందర్భం వచ్చినప్పుడు పరోక్ష హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. ఇటీవలే బీజేపీలో చేరిన మాజీ మంత్రి కృష్ణా యాదవ్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక నియోజకవర్గంలో గౌడ, ముదిరాజ్, గంగపుత్ర, పద్మశాలి, ఎస్సీ, మైనార్టీ సామాజిక వర్గాల జనాభా అధికం. బీసీల ఓట్లే అత్యధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఆ సామాజిక వర్గం గంపగుత్తగా ఏ పార్టీకి వేస్తుందో ఆ పార్టీ గెలుపు నల్లేరు మీద నడకే.

# చార్మినార్ మజ్లిస్‌కు కంచుకోట


సలావుద్దీన్ | ముజీబుల్లా | మెఘూరాణి | మీర్ జుల్ఫీకర్

మజ్లిస్ పార్టీకి చార్మినార్ నియోజకవర్గం కంచుకోటగా ఉంది. ఈసారి జరిగే ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని ధీటుగా ఎదుర్కొనేందుకు అటు బీజేపీ..ఇటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే మజ్లిస్ పార్టీకి ధీటుగా తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. మజ్లిస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మేయర్ మీర్ జుల్ఫీకర్ అలీ ఎన్నికల బరిలో ఉండగా..బీజేపీ నుంచి మెఘూరాణి, కాంగ్రెస్ పార్టీ నుంచి మహ్మద్ ముజీబుల్లా షరీఫ్ పోటీ చేస్తున్నారు. ఈసారి చార్మినార్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్‌కు టికెట్ లభించ లేదు. ఆయన స్థానంలో మాజీ మేయర్ మీర్ జుల్ఫీకర్ అలీకి స్థానం దక్కింది. స్థానికంగా నివాసం ఉండడంతో పాటు గత అనుభవం దఎష్ట్యా ఆయన నియోజకవర్గంలో విస్తఎతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లను తమకు మద్దతుగా చేసుకోవడంలో బీజేపీ అభ్యర్థి మేఘూరాణి అగర్వాల్ కఎషి చేస్తున్నారు. నియోజకవర్గంలో బీజేపీకి ఘాన్సీబజార్ డివిజన్ అండగా ఉంది. ఇక్కడ బీజేపీ నాయకురాళ్లు, కార్యకర్తలు, నాయకులు కొనసాగుతున్నారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో తమకే ఓట్లు పడే విధంగా నిరంతరం శ్రమిస్తున్నారు. కాగా, ఇదే డివిజన్‌లో కొంత మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు పురానాపూల్ డివిజన్‌లో సైతం ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన టీపీసీసీ కార్యదర్శి మహ్మద్ ముజీబుల్లా షరీఫ్ అన్ని స్థాయిల నాయకులను, కార్యకర్తలను పోగేసి తన గెలుపు కోసం ప్రయత్నిస్తున్నారు. నియోజకవర్గంలోని మత పెద్దలతో పాటు స్థానిక నాయకులను కలిసి వారి మద్దతు తీసుకున్నారు. ఇప్పటికే టీటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలీ మస్కతీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ సలావుద్దీన్ లోధీ ప్రచారంలో దూసుకుపోతున్నప్పటికీ.. మజ్లిస్‌తో లోపాయికారి ఒప్పందం ఉండడంతో చార్మినార్‌లో తమ పార్టీ ఉనికి కోల్పోకుండా ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థితో స్థానికంగా కొంత మంది సీనియర్ నాయ కులు, కార్యకర్తలతో మనస్పర్థలు కొనసాగుతున్నాయి. ఏకంగా అభ్యర్థిని మార్చాలంటూ సమావేశాలు నిర్వహించి పార్టీ అధిష్టానానికి ఫిర్యా దులు చేశారు. వీటన్నింటిని పక్కన పెట్టిన ఆయన పాదయాత్రలు, బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ ఈ ఎన్నికల్లో తనకే ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.

# చాంద్రాయణగుట్టలో మళ్లీ ఏకపక్షమేనా?


సీతారాంరెడ్డి | బోయ నగేశ్ | మహేందర్ | అక్బరుద్దీన్

శాసనసభలో మజ్లిస్ పక్ష నేత, మజ్లిస్ పార్టీ అదినేత అసదుద్దీన్ ఒవైసీ సోదరుడు అక్బరుద్దీన్ ఒవైసీ చాంద్రాయణగుట్ట నుంచి ఐదోసారి గెలిచారు. మజ్లీస్ పార్టీ నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ చాంద్రాయణగుట్టలో వరుసగా నాలుగు సార్లు గెలుపొందారు. మరోసారి బరిలో నిలిచిన ఓవైసీ ఐదోసారి విజయంపై ధీమాతో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకు మజ్లీస్ పార్టీ తప్ప మరో పార్టీ విజయం సాధించలేదు. కాగా ప్రస్తుతెన్నికలలోనూ గెలుపు ధీమా ఉన్నప్పటికీ తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మొయిన్బాగ్లో పర్యటించిన ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ.. అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఓ పోలీసుతో అనుచితంగా ప్రవర్తించడం వివాదాస్పదమైంది. ఈ క్రమంలో అక్బరుద్దీన్ ఒవైసీపై సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను కాంగ్రెస్, బీజేపీలు ఆగం చేయడానికి చూస్తున్నాయన్నారు బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న ముప్పిడి సీతారాం రెడ్డి. దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కార్యకర్తలు కూడా సైనికుడిలా పని చేయాలన్నారు . ఈ సారి గులాబీ జెండా ఎగరేస్తామని చెపుతున్నారాయన.
చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి కౌడి మహేందర్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మజ్లీస్ పార్టీ హయాంలో చాంద్రాయణగుట్ట అన్ని విధాల వెనుకబడిపోయింది అన్నారు. మజ్లీసకు దీటైన జవాబు బిజెపితోనే సాధ్యమవుతుందని ప్రాచరం చేస్తున్నారు..
చాంద్రాయణగుట్ట నియోజకవర్గం తనని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి బోయ నగేష్ ప్రచారం చేస్తున్నారు. చాంద్రాయణగుట్టలో ఓవైసీ గుండాయిజాన్ని తిప్పికొడుతామని, అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీలను ఖచ్చితంగా అమలుచేస్తామని చెపుతున్నారు.

# ముషీరాబాద్ త్రిముఖ పోరు


ముఠా గోపాల్ | అంజన్‌కుమార్ | పూస రాజు

సిటీ నడిబొడ్డున అతి ముఖ్యమైన అసెంబ్లీ సెగ్మెంట్ ముషీరాబాద్. జంట నగరాలను కలిపే వారధి కూడా. మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉండే ప్రాంతం. కార్మికులు, మైనార్టీలు ఎక్కువగా నివసిస్తుంటారు. ఎన్నికలేవైనా వీరే ఓట్లే కీలకంగా ఉంటాయి. ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిస్తే మంత్రి పదవి ఖాయం అనే సెంటిమెంట్ కూడా ఉంది . ప్రధాన పార్టీలు ముషీరాబాద్ సెగ్మెంట్ ప్రతిష్టాత్మకంగా భావిస్తుంటాయి. ప్రస్తుతం బీఆర్ఎస్సిట్టింగ్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠాగోపాల్ రెండోసారి గెలవాలనే పట్టుదలతో ఉన్నారు. కాగా 2004, 2009లో సికింద్రాబాద్ఎంపీగా రెండుసార్లు గెలిచిన అంజన్కుమార్యాదవ్ ఈసారి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఆయన ఎంపీగా చేసినప్పుడు ఈ నియోజకవర్గం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోనే ఉండడంతో ఆయనకు పూర్తి అవగాహన ఉందంటున్నారు. బీజేపీ జాతీయ నేత, ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్‌ఆశీస్సులతో ప్రస్తుతం పూస రాజు ఆ పార్టీ తరఫున తన అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో ఉన్నారు. కాంగ్రెస్అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ఎంపీగా ఉన్నప్పుడు చేసిన అభివఎద్ధి గెలిపిస్తుందనే ధీమాతో ఉన్నారు. అంతేకాకుండా ఎంపీగా ఉన్నప్పుడు నియోజకవర్గంపై తనకు పూర్తి అవగాహన ఉందని, ఇక్కడి ప్రజల సమస్యలను తెలిసిన వాడినని చెప్పుకుంటున్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్పై ఉన్న వ్యతిరేకత కూడా తనకు అనుకూలంగా మారుతుందని భావిస్తున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు తనకు కలిసి వచ్చే అంశాలని కూడా ఆయన నమ్ముతున్నారు. సెగ్మెంట్లోని యాదవుల ఓట్లు తనకే పడతాయని, బీసీ కులాలు, మైనార్టీ ఓటర్లు కాంగ్రెస్ వైపు ఉండడం కూడా తనకు కలిసివస్తుందని నమ్ముతున్నారు. అయితే ఇక్కడ ఆయనపై పార్టీ స్థానిక నేతలు అసంతఎప్తితో ఉన్నారు. కొందరు పార్టీని వీడి బీఆర్ఎస్లో చేరారు. దీంతో స్థానిక నేతలు, కార్యకర్తల నుంచి ఆశించినంతగా మద్దతు లభించడం లేదు. ప్రభుత్వంపై ప్రజల్లో పెరిగిన తీవ్ర వ్యతిరేకతనే కాంగ్రెస్కు లాభిస్తుందని భావిస్తున్నారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా పని చేసిన రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ ప్రస్తుతం జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన ఆశీస్సులతోనే పార్టీ నుంచి టికెట్దక్కించుకున్న పూస రాజు ఈసారి తన అదఎష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పూస రాజు తండ్రి పూస స్వామి గతంలో కాంగ్రెస్లో కీలక నేతగా కొనసాగారు. ఆయనకు ఇక్కడున్న పలుకుబడి రాజుకు అనుకూలంగా మారుతుందని భావిస్తున్నారు. సెగ్మెంట్ లో బీజేపీకి బలమైన కేడర్ ఉండడంతో గెలుపుపై ధీమాతో ఉన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పథకాలు, రాష్ట్రంలోని బీఆర్ఎస్పై పెరుగుతున్న వ్యతిరేకత కలిసి వస్తుందని పూస రాజు చెబుతున్నారు. అయితే ఆయనకున్న మైనస్ పాయింట్ల చూస్తే.. నియోజక వర్గంలో గతంలో ఉన్నంతగా పార్టీకి బలం లేక పోవడం, కార్యకర్తలు పూర్తిగా సహకరించకపోతే గెలుపు పై ప్రభావం చూపించే అవకాశం ఉందని భావిస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య భారీగా ఓట్లు చీలితే తనకు గెలిచే అవకాశం ఉంటుందని కూడా పూస రాజు ధీమాతో ఉన్నారు. రెండోసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో నిలిచిన ముఠా గోపాల్.. సీఎం కేసీఆర్ ఇమేజ్, ప్రభుత్వ పథకాలే తనను గెలిపిస్తాయన్న ధీమాతో ఉన్నారు. 2 నెలలుగా ప్రచారం కొనసాగిస్తూ.. తను చేసిన అభివఎద్ధి పనులతో ప్రజల్లోకి వెళ్తున్నారు. ముఖ్యంగా పేదలకు డబుల్బెడ్రూమ్ఇండ్ల పంపిణీ, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి ప్రభుత్వ వంటి పథకాలు తన గెలుపును ఖాయం చేస్తాయని ముఠా గోపాల్ నమ్ముతున్నారు. సెగ్మెంట్లో అధికంగా ఉండే గంగపుత్రుల ఓట్లు తనకే పడతాయనే ఆశతో ఉన్నారు. ఆయనకున్న మైనస్ చూస్తే.. పార్టీలో కార్యకర్తలు, నేతలు వ్యతిరేకంగా ఉన్నారు. పార్టీకి చెందిన పలువురు సీనియర్నేతలు ప్రచారంలో ఆయనకు సహకరించడం లేదు. ముఖ్య నేతలు కొందరు అసలే పాల్గొనడం లేదు. అంతేకాకుండా బీఆర్ఎస్ప్రభుత్వంపై ప్రజల్లో పెరిగిన వ్యతిరేకత కూడా ముఠా గోపాల్ గెలుపుపై ప్రభావం చూపించే అవకాశం ఉంది.

# నాంపల్లిలో మార్పు జరుగేనా..?


ఆనంద్ | ఫిరోజ్ ఖాన్ | రాహుల్ | మాజిద్

2009లో నియోజకవర్గ పునర్ విభజనలో అసిఫ్‌నగర్ నియోజకవర్గం రద్దై నాంపల్లి నియోజకవర్గం నూతనంగా ఏర్పడింది.
మజ్లిస్ ప్రాతినిధ్యం వహించే ఏడు నియోజకవర్గాల్లో మొదటిసారి నాంపల్లి స్థానాన్ని చేజార్చుకోనుందన్న మాట బలంగా వినిపిస్తోంది. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్ గెలుపు ఖాయమన్న మాట వినిపిస్తోంది. పట్టువదలని విక్రమార్కుడి మాదిరి పలు దఫాలు ఇదే సీటు నుంచి పోటీ చేస్తూ.. కోట్లాది రూపాయిలు ఖర్చు చేయటంతో పాటు.. మజ్లిస్ కు వ్యతిరేకంగా మాటల కత్తి దూస్తున్న ఫిరోజ్ ఖాన్ ఈసారి ఎన్నికల్లో చరిత్రను క్రియేట్ చేయనున్నట్లుగా చెబుతున్నారు. మజ్లిస్ అధిపత్యాన్ని తొలిసారి బ్రేక్ చేసే అవకాశం ఫిరోజ్ ఖాన్ కు ఉందంటున్నారు. అదే జరిగితే.. అదో పెను సంచలనంగా మారుతుందని చెప్పాలి. అయుతే పార్టీ అభ్యర్థి ఫిరోజ్‌ఖాన్ ఒక్కరే పదిమంది నేతలతో ప్రచారం చేస్తున్నారు. యువనేత మాజీద్ హుస్సేన్ ఎంఐఎం నుంచి రంగంలోకి దిగడంతో ముస్లిం సామాజికవర్గానికి చెందిన ఎక్కువ మంది మజ్లిస్ వైపు మొగ్గుచూపుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. బలమైన కేడర్ ఉన్న ఎంఐఎం పార్టీ వ్యూహాత్మకంగా మేరాజ్ హుస్సేన్‌కు టికెట్ నిరాకరించి యువనేతను రంగంలోకి దింపింది. ఈ నేపథ్యంలో మాజీద్ హుస్సేన్ గెలుపు నల్లేరు మీద నడకే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆనంద్ కుమార్ గౌడ్ పోటీలో ఉన్నారు.నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు పట్టు ఉన్నా.. పార్టీని గెలిపించుకో వాలనే ఆసక్తి ఏమాత్రం కనిపించడం లేదని పార్టీలో ఎంతోమంది యువనేతలు ఉన్నా వారిని కాదని అధిష్టానం వద్ద లాబీయింగ్ చేసిన ఆనంద్ గౌడ్ టిక్కెట్ దక్కించుకున్న తర్వాత ప్రచారం చేయడంపై దఎష్టి సారించడం లేదని, సొంత వ్యాపారాలపైనే ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నారనే విమర్శలున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఆనంద్‌కుమార్ గౌడ్ నామమాత్రం ప్రచారం చేసి చేతులు దులిపేసుకుంటున్నారని అసంతఎప్త నేతలు ధ్వజమెత్తుతున్నారు. ఈ క్రమంలో పార్టీ గెలుపు అనుమానమే. నాంపల్లి నుంచి బీజేపీ అభ్యర్థిగా రాహుల్ చంద్ర పోటీలో ఉన్నాడు. తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. కేంద్ర పథకాల ప్రధానంగా ఆతని ప్రచారం సాగుతున్నా పోటీ నామమాత్రమేనని చెపుతున్నారు కొందరు ఈసారి మజ్లిస్ కు కాంగ్రెస్ గట్టి పోటీ ఇవ్వనుంది. కాంగ్రెస్ తరపున నాంపల్లి నుంచి ఫిరోజ్‌ఖాన్ పోటీ చేస్తున్నారు. ఈ సారి ఫిరోజ్‌ఖాన్ గెలిచే అవకాశాలున్నాయని రాజకీయ పరిశీలకులు చెపుతునన మాట. నాంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు బహిరంగ సభలు నిర్వహించలేదు. అదేవిధంగా పార్టీకి సంబంధించి పెద్దస్థాయి నేతలు కూడా ప్రచారం చేయలేదు. పార్టీ అభ్యర్థి ఫిరోజ్‌ఖాన్ ఒక్కరే పదిమంది నేతలతో ప్రచారం చేస్తున్నారు. మూడుసార్లు ఓడిపోయిన సానుభూతి ఫిరోజ్‌ఖాన్‌కు కలిసొచ్చే అవకాశం ఉంది. దీంతో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న ఫిరోజ్‌ఖాన్ ఈ సారి విజయం సాధిస్తారని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# యాకత్‌పురా లెక్కవేరు


సుందర్ రెడ్డి | రవిరాజు | వీరేందర్ | జాఫర్

యాకుత్‌పురా అసెంబ్లీ నియోజకవర్గం రాజధాని హైదరాబాద్‌లోని 17 నియోజకవర్గాలలో ఇది ఒకటి . ఇది హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో భాగం . ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌కు చెందిన సయ్యద్ అహ్మద్ పాషా క్వాద్రీ 2018 నుండి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రస్తుత ఎన్నికలలో జాఫర్ హుస్సేన్ పోటాలో ఉండగా ఆతని తరపున ఆ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. . మరోమారు ఎంఐఎం జెండా ఎగరేస్తామంటున్నారు ఆ పార్టీ నేతలు. కచ్చితంగా యకుత్ పురా ని కైవసం చేసుకుంటామని ధీమా తో బీఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు. 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. 2012లో టీఆర్ఎస్‌లో చేరారు. 2014లో టీఆర్ఎస్ అభ్యర్థిగా కార్వాన్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. ప్రస్తుతం టీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ యాఖత్ పురా అభ్యర్థి సామ సుందర్ రెడ్డి ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో బీజేపినేతలు మతాల చిచ్చు రగల్చి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని తెలిపారు. ప్రజలు అమాయకులు కారని. వారికి అన్ని తెలుసుఅని చెప్పారు. కేసీఆర్ చేసిన అభివఎద్ధి అభివఎద్ధి తనని గెలిపిస్తుందని ధీమాతో ఉన్నారు. బీజేపీ తరపున రంగంలో ఉన్న వీరేందర్ యాదవ్ బీజేపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా పని చేశారు. 2009లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ నుంచి ఐఎస్‌సదన్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా పోటీ చేసి ఓటమి పాలయ్యరు. 2016లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా ఆయన భార్య సామ స్వప్నారెడ్డి కార్పొరేటర్‌గా గెలుపొందారు. ప్రతి ఒక్కరికి ఉచితంగా ఐదు కిలోల బియ్యాన్ని ప్రధానంగం ప్రచారం చేస్తున్నారు. . పేద ప్రజల అభ్యున్నతి కోసం మోడీ సర్కారు అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తూ అవినీతికి పాల్పడుతున్నారంటూ జనం ముందుకు తీసుకెళ్తున్నారు. . బిజెపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని,. తెలంగాణ రాష్ట్ర అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ఒకసారి బిజెపికి అవకాశం కల్పించాలంటూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఈ నియోజక వర్గం లో కాంగ్రెస్ నుంచి కె. రవి రాజు పోటీలో ఉన్నారు. అయితే ప్రచారంలో చాలా వెనుక బడ్డా, కాంగ్రెస్ గాలి బలంగా వీస్తున్నందున తన గెలుపు ఖాయమని ధీమాతో ఉన్నారాయన.

# పాతబీస్తీలో అంతా నామమాత్రపు పోటీలే


మిత్ర కృష్ణ | ఉస్మాన్ | అమర్‌సింగ్ | కౌసర్

హైదరాబాదులోని సందడిగా ఉన్న ఓల్డ టౌన్ నడిబొడ్డున, ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాద్-ఉల్-ముస్లిమీన్ యొక్క బలమైన కోట అయిన మజ్లిస్ అడ్డాకు పాతబస్తీ అనే పేరు పర్యాయపదంగా ఉంది. ఎన్నికల సమయంలో, ఎంఐఎం నాయకులు ఉన్నారు... ముస్లిం అభ్యర్థులు తప్ప గెలిచే అవకాశం లేదు అనే సెంటిమెంట్ తరచుగా వినిపిస్తుంది. అయితే, ఈ మూసను బద్దలు కొట్టి, ముస్లింలు అధికంగా ఉండే పాత బస్తీలో ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాలు సాధించి బద్దం బాల్ రెడ్డి అనే హిందూ నాయకుడు ఈ ప్రాంత చరిత్రలో తన పేరును లిఖించుకున్నాడు.అతని హ్యాట్రిక్ విజయాల కోసం అతని మద్దతుదారులు అతన్ని కార్వాన్ టైగర్ మరియు గోల్కొండ సింహం అని ఆప్యాయంగా పిలిచారు. తాజాగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో ఈ కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున అయిందాల కఎష్ణయ్య, బీజేపీ :నుంచి ఠాకుర్ అమర్ సింగ్ , కాంగ్రెస్ అభ్యర్థిగా ఉస్మాన్ బిన్ మమ్మద్ అల్ హజ్రీ పోటా చేస్తతుండగా ఎంఐఎం కౌసర్ మోహినుద్దీన్ ను నిలిపింది. ఇక్కడ కాంగ్రెస్ ఎంఐఎంల మధ్యే ప్రధాన పోటీ జరుగుతోంది. ఇక్కడ మళ్లీ తన సత్తా చాటేందుకు ఎంఐఎం బలంగా ప్రచారం చేస్తోంది. కాంగ్రెస్ తరపున భారత క్రికెట్ మాజీ కెప్టెన్ అజారు-ద్దీన్ ప్రముఖంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫేస్టోతో గెలుపు ధీమాతో ఉంది. ఇక్కడ బిఆర్ఎస్ - ఎంఐఎంల నడుమ స్నేహపూర్వక పోటీ జరుగుతోందనే చెప్పాలి. ఇక బిజేపికి గెలుపు ఆశలు లేవనే చెప్పాలి.

# బహద్దూర్ పూరా బహద్దూర్ ఎవరు


ఇనాయత్ | రాజేశ్ | నరేశ్ | ముబీన్

హైదరాబాదు జిల్లా లోని 15 శాసనసభ నియోజకవర్గాలలో బహదూర్‌పూరా శాసనసభ నియోజకవర్గం ఒకటి. 2002 డీలిమిటేషన్ చట్టం ప్రకారం 2009 ఎన్నికలకు ముందు ఈ నియోజకవర్గం సఎష్టించబడింది. బహదూర్ పుర నుంచి ఎంఐఎం తరపున ముహమ్మద్ ముబీన్ పోటీ చేస్తున్నారు.. ప్రస్తుతం శాస్త్రిపురం కార్పొరేటర్‌గా ఉన్న జనాబ్ ముహమ్మద్ ముబీన్ గతంలో బహదూర్ పురా, ఆసిఫ్ నగర్ ఎమ్మెల్యేగా పని చేశారు. మరోమారు తామే జెండా ఎగరేస్తున్నామంటూ ఎంఐఎం ధీమాతో ఉంది. ఇక బీఆర్ఎస్ నుంచి మీర్ ఇనాయత్ అలీ బాక్రీ బరిలో ఉన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. ఆ పార్టీ చార్మినార్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పనిచేశారు. 2014 ఎన్నికల్లో చార్మినార్ నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేశారు. సెట్విన్ చైర్మన్‌గా కొనసాగుతున్న ఆయన నేషనల్ హ్యాకర్స ఫెడరేషన్, ఏపీ హమాలీ అండ్ ట్రాన్సఫోర్టు వర్కర్స యూనియన్, ఏపీ మహిళా వెల్ఫేర్ సొసైటీ, భారత్ వెల్ఫేర్ సొసైటీ, తెలంగాణ ఉర్దూ తహరీఖ్, తెలంగాణ లేబర్ అసోసియేషన్‌లను కొనసాగుతున్నారు. కేసీఆర్ చేసిన అభివఎద్ధి పనులే తనని గెలిపిస్తాయన్న ధీమా వ్యక్తం చేస్తున్నారాయన. బీజేపీ నుంచి నరేష్ కుమార్ పోటీలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు స్థానికంగా వచ్చిన సమస్యలు ప్రధానంగా జనం దఎష్టికి తీసుకెళ్తూ ప్రచారం జోరు పెంచారు. మరోవైపు కాంగ్రెస్ నుంచి రాజేశ్ కుమార్ పులిపాటి పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పథకాలే తనని గెలిపిస్తామన్న ధీమాలో ఉన్నారాయన. అయితే వీరి పోటీ నామమాత్రంగానే కనిపిస్తోంది

# సూర్య సినిమా



## డాక్టర్ నరేష్ విజయకృష్ణకు ఏఎంబి లెఫ్టినెంట్ కల్నల్ సర్ డాక్టరేట్ బిరుదు

నేషనల్ అకాడమీ ఆఫ్ సెక్యూరిటీ అండ్ డిఫెన్స్ ప్లానింగ్, ఇంటర్నేషనల్ స్పెషల్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ హ్యూమన్ రైట్స్ ముఖ్యమైన విభాగంతో రిజిస్టర్ చేయబడిన యూరోపియన్ యూనియన్, యుఎస్ఏ అనేక ఇతర దేశాలతో ఈ నెల 24న ఫిలిప్పీన్స్ (మనీలా)లోని క్యూజోన్ నగరంలోని లక్సెంట్ హోటల్లోని ఆటం హాల్లో 5వ ప్రపంచ కాంగ్రెస్‌ని నిర్వహించింది. ఈ సమావేశానికి ఎన్ఏఎస్డిపి సెక్రటరీ జనరల్ ఎఎంబి జనరల్ సర్ దివాకర్ చంద్ర సర్కార్ అధ్యక్షత వహించారు. ఫిలిప్పీన్స్ దేశ పాలసీ అడ్వైజర్ చీఫ్ మిస్ క్లారిటా ఆర్ కార్లోస్, ఆరోగ్యమంత్రి, నేవీ, ఎయిర్ వింగ్ ,గ్రౌండ్ ఫోర్స్కు చెందిన 12 మంది మిలిటరీ జనరల్స్, అనేక మంది బ్రిగేడ్ జనరల్స్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, కల్నల్లు, దేశాల డిప్యూటీ మంత్రులు, దౌత్యవేత్తలు, థాయ్లాండ్, ఇతర దేశాల నుంచి ప్రతినిధులు, ఇండియా నుంచి డాక్టర్ నరేష్ విజయకృష్ణ సన్మానాలు స్వీకరించేందుకు హాజరయ్యారు. పోలీస్, డిఫెన్స్ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఉగ్రవాదంపై డాక్టర్ నరేష్ చేసిన ఉపన్యాసాలు ప్రశంసలు అందుకున్నాయి. డాక్టర్ నరేష్ విజయకృష్ణకు నైట్ హుడ్, అత్యున్నత బిరుదు 'సర్' ను ప్రదానం చేశారు.



## అథర్వ వీడియో సాంగ్

క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్లు ఎప్పుడూ ప్రేక్షకులను కట్టిపడేస్తూనే ఉంటాయి. అయితే ఈ క్రైమ్ థ్రిల్లర్లను క్లూస్ టీం కోణంలోంచి చూపించేందుకు 'అథర్వ' అనే చిత్రం రాబోతోంది. అన్ని రకాల ఎమో షన్స్ కలిపి తీసిన ఈ చిత్రం నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై రూపొందింది. ఈ సినిమాలో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ మూవీకి మహేష్ రెడ్డి దర్శకత్వం వహించగా సుభాష్ నూతలపాటి నిర్మించారు. విజయ, ఝాన్సీ ఎగ్జిగూటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరించారు. ఇప్పటికే చిత్రం నుంచి విడుదల చేసిన టీజర్, ట్రైలర్, పాటలు, పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. తాజాగా మరో మంచి బీట్ ఉన్న వీడియో పాటను చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది. కేసీపీడీ అంటూ సాగే ఈ పాట అదిరిపోయింది. ఈ వీడియో సాంగ్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఊరి వాతావరణంలో ఎంతో సహజంగా ఈ పాటను తెరకెక్కించారు.



## కోట బొమ్మాళి పీఎస్ తీయాలంటే గట్స్ ఉన్న నిర్మాతలు కావాలి



శ్రీకాంత్, వరలక్ష్మీ శరత్కుమార్, రాహుల్ విజయ్, శివాని ముఖ్యతారలుగా తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోట బొమ్మాళి పీఎస్. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం ప్రేక్షకుల అభినందనలతో పాటు విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంటూ బ్లాక్బస్టర్ చిత్రంగా విజయపథంలో దూసుకెళుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ థ్యాంక్స్ మీట్ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నిర్మాతల్లో ఒకరైన బన్నీ వాస్ మాట్లాడుతూ సినిమా కంటెంట్ బాగుంటే మీడియా తప్పకుండా ప్రోత్సహిస్తుందనే విషయాన్నీ ఈ చిత్రానికి వారు అందిస్తున్న సపోర్టుతో మరో సారి ప్రూవ్ అయింది. నాయట్టు అనే క్లాసిక్ చిత్రాన్ని తెలుగులో కమర్షియల్ హంగులతో చేస్తున్నప్పుడు మొదట్లో కాస్త భయపడ్డాను. కానీ ఈ రోజు మీడియా రెస్పాన్స్ చూస్తుంటే ఆనందంగా వుంది. నిజాయితీగా సినిమా చేశాం. ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. మార్నింగ్ వసూళ్లు తక్కువ వున్నా ఫస్ట్ షో టైమ్కు మౌత్టాక్ తో కలెక్షన్లు పెరిగాయి. ఇదే మా సినిమా సక్సెస్కు నిదర్శనం. శ్రీకాంత్ అన్నయ్య సొసైటీకి ఉపయోగపడే పాత్ర ఎవ్వుడు చేసిన ఆ సినిమా సక్సెస్ అవుతుందని ఈ చిత్రం మరోసారి నిరూపించింది. తప్పకుండా ఈ చిత్రం మరింత జనాదరణ పొందుతుందనే నమ్మకం వుంది అన్నారు. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ మీడియా మిత్రులు చాలా మంది ఫోన్ చేసి అభినందిస్తుంటే ఆనందంగా వుంది. ఖడ్గం, ఆపరేషన్ దుర్యోదన రోజులు గుర్తొచ్చాయని అందరూ అంటున్నారు. ఈ మధ్యకాలంలో నాకు ఏ చిత్రానికి ఇన్ని ప్రశంసలు రాలేదు. ఇలాంటి సినిమా తీయాలంటే గట్స్ వున్న నిర్మాతలు కావాలి.

## యానిమల్ క్యారెక్టర్ బేస్డ్ మూవీ

రణ్‌బీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వైల్డ్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'యానిమల్' ప్రమోషనల్ కంటెంట్‌తో సెన్సేషన్ సృష్టించింది. ఇటివలే విడుదలైన ట్రైలర్ సినిమాపై మరింతగా అంచనాలు పెంచింది. 'యానిమల్'లో రణ్‌బీర్ కపూర్‌కు జోడిగా రష్మిక మందన్న కథా నాయికగా నటిస్తుంది. అనిల్ కపూర్, బాబీ డియోల్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని భూషణ్ కుమార్ క్రిషన్ కుమార్ టి-సిరీస్, ప్రణయ్ రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి. ఈ చిత్రం డిసెంబర్ 1న హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం 5 భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా విలేకరులు సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. మీ తొలి చిత్రం అర్జున్ రెడ్డిలో ఒక అమ్మాయి అబ్బాయి ప్రేమకథ కనిపించింది. యానిమల్ ట్రైలర్ చూస్తే ఇది తండ్రికొడుకుల ప్రేమకథ అనిపిస్తుంది. ఒక విధంగా దీన్ని తండ్రి కొడుకుల ప్రేమకథగా అనుకోవచ్చు. ప్రైమరీ స్టోరీ అదే. ఒక వ్యక్తి కుటుంబం కోసం ఎంత దూరం వెళ్తాడనేది కథ యొక్క సారాంశం. ఇద్దరూ చాలా నిజాయితీ వున్న వ్యక్తులు. అదొక్కటే కామన్ ఫ్యాక్టర్. అర్జున్ రెడ్డి కోపం వస్తే కంట్రోల్ చేయలేని పాత్ర. యానిమల్ పాత్రకు మాత్రం సామాన్యంగా అందరి వ్యక్తులకు వుండే కోపమే వుంటుంది. అర్జున్ రెడ్డి, యానిమల్.. ఈ రెండూ కూడా క్యారెక్టర్ బేస్డ్ సినిమాలే. అదొక సిమిలారిటీగా చెప్పొచ్చు. ఇది తప్పించి కథ, పాత్ర కంప్లీట్ డిఫరెంట్‌గా వుంటుంది.

## 1920 భీమునిపట్నం చిత్రానికి ఇళయరాజా సంగీతం



భారత స్వతంత్ర పోరాట నేపథ్యంలో చక్కటి భావోద్వేగాల మధ్య నడిచే కథతో 1920 భీమునిపట్నం చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. తొలిచిత్రం విడుదలకు మునుపే ఒకేసారి ఐదు సినిమాలలో నటిస్తూ, సంచలనం సృష్టిస్తున్న కంచర్ల ఉపేంద్ర హీరోగా నటించనున్న ఈ చిత్రాన్ని ఎస్. ఎస్.ఎల్.ఎస్. క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.6గా కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్నారు. 1940లో ఒక గ్రామం, కమలతో నా ప్రయాణం వంటి పలు అవార్డుల చిత్రాలను తెరకెక్కించిన నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే నెలలో షూటింగ్ ప్రారంభం కానున్న ఈ చిత్రం గురించి నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, తెలుగు సినిమాను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లగలిగే కథ. మన స్వతంత్ర పోరాటంలో మనకు తెలియని కథలు చాలా ఉన్నాయి. సీతారాం, సు జాత ప్రేమకథను దర్శకుడు అద్భుతంగా తయారు చేశారు. ఆస్కార్ స్థాయికి తగట్టుగా తెరకెక్కించ బోతున్నాం. అందుకే మేము ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరా జాను కలవడం, కథ చెప్పడం, వారికి నచ్చడం జరిగింది. వారి సంగీతం ఈ చిత్రానికి ఓ హైలైట్‌గా నిలుస్తుంది. ఇప్పటి వరకు ఇలాంటి కథను వినలేదని ఇళయ రాజా చెప్పడం మాకెంతో ప్రేరణను కలిగించింది అని అన్నారు.

## డాన్ 360 యాప్‌తో రౌడీలను బుక్ చేసుకోవచ్చు



డాన్ 360 ఒక మొబైల్ యాప్ తో రౌడీలను బుక్ చేసుకోవచ్చు అనే ఒక కొత్త కాన్సెప్ట్ తో ఫుల్ యాక్షన్ ప్యాక్ మూవీగా మన ముందుకు రాబోతుంది దీనికి సంబంధించిన ట్రైలర్ ఈవెంట్లో మూవీ టీం పాల్గొని మూవీ మంచి సక్సెస్ అవ్వాలి అని కోరుకుం టున్నాము అన్నారు. మా సినిమా కాన్సెప్ట్ నచ్చి ఈ సినిమాలో నటించిన శ్రీకాంత్ అయ్యంగర్ గారు, అర్చన అనంత్‌గారు మరియు సతీష్ సారిపల్లిగారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈవెంట్‌కి విచ్చేసి ఆశీర్వదిం చిన రామకృష్ణ గౌడ్‌గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దర్శకుడు, హీరో భరత్ కృష్ణ మాట్లాడుతూ ఒక కొత్త కాన్సెప్ట్ తో నేను రాసుకున్న కథని నీ ముందు తీసుకొస్తున్నాను చిన్న సినిమా పెద్ద సినిమా అని లేకుండా తెలుగు ప్రేక్షకులు కొత్తదనం ఉంటే కచ్చితంగా ఆశీర్వదిస్తారు సపోర్ట్ చేస్తారని నమ్ముతున్నాను. కథ చెప్పగానే నచ్చి మా ఈ సినిమాని ప్రోత్సహించి ఈ సినిమాలో నటించిన శ్రీకాంత్ అయ్యంగర్‌గారు, అర్చన అనంత్‌గారు మరియు సారిపల్లి సతీష్ గారికి కృతజ్ఞతలు తెలువుకున్నారు. హీరోయిన్ ప్రియా హెగ్డే మాట్లాడుతూ : డైరెక్టర్ కాదో చెప్పినప్పుడు ఎంతో ఎక్సైటింగ్ అనిపించింది. కొత్త కాన్సెప్ట్‌తో మీ ముందుకు రాబోతున్నాం మీరు సపోర్ట్ ఎప్పుడూ కావాలని కోరుకుంటున్నాము అన్నారు.

## సోదరా సాంగ్ లాంచ్



చాలా గ్రాండ్‌గా సాగిన సోదరా సాంగ్ లాంచ్ ఈవెంట్. ఈవెంట్ కి ముఖ్య అతిథిగా విచ్చేసి మంచు మనోజ్ సాంగ్ లాంచ్ చేశారు. అలాగే ఈవెంట్లో మూవీ టీం హీరోలు సంపూర్ణేష్‌బాబు, సంజోష్, దర్శ కుడు మన్ మోహన్ మేనంపల్లి, ప్రొడ్యూసర్ చంద్ర చగంలా, ఆదిత్య మ్యూజిక్ నిరంజన్‌గారు, మాధవ్‌గారు మరియు ప్రొడ్యూసర్ శివన్ కుమార్ గారు ఈవెంట్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచు మనోజ్‌గారు మాట్లాడుతూ : ఈ సోదరా సాంగ్ లాంచ్ ఈవెంట్ కి నన్ను పిలిచినందుకు చాలా సంతోషంగా ఉంది. డార్లింగ్ సంపు అండ్ స్మైల్ ఎప్పుడు కూడా స్వచ్ఛంగా హార్ట్ ఫుల్‌గా ఉంటుంది. సంపూర్ణేష్‌ని చూస్తే 25 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు నా సోదరుడు ప్రసాద్ ఆయన కోల్పోయాను ఆయన నవ్వు స్వచ్ఛంగా ఉంటుంది అలాగే సంపూర్ణేష్ బాబు నవ్వు కూడా స్వచ్ఛంగా అనిపిస్తుంది నాకు ఆయనే గుర్తొస్తాడు. సంజోష్ ఈ సినిమాతో సక్సెస్ అవ్వాలని కోరుకుం టున్నాను. అలాగే దర్శకుడు ప్రొడ్యూసర్లు వాళ్ళు పడిన కష్టం ఈ సినిమాలో తెలుస్తుంది ఈ సినిమా అందరికీ మంచి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నిర్మాత చంద్ర చాగంల మాట్లా డుతూ : ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్ కి వచ్చిన మంచు మనోజ్ గారికి కృతజ్ఞతలు తెలువుకున్నారు. ఈ సాంగ్ పెద్ద సక్సెస్ అవుతుందని అలాగే సినిమా కూడా మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నా అన్నారు.

## తిరువీర్ హీరోగా కాన్సెప్ట్ పోస్టర్





చక్కటి హావ భావాలు, నటనతో యాక్టర్గా తన దైన గుర్తింపును సంపాదించుకున్న తిరువీర్.. పరేషాన్, జార్జ్ రెడ్డి, పలాస 1978, మసూద వంటి వైవిధ్యమైన చిత్రాల్లో నటించి మెప్పించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాల్లో పెర్ఫామెన్స్ పరంగా మెప్పించిన తిరువీర్ సినీ ఇండస్ట్రీలో ప్రశంసలు అందు కున్నారు. ప్రస్తుతం మల్టీ వుల్ ప్రాజెక్ట్స్తో తిరువీర్ బిజీగా ఉన్నారు. మరిన్ని డిఫరెంట్ ప్రాజెక్ట్స్ పైప్లైన్లో ఉన్నాయి. ఈ క్రమంలో తిరువీర్ కొత్త సినిమాకు సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్ను మేకర్స్ రిలీజ్ చేశారు. మూన్ షైన్ పిక్చర్స్ బ్యానర్పై సాయి మహేష్ చందు, సాయి శశాంక్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజ్ విరాట్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ద్రిష్టి తల్వార్ హీరోయిన్గా నటిస్తోంది. రెండు వేర్వేరు ప్రపం చాలు కలయికగా యూనిక్గా కాన్సెప్ట్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. డార్క్ కామెడీ జోనర్లో ఔట్ అండ్ ఔట్ ఎంటర్టైనర్గా ఈ చిత్రం ప్రేక్షకులను మెప్పిస్తుందని నిర్మాతలు తెలిపారు. తిరువీర్ మరో విలక్షణమైన పాత్రలో మెప్పించనున్నారు. త్వరలోనే షూటింగ్ జరువుకోనున్న ఈ సినిమా టైటిల్ ఇంకా ఖరారు కాలేదు.

## ఓ రేంజ్‌లో దీపిక



బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణే స్టైలిష్ ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. ట్రెండ్‌ని ఫాలో అవ్వడంలో ముందుంటుంది. బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణే స్టైలిష్ ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. ట్రెండ్‌ని ఫాలో అవ్వడంలో ముందుంటుంది. ఎలాంటి ఎంపికలైతే అమ్మడిని స్టైలిష్‌గా ప్రోజెక్ట్ చేస్తాయో! పక్కాగా తెలిసిన బ్యూటీ. అలాంటి వాటిలో మెరిసేందుకు నిరంతరం ప్రయత్నిస్తుంది. సందర్భాన్ని బట్టి డిజైనర్ దుస్తుల్ని ఎంపిక చేసుకుంటుంది. ఆల్ట్రామోడ్రన్ బ్యూటీగా నెటి జనులు ముందుకొస్తుంది. తాజాగా దీపిక ఆరెంజ్ కలర్ దుస్తుల్లో ఓ రేంజ్ ని చూపించింది. ఇదిగో ఇక్కడిలా ఆరెంజ్ రంగు షూట్ ధరించి చూపరులను ఆకట్టుకుంటుంది. ఇన్నర్ లో డార్క్ రెడ్ బనియన్ ధరించింది. అమ్మడు కెమెరా ఫోజ్ వావ్ అనిపిస్తుంది. కాలు మీద కాలేసుకుని..చేతులతో దండ కట్టుకుని... కళ్లు పెద్దవి చేసి సైడ్‌గా చూస్తూ ఫోజులిచ్చింది. సన్నని చైన్ నెక్‌ని మరింత అందంగా తీర్చిదిద్దింది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్‌గా మారింది. దీపికని ఆరెంజ్ దుస్తుల్లో చూసి అభిమానులు వావ్ అనకుండా ఉండలే కపోతున్నారు. పెళ్లి బాజా ఫిక్స్ ఇక బాలీవుడ్ దీపికా పదుకొణే జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇటీవలే జవాన్ తో మరో భారీ సక్సస్ ఖాతాలో వేసుకుంది.



## అయ్యగారు టీజర్ గ్లింప్స్

ఏంజల్స్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా... కొత్త దర్శకుడు అర్మాన్ మెరుగు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం అయ్యగారు ఎనర్జిటిక్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఎ. వెంకట రమణ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం టీజర్ గ్లింప్స్‌ని ప్రముఖ దర్శకుడు అజయ్ భూపతి ఆవిష్కరించి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మంచి కామిడీ మరియు యూత్ ఫుల్ ఎంటర్‌టైన్మెంట్ లా ఉంది అని చెప్పారు. ఈ సందర్భంగా దర్శకుడు, అర్మాన్ మెరుగుగారు మాట్లాడుతూ.. ఈ చిత్రానికి తానే దర్శకత్వం, మరియు హీరోగా నటిస్తున్నానని, నేటి యువతకు అద్దం పట్టేలా ఒక సెన్సిటివ్ పాయింట్‌ని ఎటర్‌టైన్మెంట్‌తో మిలితం చేసి తెరకేక్కిస్తున్న చిత్రం ఇది. అందరిని నవ్విస్తూ మనిషి యొక్క విలువలు చెప్పడమే మా సినిమా ముఖ్య ఉద్దేశం. ఈ చిత్రం తప్పకుండ ప్రేక్షకులను అల్లరి స్తుందని నమ్ముతున్నాం అని అన్నారు. దర్శకత్వం మరియు నటనతో పాటు సంగీతం కూడా తానే వహిస్తున్నట్లు తెలిపారు. నిర్మాత వెంకట రమణ గారు మాట్లాడుతూ.. దర్శకుడు అర్మాన్ చెప్పిన కథ నచ్చడంతో ఈ కథను ఎలాగైనా ప్రజల్లోకి తీసుకురావాలని నిర్మించడం జరిగిందని, తప్ప కుండ ప్రేక్షకులు మా సినిమా ను ఆదరిస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

## డిసెంబర్ 15న జోరుగా హుషారుగా



బేబి చిత్రంలో నటుడిగా అందరి ప్రశంసలు అందుకున్న యూత్ఫుల్ కథానాయకుడు విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా వూజిత పొన్నాడ కథానాయిక. అను ప్రసాద్ దర్శకుడు. శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ఎల్పీ పతాకంపై నిరీష్ తిరువిధుల నిర్మిస్తున్నారు. యూత్ఫుల్ అండ్ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని డిసెంబరు 15న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు నిర్మాత నిరీష్ తిరువిధుల. ఇందుకు సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్ను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత చిత్ర విశేషాలను తెలియజేస్తూ యూత్ఫుల్ అండ్ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్గా రూపొందుతున్న చిత్రమిది. ఇటీవల విడుదల చేసిన టీజర్కు, పాటలకు మంచి స్పందన వచ్చింది.. సినిమాలో అందర్ని ఆకట్టుకునే వినోదం కూడా వుంది. చిత్రం చూసిన ప్రతి ఒక్కరూ ఓ మంచి సినిమా చూశామనే అనుభూతికి లోనవుతారు. ప్రముఖ నిర్మాత బెక్కెం వేణుగోపాల్ గారి సహకారంతో చిత్రాన్ని డిసెంబరు 15న విడుదల చేస్తున్నాం అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.